లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-1-2019 ఆదివారం సంపుటి : 24 సంచిక : 351 పేజీలు :16 వెల : 8.00



ఇది ప్రకటన కాదు!

మీ కష్టార్జితానికి సంబంధించినది!

మా వద్ద కోట్లాది రూపాయలు తీసుకునే బ్రాండ్ అంబాసిడర్లు లేరు... తియ్యని మాటలతో మైమరిపించే ఉద్యోగులు మా షోరూంలో అస్సలు లేరు.. టీ, కాఫీ, కూల్‌డ్రింక్స్ వంటి ఆతిథ్యాలతో ఆకట్టుకునే తీరు మేం ప్రదర్శించం.. నగల రంగంలో వీటిని అనుసరించడం చాలా క్లిష్టమైన విషయం. ఇది గొప్ప విషయమని చెప్పడం లేదు. మీరు చెల్లించే డబ్బుకు పూర్తిస్థాయి విలువతో బంగారాన్ని అందించడమే, వీటన్నింటికన్నా గొప్ప విషయం! అదే లలితా జ్యువెల్లరీ అక్షరాలా అనుసరిస్తోంది!!

ఒక్కసారి ఆలోచించండి! మార్కెట్‌లోని పలురకాల డ్రామాల వల్ల మీరు పొందే బంగారం విలువ పెరుగుతుందా? మీరు చెల్లించే డబ్బుకు న్యాయమైన గ్రాముల బంగారాన్ని ఇంటికి తీసుకెళ్తున్నారా? ఇదే ఆలోచించాల్సిన విషయం. అందుకే మేం మీ కష్టార్జితాన్ని గౌరవిస్తాం.

గ్రాముకు రూ.50, రూ.100 తగ్గింపు, V.A.లో 50%, 20% రాయితి, పాతనగలు ఎక్స్ఛేంజ్ చేసుకునేటప్పుడు గ్రాముకు రూ.100 ఎక్కువ.. వంటి జిమ్మిక్కు ఆఫర్లను చూసి పక్కదోవ పట్టకండి. ఇలాంటి ఆఫర్లన్నీ ఎందుకు పండగలు, ప్రత్యేకమైన రోజుల్లో ఇస్తున్నారు?.. నిజంగానే మీ మంచి కోరుకునేవారైతే.. ప్రతిరోజూ ఇలాంటి ఆఫర్లను ఇవ్వొచ్చుగా. ఇంకోవిషయం.. కాస్త ధరలు తగ్గించమని మేనేజరు దగ్గరకు వెళితే.. 2% లేదా 3% తగ్గిస్తారు. ఒకవేళ.. అలా భేరమాడే శక్తి లేనివాళ్ల పరిస్థితి ఏంటి?... వాళ్లు మోసపోయినట్టేగా!.. అసలు కస్టమర్లను అలా ఎందుకు కన్ఫ్యూజ్ చేయాలి. అందుకే లలితా జ్యువెల్లరిలో మేం అలాంటివేం చేయం.

గరిష్ట గ్రాముల బంగారాన్ని పొందామనే సంతృప్తిని మీకు కలిగించడమే మా లక్ష్యం! మార్కెట్‌లోనే మరెవరికీ సాధ్యంకాని తక్కువ ధరల్లో, నాణ్యతైన నగలను మీకు అందించడంపై మాత్రమే మేం దృష్టిపెడుతున్నాం. సుస్వాగతం!



విజయవాడలో
బ్రహ్మాండమైన ప్రారంభోత్సవం.
రేపు, సోమవారం.

60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్,
సిద్ధార్థ నగర్, సిద్ధార్థ క్యాటరింగ్ కాలేజ్ ఎదురుగా.
ఫోన్: 0866-2481133 / 91332 98333
91332 98444.


మార్కెట్‌లోని ఉచితాలు,
ఆఫర్లను చూసి పక్కదోవ పట్టకండి.
దయచేసి మా వద్ద ఎస్టిమేట్‌స్లిప్,
మొబైల్‌లో ఫొటోను తీసుకోండి.
నాలుగైదు షోరూంలలో
ధరలు పోల్చిచూడండి.




లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

త్వరలో రాజమండ్రిలో!

లక్షలాది డిజైన్లు! 100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్



వైజాగ్
29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్,
ద్వారకా నగర్.
ఫోన్: 0891 - 6600001.



తిరుపతి
481/482. రెడ్డి అండ్ రెడ్డి కాలనీ,
మాస్క్‌రోడ్, (V.V. మహల్‌రోడ్)
ఫోన్: 0877 - 666 0505 /
0606 / 7888.



హైదరాబాద్
6-3-883, SBR సౌక్,
రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా,
సోమాజిగూడ సర్కిల్.
ఫోన్: 040 - 6748 6677.

విశాఖపట్నం • తిరుపతి • హైదరాబాద్ • చెన్నై • తిరువళ్లూరు • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి
కుంభకోణం • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్ • బెంగళూరు

www.lalithaajewellery.com


నగల విక్రయాల్లో.. నిజం, పారదర్శకత!
బంగారు ఆభరణాలు తయారీ ధరకే..!
లలితా జ్యువెల్లరి V.A. 8% మార్కెట్ V.A. 15%
లలితా జ్యువెల్లరి V.A. 8% మార్కెట్ V.A. 14%
లలితా జ్యువెల్లరి V.A. 9% మార్కెట్ V.A. 13%
లలితా జ్యువెల్లరి V.A. 8% మార్కెట్ V.A. 15%
లలితా జ్యువెల్లరి V.A. 8% మార్కెట్ V.A. 13%
లలితా జ్యువెల్లరి V.A. 10% మార్కెట్ V.A. 14%
గాజులు
DAILY WEAR MACHINE CUTTING 4% నుంచి 8% V.A.
BOMBAY FANCY 6% నుంచి 9% V.A.
KOLKATA 8% & 9% V.A.
చైన్లు
Saradu 3% V.A.
V Chain 4% V.A.
Hollow Rope 4% V.A.
Indrani 6% V.A.
Parinda 6% V.A.
Hollow Flat Rope 6% V.A.
Gopi Cutting 6% V.A.
వజ్రాభరణాలు
క్యారెట్ రూ.46,000 కన్నా అధికంగా ఇస్తున్నారంటే..
మీరు తెలిసే మోసపోతున్నట్టు!
భారతదేశంలోనే తక్కువ ధరకు వజ్రాభరణాలు!
క్యారెట్ రూ. 46000 నుంచి!
V.A. గ్రాముకు రూ.975 మాత్రమే
అన్ని వజ్రాభరణాలకు అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ అందజేస్తాం.
మా దగ్గర కొన్న వజ్రాభరణాలకు 100% ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌకర్యం మరియు 85% క్యాష్‌బ్యాక్ సౌకర్యం.
100% Quality. E-F Colour Grade & VVS Clarity.
నాణ్యత తక్కువైన G-H కలర్‌గ్రేడ్ ఆభరణాలను మేం విక్రయించం.
వెండి వస్తువులు
కనువిందు చేసే సంప్రదాయ మరియు వినూత్నమైన వెండిసామగ్రి.
మార్కెట్‌లోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం!
నగల బుకింగ్ పథకం
One Time Payment !
ఏ నగకూ 100% V.A. లేదు
మొత్తం నగదును ఒకసారి చెల్లించి, తర్వాత..
V.A. లేకుండా నగలు కొనుగోలు చేసుకోండి.
5 నెలల నుంచే ఫలితం!
11 నెలల తర్వాత నగను కొనేటప్పుడు, 14% లేదా 16% వరకు V.A. ఉన్న నగ అయినప్పటికీ..
1% V.A. కూడా చెల్లించనక్కర్లేదు.
మీ పాత నగలను ఇచ్చి కూడా ఈ పథకంలో చేరొచ్చు.
కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.
నగలు కొనుగోలు పథకం
11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!
తొలి వాయిదా ఉచితం!
+
V.A. 50% ఉచితం!
ఈ సువర్ణ అవకాశం అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది!
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500
చిన్న వాయిదాలు, రెండింతల ప్రయోజనం!
ప్రతినెలా నగల కొనుగోలు పథకంలో చెల్లిస్తున్నది డబ్బు కాదు..
అది మీ శ్రమ! అందుకు తగ్గ ఫలితాన్ని అందించాలన్నదే నా ఉద్దేశం!
Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
100% నాణ్యత - BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!
వైజాగ్ : 29-1-75/1, ఆర్‌టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.
తిరుపతి : 481/482, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, మాస్క్‌రోడ్, (V.V. మహల్‌రోడ్) ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
విజయవాడ : 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, సిద్ధార్థ నగర్,
సిద్ధార్థ క్యాటరింగ్ కాలేజ్ ఎదురుగా. ఫోన్: 0866-2481133 / 91332 98333 / 91332 98444.
హైదరాబాద్ : 6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677. www.lalithaajewellery.com
చెన్నై • తిరువళ్లూరు • మదురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు • సేలం • నాగర్‌కోవిల్ • ఈరోడ్

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
20-1-2019 ఆదివారం సంపుటి : 24 సంచిక : 351 పేజీలు :16 వెల : 8.00


శనివారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన అనంతరం రాజాసింగ్‌ను అభినందిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

స్పీకర్ ఎదుట ప్రమాణం చేసిన రాజాసింగ్

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడిన, హిందూధర్మం పట్ల వ్యతిరేకత ఉన్న ఎంఐఎం పార్టీకి చెందిన ముంతాజ్‌అహ్మద్‌ఖాన్ ప్రొటెంస్పీకర్‌గా ఉండగా తాను ప్రమాణం చేయనని నిరాకరించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తన పంతం నెగ్గించుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ నూతన స్పీకర్‌గా ఎన్నికైన పోచారం శ్రీనివాసరెడ్డి ఎదుట ఆయన ఛాంబర్‌లో శనివారం ప్రమాణం చేశారు. రాజాసింగ్‌తోపాటు మరో నలుగురు ఎమ్మెల్యేలు తొలిరోజు సమావేశానికి హాజరు కాని విషయం తెలిసిందే. దీంతో స్పీకర్ పోచారం రాజాసింగ్‌తో శనివారం ప్రమాణం చేయించారు. రాజాసింగ్ హిందీలో దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం మాట్లాడుతూ హిందూధర్మం పట్ల వ్యతిరేకత ఉన్న ఎంఐఎం శాసనసభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా నియమించడంపై సిఎం కేసిఆర్ ఆలోచన చేయాల్సిందన్నారు. కేసిఆర్ కోరుకుంటున్న బంగారు తెలంగాణ కావాలంటే అందరినీ కలుపుకొని పోవాలని తాను విజ్ఞప్తి చేస్తున్నానని రాజాసింగ్ వెల్లడించారు.

సంక్షేమం ధ్యేయం



ఐదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి.. కోటి ఎకరాలకు సాగునీరు

ప్రజోపయోగ సంక్షేమ కార్యక్రమాలే ప్రభుత్వ లక్ష్యం

ఆర్థిక క్రమశిక్షణ, అవినీతి రహిత పరిపాలన

నాలుగేళ్లలో 17.17% సగటు వార్షిక ఆదాయ వృద్ధి

జిఎస్‌టి వసూళ్లలో దేశంలోనే ప్రథమస్థానం

వ్యవసాయ రంగంలో సత్ఫలితాలనిస్తున్న సంస్కరణలు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు

ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించిన గవర్నర్ నరసింహన్


శనివారం సమావేశమైన అసెంబ్లీ. (ఇన్‌సెట్) ఉభయసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న గవర్నర్ నరసింహన్

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసి కోటి ఎకరాలకు సాగునీటి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ తెలిపారు. నూతన లక్ష్యాలను, ప్రణాళికలను, పథకాలను నిర్దేశించుకుంటూ ప్రభుత్వం పురోగమిస్తుందని, ప్రజల బ్రతుకుల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసే బంగారు తెలంగాణ నిర్మాణం కోసం ప్రజలు అందించిన అపూర్వ విజయం పునాదిగా ప్రభుత్వ పునరంకితం అవుతున్నదని ఈ ఉభయ సభల సాక్షిగా నిండు విశ్వాసంతో ప్రకటిస్తున్నానని గవర్నరు అన్నారు. రెండోసారి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత శనివారం ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులకు నరసింహన్ అభినందనలు తెలిపారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించి, ఆ తరువాత ఇంగ్లీషులో చివరిలో తెలుగులో ప్రసంగాన్ని ముగించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన శాసనసభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపుతున్నానని, మీ పదవి కాలం దిగ్విజయంగా సాగాలని, మీరంతా అంకిత భావంతో ప్రజాసేవలో నిమగ్నం కావాలని మనసారా ఆకాంక్షిస్తున్నానన్నారు. ఆరుదశాబ్దాల సుదీర్ఘ పోరాటం తరువాత తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగలిగారన్నారు. రాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో 2014 జూన్‌లో తొలి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. సమైక్య రాష్ట్రంలో జరిగిన వనరుల, సంస్కృతి నిర్లక్ష్య కోణాన్ని పరిగణలోకి తీసుకుని, ఆనాటి పరిస్థితుల్లో అవలంబించవలసిన పంథాను నిర్దేశించుకుని ప్రభుత్వం తన ప్రయాణాన్ని ≫13

కాశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమే!

పాకిస్తాన్ జోక్యం మానుకోవాలి!

రాజకీయాల్లోకి యువత రావాలి..

పోటీ అర్హతను 20 ఏళ్లకు తగ్గించాలి!

అసదుద్దీన్ ఒవైసీ సంచలన ప్రకటన



హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని.. కాశ్మీర్ ప్రజలు, యువకులు కూడా భారత ప్రజలేనని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసి సంచలన ప్రకటన చేశారు. కాశ్మీర్ వ్యవహారంలో పాకిస్తాన్ జోక్య మానుకోవాలని కోరారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసిసిలో తెలంగాణజాగృతి ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సులో ఒవైసీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనప్రసంగాలు విద్వేషపూరితంగా ఉన్నాయంటే అవి నలుగురిలో ఆలోచనలు రేకెత్తించడానికేనని చెప్పుకొచ్చారు. తన దృష్టిలో మహాత్మాగాంధీ కన్నా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ గొప్పవారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి యువత రావాలని ఒవైసీ పిలుపునిచ్చారు. అయితే జాతీయపార్టీల్లో చేరితే ఉన్నత స్థానాలకు ఎదగలేరన్నారు. యువత ప్రాతినిధ్యం పెంచేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసేందుకు కనీస వయసును 20ఏళ్లకు తగ్గించాలని ఒవైసీ డిమాండ్ చేశారు. తనకు 49 ఏళ్ల వయసు వచ్చినా ఇంకా తనను యువ నాయకుడిగానే గుర్తిస్తున్నారంటూ అసదుద్దీన్ హాస్యపూరితంగా వ్యాఖ్యానించారు.

మోడీ సర్కార్‌కి గడువు పూర్తి గద్దె దించేద్దాం

కోల్‌కతా సమైక్యభారత్ ర్యాలీలో

బెంగాల్ సిఎం మమతా బెనర్జీ


గర్జించిన ప్రతిపక్ష నేతలు

నలుగురు ముఖ్యమంత్రులు, ఆరుగురు మాజీ సీఎంలు..

18 మంది ప్రతిపక్ష సీనియర్ నాయకుల హాజరు


శనివారం కోల్‌కతాలో జరిగిన సమైక్యభారత్ మహార్యాలీలో పాల్గొన్న మమత, చంద్రబాబు, దేవేగౌడ, కుమారస్వామి, శరద్‌యాదవ్, శరద్ పవార్, మల్లికార్జున ఖర్గే, ఫరూక్ అబ్దుల్లా, కేజ్రీవాల్ తదితరులు

కోల్‌కత్తా, జనవరి 19: ఢిల్లీలో బిజెపి ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి గడువు తీరిపోయిందని వెంటనే మార్చేయాలని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిపక్షాల ఐక్యకూటమి పార్టీలే విజయం సాధిస్తాయని స్పష్టంచేసారు. ప్రతిపక్షాల ఐక్యవేదికగా కోల్‌కత్తాలోని బ్రిగేడ్‌పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించిన సమైక్యభారత్ మహార్యాలీలో నేతలందరి ప్రసంగాలు ముగిసిన తర్వాత చివరిగా ప్రసంగించిన మమతా బెనర్జీ ఎన్‌డిఎ ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోడీనే లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. సమైక్యభారత్ ర్యాలీకి మాజీ ప్రధాని దేవేగౌడతోపాటు ముగ్గురు ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, అరవింద్ కేజ్రీవాల్,కుమారస్వామిలతోపాటు ఆరుగురుమాజీ ముఖ్యమంత్రులు, ఐదుగురు కేంద్ర మంత్రులు ఇతర పార్టీలపరంగా మొత్తం 18 మంది సీనియర్ నాయకులు మమతా మెగార్యాలీలో పాల్గొన్నారు. సభా ప్రాంగణంలో నేతలందరి ప్రసంగాల ముగిసిన తర్వాత చివరిలో మమతా బెనర్జీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వానికి గడువుతేదీ ముగిసిపోయిందని, కాలం చెల్లిన ప్రభుత్వాన్ని సాగనంపాలని ఆమె పిలుపునిచ్చారు. ఇందుకోసం తాను అన్ని ప్రతిపక్షపార్టీలతో కలిసి పనిచేస్తామని, ఎన్నికల తర్వాతనే ప్రధాని ఎవరన్నది నిర్ణయిస్తామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి రోజులు సమీపిస్తున ఆనయని, గడువు తేదీ ముగిసిందని పేర్కొన్నారు. బిజెపిని విమర్శిస్తూ మమతా రాజకీయాల్లో కనీసం మర్యాద ఉంటుందని, బిజెపి కనీసమర్యాద సాంప్రదాయాలు కూడా అనుసరించడంలేదని అన్నారు. బిజెపితో కలిసి రాని అందరు నాయకులు పార్టీలను దొంగలుగా చెపుతోందని బెనర్జీ ≫13



ముగిసిన మొదటి విడత పంచాయతీ ప్రచారం

21న ఎన్నికలు

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: మొదటి విడత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రచారం శనివారంతో ముగిసింది. ఈనెల 21వ తేదిన ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 4479 గ్రామపంచాయతీలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయగా, తొమ్మిది పంచాయతీలకు నామినేషన్లు దాఖలు కాలేదు. 769 పంచాయతీలకు సంబంధించి సర్పంచ్‌లు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన వాటికి అంటే 3701 పంచాయతీలకు సంబంధించి ఎన్నికలు జరగనున్నాయి.3701 సర్పంచ్ పదవులకు 21వ తేదిన ఎన్నికలు ≫13

జిఇఇ మెయిన్-2019 ఫలితాల విడుదల

రాష్ట్రం నుంచి నలుగురుకి అత్యధిక మార్కులు

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ఎన్‌ఐటిల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) నిర్వహించిన జేఈఈ మెయిన్-2019 ఫలితాలు శనివారం విడుదలైనాయి. ఈనెల 8 నుంచి 12 వరకు జరిగిన ఈపరీక్ష ఫలితాలు రికార్డు వేగంతో వారంలోనే వచ్చేశాయి. దేశవ్యాప్తంగా 8.75 లక్షల మంది ఈపరీక్ష రాశారు. వీరిలో 15 మందికి 100% మార్కులు సాధించారు. అందులో నలుగురు తెలంగాణ విద్యార్థులు ఉన్నారు. మహారాష్ట్ర నుంచి ముగ్గురు, రాజాస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఇద్దరు చొప్పున, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, పంజాబ్ రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరు చొప్పున 100% సాధించారు. ఆ15 మంది వీరే... ఆదెల్లి సాయి కిరణ్ (తెలంగాణ), ఇందుకూరి జయంత్‌ఫణి సాయి (తెలంగాణ), కె.విశ్వనాథ్ (తెలంగాణ), బట్టేపాటి కార్తికేయ (తెలంగాణ), బొజ్జ చేతన్‌రెడ్డి (ఆంధ్రప్రదేశ్), రాజ్ ఆర్యన్ ఆగర్వాల్ (మహారాష్ట్ర), అంకిత్ కుమార్ మిశ్రా (మహారాష్ట్ర), కార్తికేయ్ చంద్రేశ్ గుప్తా, సంబిత్ బెహరా (రాజస్థాన్), శుభంకర్ గంభీర్ (రాజస్థాన్), ≫13

పోలీసులకు చిక్కిన అంతరాష్ట్ర సిమ్ స్వాప్ ముఠా

ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఫోర్జరీతో పలు కంపెనీల నుంచి రూ.2 కోట్లు స్వాహా

15లో



అవినీతిపై నాపోరాటం కొందరికి ఆగ్రహం

మహాకూటమి నేతలపై మోడీ ధ్వజం

న్యూఢిల్లీ, జనవరి 19: అవినీతికి వ్యతిరేకంగా తాను కార్యాచరణ అమలు చేస్తుంటే కొందరికి ఆగ్రహం కలిగిస్తోందని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. అవినీతిపై తన పోరాటం చాలా మందికి రోషం పుట్టుకొస్తోందని ఇది సహజపరిణామమేనని ఎందుకంటే తాను వారు ప్రజాధనం దోపిడీచేయడాన్ని తాను అరికట్టానని అందుకే వారికి ఆగ్రహం కలుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. అందుకోసమే వారంతా ఏకమై ఇపుడు ఒకమహాకూటమిని ఏర్పాటుచేసుకుంటున్నారని ప్రధాని ధ్వజమెత్తారు. ఈ కూటమి తనకు వ్యతిరేకంగా కాదని, దేశ ప్రజలకు వ్యతి రేకంగా ఏర్పాటవుతున్నదని అన్నారు. ఇప్పటికిప్పుడు వారిలో ఏ ఒక్క రూ సన్నిహితంగా లేరని, ఇప్పటికే వారి వాటాలను వారు డిమాండ్ చేయడంలో నిమగ్నం అయ్యారని మోడీ ఎద్దేవాచేసారు. వారు కోరుకున్నపుడల్లా కూటములు ఏర్పాటుచేసుకుంటారని అయితే వారు ఎంత మాత్రం వారి అవినీతి దోపిడీలనుంచి బైటపడలేరని అన్నారు. పత్రికలకు పతాక శీర్షికలకే ఈ కూటమిలు ర్యాలీలు పనికొస్తాయని, ప్రజల మనస్సులను మాత్రం ఆకర్షించలేవని ఆయన పేర్కొన్నారు.
ప్రజా స్వామ్యాన్ని ఎవరైతే ధ్వంసంచేయాలని చూసారో ≫13

రోడ్లు అద్దాలు కావాలి!

రాష్ట్రంలోని 12751 పంచాయతీలకు బిటి రోడ్లు

నీటి పారుదల శాఖ తర్వాత రోడ్లకే ప్రాధాన్యత: ముఖ్యమంత్రి కెసిఆర్


శనివారం ప్రగతిభవన్‌లో అధికారులతో రహదారులపై సమీక్ష చేస్తున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: రాబోయే రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలోని రహదారులన్నింటిని అద్దంలా మార్చాలని సిఎం కేసిఆర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రహదారుల పరిస్థితిపై శనివారం ప్రగతిభవన్‌లో సిఎం కేసిఆర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ నీటి పారుదల ప్రాజెక్టుల తర్వాత రహదారులకే ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కొత్తగా ఏర్పాటయిన గ్రామ పంచాయతీలతో సహా 12,751 గ్రామ పంచాయతీలకు బీటీ రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రస్తుతం రహదారుల పరిస్థితి ఎలా ఉంది? వాటిని అద్దంలా తయారు చేయడానికి ఏం చేయాలనే దానిపై ప్రణాళిక రూపొందించాలి అని కోరారు. అవసరమైన బడ్జెట్ కేటాయించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.
తెలంగాణ ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి రికార్డు స్థాయిలో జాతీయ రహదారులు సాధించుకున్నామని సిఎం కేసిఆర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆర్ అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్రంలో అవసరమైన చోట రహదారులను మరమ్మతులు చేయాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన బ్రిడ్జిలకు మరమ్మతులు చేయాలన్నారు. ఇరుకు బ్రిడ్జిలను వెడల్పు చేయాలని సిఎం పేర్కొన్నారు. దీని కోసం ఇఎన్‌సి స్థాయి నుంచి ఏఈ స్థాయి వరకు రాష్ట్ర స్థాయి అర్అండ్‌బి అధికారుల సదస్సు నిర్వహించాలని కేసిఆర్ ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి ప్రతి రోడ్డు పరిస్థితిని సమీక్షించుకోవాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ఏ జిల్లా, ఏ మండలం అనే తేడా లేకుండా రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సిఎం కేసిఆర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు కూడా రోడ్ల మరమ్మతు పనులను చేయించుకోవాలని సిఎం తెలిపారు. పంచాయతీరాజ్ నుంచి ఆర్అండ్‌బి, ఆర్అండ్‌బి నుంచి జాతీయ రహదారులకు రోడ్లు బదిలీ అయిన సందర్భంలో, వాటి నిర్వహణ, మరమ్మతులు పట్ల నిర్లక్ష్యం, మరమ్మతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని సిఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త రోడ్ల నిర్మాణం అయ్యే వరకు పాత రోడ్లు పాడుపడినా ఎవరూ పట్టించుకోవటం లేదని, దీని వల్ల ప్రయాణీకులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. రోడ్లను బదిలీ చేసే సందర్భంలో అనుసరించాల్సిన వ్యూహం ఖరారు చేయాలని సిఎం కేసిఆర్ కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఎమ్మెల్యే కార్యాలయాల నిర్మాణం చేపట్టామని, వాటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సిఎం చెప్పారు. కొత్తగా నిర్మించిన క్వార్టర్లను ఎమ్మెల్యేలకు కేటాయించినున్నట్లు సిఎం కేసిఆర్ వెల్లడించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్య కార్యదర్శులు సునిల్‌వర్మ, రామకృష్ణరావు, అర్అండ్‌బి ఇఎన్‌సి గణపతిరెడ్డి, ఎస్ఇ చంద్రశేఖర్, సిఎంఓ అధికారులు స్మితా సభర్వాల్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుధవారం సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా ప్రొటెం స్పీకర్‌గా మజ్లీస్ పార్టీకి చెందిన ముంతాజ్ అహ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఉర్దూలో ప్రమాణం చేశారు. మొదట జాతీయ గీతం గీతాలాపన అనంతరం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ కార్యదర్శి ప్రొటెం స్పీకర్ నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ ను చదవి వినిపించారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఓత్ ఫామ‌పై గవర్నర్ సమక్షంలో ముంతాజ్‌ఖాన్ సంతకం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా ముంతాజ్ అహ్మద్‌ఖాన్ ప్రమాణ




స్వీకారం తర్వాత గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆలింగనం చేసుకుని అభినందించారు. ఆ తర్వాత గవర్నర్ తేనీటి విందు ఇచ్చారు. ముంతాజ్ అహ్మద్‌ఖాన్ చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ప్రస్తుత అసెంబ్లీలో సీనియర్ శాసన సభ్యుడు, ఆనవాయితీ ప్రకారం ముంతాజ్‌ను ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.

4 రోజుల అసెంబ్లీ భేటీ ప్రత్యేకమే!

వై.నాగేశ్వరరావు

'నీటిపారుదల రంగానికి గడిచిన నాలుగున్నరేళ్లలో రూ.77వేల 777 కోట్లను నా ప్రభుత్వం ఖర్చు చేసింది. రాబోయే కాలం రూ.లక్షా 17వేల కోట్లఅంచనా వ్యయంతో పనులు చేస్తోంది.ప్రతి పక్షాల ప్రతిఘాత చర్యలను,రాజకీయ దురుద్దేశంతో వేసిన బూటకపు కేసులను, ఆటంకాలను ప్రభుత్వం అకుంఠిత దీక్షతో అధిగమించింది. సమైక్య రాష్ట్రంలో ఉద్దేశ్య పూర్వకంగా ధ్వంసం చేసిన చెరువులను పునరుద్ధరణ కోసం చేపట్టిన మిషన్ కాకతీయ సత్ఫలితాలనుఇచ్చింది. ఇప్పటికే నాలుగు దశల్లో 20వేల 171 చెరు వుల పునరుద్ధరణ చేయడం జరిగింది. తెలంగాణ వచ్చే నాటికి తీవ్ర విద్యుత్ సంక్షోభం నెలకొని ఉంది. ఈ సంక్షోభాన్నితెలంగాణ తొమ్మిది నెలల్లోనే అధిగమించింది. రాష్ట్రాన్ని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చేందుకు 28వేల మెగావాట్ల స్థాపిత సామర్థ్యం గల కొత్త విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. 1080 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి ఈ ఏడాది నుంచి ప్రారంభిస్తామని తెలియజేసేందుకు సంతోషిస్తున్నాను. తెలంగాణ ఏర్పడే నాటికి 7778 మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం మాత్రమే ఉంటే ప్రస్తుతం 16వేల 503 మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం అందుబాటులో ఉంది. నా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. కెసిఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అనేక రంగాల్లో దేశంలోని అగ్రగామిగా పురోగమిస్తుంది. అందువలనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం పెద్దఎత్తున ప్రకటిస్తూ తీర్పునిచ్చారు. ఈ విజయాన్ని నా ప్రభుత్వం వినమ్రంగా స్వీకరిస్తూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెర వేర్చేందుకు చర్యలు ప్రారంభించింది. లక్షరూపాయల వరకురైతు రుణమాఫీ చేస్తాం. ఎస్సీ,ఎస్టీలా సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాల రూపకల్పన కోసం వేసిన కమిటీ ఇచ్చే నివేదికను నా ప్రభుత్వం అమలు చేస్తోంది.ఎస్సీలకు 10శాతం మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ తీర్మానం చేసింది. ఈరిజర్వేషన్ల అమలు కోసం ప్రభుత్వం కేంద్రంపై రాజీలేని పోరాటం చేస్తుంది. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం కేంద్రంపై పోరాటం చేస్తుంది. రైతులకు గిట్టుబాటు ధర రావడం కోసం పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రభుత్వం ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ యూనిట్లు పనిచేస్తాయి. సందర్భోచితంగా ఐకెపి ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. గత నాలుగున్నరఏళ్లలో మేనిఫెస్టోలో పెంచకుండానే ఎన్నో ప్రజోపయోగ పథకా లను ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. అదేవిధంగా రాబోయే ఐదేళ్లలో రాష్ట్ర సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన లక్ష్యాలను ప్రణాళికలను పథకాలను నిర్దేశిం చుకుంటూ నా ప్రభుత్వం పురోగమిస్తోంది, ప్రజల బతుకుల్లో సుఖశాంతులు వెల్లివిరిసే బంగారు తెలంగాణ నిర్మాణం ప్రజలు




అందించిన అపూర్వ విజయం పునాదిగా నా ప్రభుత్వం మరోసారి పునరం కితం అవుతుందని ఈ ఉభయసభల సాక్షిగా నిండువిశ్వాసంతో ప్రకటిస్తున్నాను- ఇవి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ నరసింహన్ శనివారంనాడు అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఉద్దేశించిచేసిన ప్రసంగంలోని కీలక అంశాలు. తెలంగాణ రెండో అసెంబ్లీకి సంబంధించి తొలి సమావేశాలలో అసక్తికరమైన అంశాలు చోటు చేసుకున్నాయి. ఈనెల 17వ తేదీ నుంచి 20వ తేదీవరకు సమావేశాలు జరిగింది నాలుగురోజులే. ముందు రోజు అంటే 16వ తేదీ ప్రొటెం స్పీకర్ ఎన్నిక, ప్రొటెం స్పీకర్ సమక్షంలో సభ్యుల ప్రమాణ స్వీకారం, కొత్త స్పీకర్ ఎన్నిక, ఉభయ సభలనుఉద్దేశించి గవర్నర్ ప్రసంగం, బిఏసి సమావేశం, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం,చర్చ,ముగింపు అంశాలు ఆసక్తినికల్పించాయి. ఈ అసెంబ్లీ సమావేశాలు ప్రజల దృష్టిని ఆకర్షించాయి. రెండో అసెంబ్లీకి సంబంధించి తొలి సమావేశాలు గురువారం ఉదయం 11-30 గంటలకు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్‌ఖాన్ అధ్వర్యంలో సభ్యులంతా ప్రమాణ స్వీకారం చేశారు. సభ ప్రారంభానికి ముందు సిఎం కెసిఆర్ అధ్వర్యంలో ఎమ్మెల్యేలంతా అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. తర్వాత సిఎం కెసిఆర్ అసెంబ్లీ ఆవ రణలోని గుడివద్దకు వెళ్లి పూజలు చేశారు. తర్వాత సభలోకి చేరు కున్నారు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారకార్యక్రమం ముగిసినతర్వాత ఎమ్మెల్యేలంతా శాసనమండలి ఆవరణలో భోజనాలు చేశారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ కాంగ్రెస్, ఎంఐఎం ఎమ్మెల్యే లతో పాటు కూర్చొని భోజనం చేశారు. అంతకు ముందు ఆయన జూబ్లీహాల్‌ను పరిశీలించారు. మొదట ఆయన ప్రొటెం స్పీకర్ ముంతాజ్ అహ్మద్ ఖాన్‌ను, కాబోయే స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి వెంట తీసుకుని వెళ్లి శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ వద్దకు తీసుకెళ్లి మర్యాద పూర్వకంగా పరిచయం చేశారు.అసెంబ్లీ తొలి సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యేలు, అసెంబ్లీ అధికారులకు,సిబ్బందికి, మీడియాకు ఎక్కడిక్కడ భోజనాలు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ద్వారాల వద్ద పూలతోనూ, సభలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేసే టేబుల్‌ను పూలతో అలంకరించడం, సభా ప్రాంగణంలో దారుల పొడవునా పూలమొక్కల కుండీలు విస్తృతంగా ఏర్పాటు చేశారు. అసెంబ్లీ భవనాలు, దారులు, ద్వారాలు మొత్తం కొత్త రంగులతో మెరిసిపోయింది. పూర్తిగా కొత్త అసెంబ్లీకి వచ్చిన ట్లుగా ఉందని ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. కొత్తసభ ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయని పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులను అభినందించారు. సిఎం కెసిఆర్ శాసనమండలిలో ఎమ్మెల్యేలతో కలిసి భోజనం చేసిన అనంతరం తిరిగి వెడుతూ అసెంబ్లీ కార్యదర్శిని దగ్గరకు పిలిపించుకుని 'వెల్‌డన్' అంటూ ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు ప్రమాణం చేసిన సభ్యులంతా సిఎం కెసిఆర్‌ను సభలోనే కలిసి ధన్యవాదాలు తెలిపారు. మండలి ఆవరణలో పలువురు ఆయనతో ఫోటోలు దిగారు. మాజీ మంత్రి హరీష్‌రావు గతంలోగా హుషారుగా కనిపించలేదు.సభ్యులందరి చూపులు ఆయనవైపే కనపించాయి. కెటిఆర్ ఆయన పక్కన కొద్దిసేపు కూర్చున్నారు. వారిద్దరు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సిఎం వద్దకు వెళ్లి ధన్యవాదాలు తెలిపారు.కాగా, ప్రమాణస్వీకా రం చేసిన సభ్యులకు రాజ్యాంగ పుస్తకాలు, అసెంబ్లీ రూల్స్, ఇతర సమాచారఅంశాలతో కూడిన ప్రత్యేకంగా బ్యాగులు అందజేశారు. రెండోరోజు స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన సందర్భంగా సిఎం కెసిఆర్‌తో పాటు హరీష్‌రావు,కెటిఆర్ అభి నందిస్తూ మాట్లాడారు. కాంగ్రెస్, ఎంఐఎంతో పాటు టిఆర్ఎస్ ఎమ్మెల్యే లందరూ మాట్లాడారు. అసెంబ్లీ నూతన స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్‌రెడ్డిని ఎంపిక చేసిన తర్వాత ఆయన ఏకగ్రీవంగా ఎన్ని కయ్యేందుకు సిఎంకెసిఆర్ ఒక రోజు ముందే స్వయంగా యత్నాలు చేశారు. స్పీకర్ ఎన్నికలో ఎలాంటి పోటీ లేకుండా ఉండేందుకు కృషిచేశారు. అసెంబ్లీ స్పీకర్ పదవిని ఏకగ్రీవం చేసేందుకు సహకరించాలని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తిచేశారు. పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసి, బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్‌తో ముఖ్యమంత్రి ఫోన్‌లో మాట్లాడారు. స్పీకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి ప్రతి పాదించారు.సిఎం ప్రతిపాదనకు ఎంఐఎం, బిజెపి అధ్యక్షులు వెంటనేఅంగీకారం తెలిపారు. పార్టీలో చర్చించి గురువారం ఉదయం తమ నిర్ణయం ప్రకటిస్తామని పిసిసి అధ్యక్షుడు బదు లిచ్చారు. ఈ మేరకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్ తరఫున ప్రస్తుత సిఎల్పీ అధ్యక్షుడు భట్టి విక్రమార్క స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేరును ప్రతిపాదిస్తూ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులుకు సిఎం కెసిఆర్ సమక్షంలో సెట్‌దాఖలు చేశారు.ఎంఐఎం తరఫునఎమ్మెల్యే బలాల, బీసీ వర్గాల తరఫున తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎస్టీ వర్గాల తరఫున రేఖానాయక్, ఎస్సీ వర్గాల తరఫున అబ్రహం తదితరులు కూడా పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేరును స్పీకర్ పదవి కోసం ప్రతిపాదనలు చేశారు. అయితే ఒకవైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే, మరోవైపు అసెంబ్లీ బయట టిఆర్ఎస్ అనుకూల రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి.ఏపిలో చంద్రబాబుకు రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి నివాసానికి కెటిఆర్ వెళ్లి చర్చలు చేయడం, ఏపిలో చంద్రబాబు ఓటమికి కెసిఆర్ వేసిన పాచికపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో హాట్ హాట్ చర్చగా మారింది. గజ్వేల్‌లో తనను చిత్తుగా ఓడించేందుకు మహాకూటమితో కలిసి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన వంటేరు ప్రతాప్‌రెడ్డిని కెసిఆర్ ఆహ్వానించి టిఆర్ఎస్‌లో చేర్చుకోవడం రాజకీయ చతురతగా మారింది. ●

కర్ణాటక

మళ్లీ సంక్షోభం

కోనేటి రంగయ్య

కర్ణాటక ప్రభుత్వం మళ్లీ సంక్షోభం అంచుకు చేరుకుంది. కాంగ్రెస్, జెడిఎస్ సంకీర్ణ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయనే విధంగా ఆపరేషన్-కమల్ కొనసాగుతున్నది. పిరాయింపులకు ముందుకు వచ్చే ఎంఎల్ఎలకు భారీగా తాయిలాలు అందించేందుకు కర్ణాటకలో పాలక పెద్దలు ఒకవైపు, ప్రతిపక్షంగా ఉన్న బిజెపి మరోవైపు ముందుకురావడంతో ఏర్పడిన పరిస్థితి రాజకీయాల అధ్వాన్నపు ముఖ చిత్రానికి అద్దం పడుతున్నాయి. దీంతో కాంగ్రెస్ సభ్యులను, ఇటు బిజెపి ఎంఎల్ఎలను కూడా హోటళ్లలో బంధీగా పెట్టుకునే దుస్థితి కనిపిస్తున్నది. కేవలం ఎనిమిది మంది శాసనసభ్యులను తమవైపుకు తిప్పుకుంటే చాలు కర్ణాటకలో తమ పార్టీ సర్కార్‌ను ఏర్పాటు చేసుకోవచ్చనే భావనతో బిజెపి ఏడు నెలలుగా పావులు కదుపుతుండగా, అది సాధ్యం అయ్యే పరిస్థితులు ఏర్పడినట్లుగా ప్రచారం జరుగుతున్నది. బల ప్రదర్శనగా కాంగ్రెస్ శుక్రవారం నిర్వహించిన సిఎల్‌పి సమావేశానికి నలుగురు ఎంఎల్ఎలు హాజరు కాలేదు. పైగా ఈ సమావేశానికి ఎవరైనా హాజరు కాకుంటే వారిపై కఠిన చర్యలుంటాయని గట్టిగా హెచ్చరించినప్పటికీ ఆ నలుగురు పార్టీ ఆదేశాలను బేఖాతరు చేశారు. ఆ నలుగురుతోపాటు మరో నలుగురు బిజెపి నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారని వారు కూడా కాంగ్రెస్ నుంచి బయటకు రాగానే ప్రభుత్వం కూలిపోతుందనే విశ్వాసంలో కర్ణాటకలో ప్రతిపక్షం ఉంది. అయితే కేవలం నలుగురు సభ్యులే సిఎల్‌పి సమావేశానికి రానందున ప్రభుత్వ మనుగడకు తక్షణ ప్రమాదం లేకపోయినప్పటికీ క్యాంపు రాజకీయాలతో కర్ణాటక రాజకీయం ఎటుదారితీస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే మిశ్రమ మంత్రివర్గానికి కష్టకాలమనే విధంగా పరిస్థితులు మారాయి. కర్ణాటక అసెంబ్లీలో మొత్తం సభ్యులు 224 కాగా స్పీకర్‌తో కూడా కలుపుకొని కాంగ్రెస్ బలం 80. కాగా జెడిఎస్‌కు 37 మంది సభ్యులున్నప్పటికీ కాంగ్రెస్ మద్దతులో పార్టీనేత కుమారస్వామి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. కాగా ప్రధాన ప్రతిపక్షమైన బిజెపికి 104 మంది సభ్యులున్నారు. అంటే అసెంబ్లీలో బిజెపికి 113 మంది సభ్యులుంటే ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఉండేది. ఈ మ్యాజిక్ సంఖ్య రానందునే కొద్దిరోజులు మాత్రమే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసినా తర్వాత మెజారిటీ నిరూపించుకోలేక రాజీనామా చేసింది. తర్వాత కాంగ్రెస్‌తో కలిసి జెడిఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయగా, ఏడు నెలల నుంచి ఈ సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు గండాలనే ఎదుర్కొంటు న్నది. కాంగ్రెస్ సభ్యుల్లో ఎక్కువ మంది మంత్రి పదవులు ఆశించడంతో పాటు బిజెపి నుంచి ఆకర్షణ పెరగడంతో ఎంఎల్ఎలు కొందరు పార్టీ ఫిరాయిస్తారనే ప్రచారంతో



కుమారస్వామి


మొదటి నుంచి కూడా కుమారస్వామి ప్రభుత్వం ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉంది. పైగా మంత్రి పదవి నుంచి ఒకరికి ఉద్వాసన పలికన తర్వాత ఈ సమస్యలు మరింత పెరిగాయి. కొద్ది బలం తేడాతో ఓటమి పాలైనప్పటి నుంచి కూడా బిజెపి తన ప్రయత్నాల్లో ఉంది. ఫిరాయింపుల భయంతో సంకీర్ణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణకు కూడా అధిక సమయం తీసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అసమ్మతి పెరగకుండా ఎక్కువ మందితో చర్చలు జరిపి,అధిష్ఠానమే పేర్లను ఖరారు చేసి మంత్రులుగా కొందరికి,ఇతర పదువులకు మరి కొందరిని ఎంపిక చేసి జాబితా పంపి, అవకాశాలు ఇచ్చినప్పటికీ ఫలితం దక్కలేదు. పదవుల కొట్లాట పెరిగి కాంగ్రెస్ నుంచి అసంతృప్తిగా ఉన్న ఎనిమిది మంది బిజెపి నేతలతో సంబంధాలు పెట్టుకోవడంతో తిరిగి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి. కాంగ్రెస్ నుంచి ఎనిమిది మందితోపాటు ఒక ఇండిపెండెంట్ సభ్యుడు బిజెపివైపునకు వస్తున్నందున తన ఎంఎల్‌లను ప్రభుత్వం పెద్దలు ఎరవేసి లాగుతారనే ఆలోచనతో బిజెపి నేతలు కూడా హర్యానా రాష్ట్రంలోని ఒక హోటల్‌కు తరలించి జాగ్రత్తపడ్డారు. మంత్రివర్గం నుంచి ఉద్వాసనకు గురైన రమేష్ జర్కిహోలితోపాటు ఇతర సభ్యులు రమేష్ జాధవ్, మహేష్, బి. నాగేంద్రలు సిఎల్‌పి మీటింగ్‌కు హాజరు కాలేదు. దీంతో వారిని వివరణ కోరుతామని సిఎల్‌పి నేతసిద్దరామయ్య ప్రకటించారు. ఇండిపెండెంట్ సభ్యుడు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నట్లుగా ప్రకటించన నాటి నుంచే కర్ణాటకలో రాజకీయం రసకందాయంలో పడింది. దీంతో మేల్కొన్న కాంగ్రెస్ పార్టీ కూడా తన ఎంఎల్‌లందరూ తమవద్దనే ఉన్నట్లుగా నిరూపించుకోవడంతోపాటు ప్రభుత్వం కూలిపోకుండా చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే సిఎల్‌పి మీటింగ్ నిర్వహిస్తున్నట్లుగా ప్రకటించి, అందరూ రావాలని కోరినా నలుగురు హాజరు కాకుండా పార్టీ ఆదేశాలను ధిక్కరించారు. దీంతో వారిపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని నేతలు ప్రకటించారు. కాంగ్రెస్‌కు చెందిన 80 మందితోపాటు జెడిఎస్ 37 మంది, బిఎస్‌పినుంచి ఒకరు కెపిజెపి(ఇండిపెండెంట్) సభ్యుడొకరు ప్రభుత్వంవైపు ముందుగా ఉండేవారు. కానీ ప్రస్తుతం ఇండిపెండెంట్ నలుగురు కాంగ్రెస్ సభ్యులు బిజెపిని బలపరుస్తున్నట్లుగా రాజకీయం మారిపోయింది. అంటే మరో నలుగురు వస్తే తమదే ప్రభుత్వమని బిజెపి ధీమాతో ఉండి క్యాంపు రాజకీయాలను కొనసాగిస్తున్నది. దీనికి భయపడి కాంగ్రెస్ కూడా తన వద్ద ప్రస్తుతం ఉన్న ఎంఎల్ ఎలందరినీ రిసార్టుకు తరలించి కాపాలా పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయారాం, గయారాంలతో కర్ణాటక సభ్యుల బేరసారాల అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ●

పాకిస్థాన్

అటు అనారోగ్యం ఇటు జైలు జీవితం

గన్ని మోహన్

నవాజ్‌షరీఫ్‌కు వర్తమాన భవిష్యత్తులు రెండూ అగమ్యగోచరంగానే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జైలుశిక్షను అనుభవిస్తున్న పాక్ మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్‌కు ఇపుడు తీవ్రస్థాయి ఆరోగ్యసమస్యలు ఎదురవుతున్నాయి. పెరోల్‌పై బైటకు రావాలన్నా వైద్యులు ధృవీకరించిన నివేదికను కోర్టుకు అంద చేస్తేకానీ ఎంతమాత్రం ఉపశమనం కలగదని అంచనా. పాకిస్థాన్ మాజీ ప్రధాని ప్రస్తుతం కోట్‌లఖ్‌పట్ జైలులో శిక్షను అనుభవిస్తున్నారు. జైలులో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలతో పరీక్షలు జరిపిన అధికారులు ఆయనకు మరింత సమగ్ర పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని అంచనావేసారు. అంతేకాకుండా గతంలోనే ఆయనకు కరోనరీ యాంజియోప్లాస్టీ రెండుసార్లు జరిగింది. 2001లో ఒకపర్యాయం, 2017లో మరోపర్యాయం జరిగాయి. అంతేకాకుండా 2011లో ఓపెన్‌హార్ట్ సర్జరీ రెండుసార్లు జరిగింది. 2016 కూడా రెండోపర్యాయం చేసారు.దీన్ని బట్టి ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించిన ప్రత్యేక మెడికల్ బోర్డు మరింత సమగ్ర పరీక్షలు అవసరమని తేల్చింది.ప్రస్తుతం 69ఏళ్ల నవాజ్‌షరీఫ్ పనామా పత్రాల కేసుల్లోశిక్షను ఎదుర్కొంటున్న సంగతితెలిసిందే. అల్‌అజీజియా ఉక్కు మిల్లుల అవినీతి కేసుకు సంబంధించి ఆయన ఏడేళ్లశిక్షను అనుభవిస్తున్నారు. రాత్రి వేళల్లో ఆయనకు ఎక్కడలేని నిస్సత్తువ ఆవహిస్తుండటంతో గతంలో ఉన్న శస్త్ర చికిత్సల కారణంగామరిన్ని పరీక్షలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందని అంచనా వేసారు. అంతకు ముందే షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ తన తండ్రి ఆరోగ్యం క్షీణిస్తోందని, పాక్ అధికార యంత్రాంగం కార్డియాలజీ పరీక్షలకు అనుమతించడం లేదన్న విమర్శలు కూడాచేసారు. ఈనేపథ్యంలోనే జైలులో అధికారులు షరీఫ్‌కు పరీక్షలకు ఏర్పాట్లు చేసారు. అధికారులు మాత్రం నవాజ్‌షరీఫ్ మంచి ఆరోగ్యంతో ఉన్నారని ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగానే ఉందని చెపుతుండటంతో ఇపుడు షరీఫ్ వైద్యచికిత్సల నిమిత్తం బయటకు వచ్చే అవకాశాలు క్రమేపీ మూసుకుపోతున్నట్లు తెలుస్తోంది.జైలులో ఆయనకు సపర్యలు చేసేందుకు ఏర్పాటుచేసిన ఆర్డర్లీని సైతం వ్యతిరేకించారు. పాకిస్థాన్‌కు చెందిన అవినీతి నిరోధక కేసుల విచారణకోర్టు గత ఏడాది డిసెంబరు 24వ తేదీ పదవీచ్యుతి పొందిన ప్రధాన మంత్రిని ఏడేళ్లపాటు జైలు శిక్ష విధించింది. అల్ అజీజియా స్టీల్‌మిల్స్ అవినీతి కేసులో ఆయనకు శిక్షవిధించినా కీలకమైన పెట్టుబడుల కేసులనుంచి ఆయనకు విముక్తి ప్రసాదించింది. మొత్తం మూడు కోర్టుకేసులు షరీఫ్ కుటుంబంపై నమోదై విచారణకువచ్చాయి. పనామాపత్రాల కేసుకు సంబంధించి ప్రస్తుత ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఆధ్వర్యంలోని పార్టీ ఈ కేసులను దాఖలుచేసిన సంగతి తెలిసిందే. సౌదీ అరేబియాలో ఉక్కుమిల్లు స్థాపనకు సంబంధించి అవినీతి సొమ్ముతో ఏర్పాటు చేస్తున్నారన్న వార్తలపైనే విచారణకు వచ్చింది. మూడుకేసుల్లో పాకిస్థాన్ ప్రధానికి ముఖ్యంగా అవెన్‌ఫీల్డ్ స్థిరాస్తులకేసు, అల్‌అజీజియా



నవాజ్ షరీఫ్

ఉక్కుమిల్లుల కేసులు షరీఫ్ కుటుంబాన్ని ఎక్కువ ఇరకాటంలోనికి నెట్టాయి. నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో (ఎన్ఎబి) 2017 సెప్టెంబరు 8వ తేదీ ఈ కేసులు దర్యాప్తు చేసింది. సుప్రీం కోర్టుతీర్పుమేరకు షరీఫ్‌ను పదవీచ్యుతుడ్ని చేయడంతోపాటు, ఆయన్ను ఎన్నికల్లో పాల్గొనే అర్హతలేదని సైతం తీర్పుచెప్పింది. గడచిన ఏడాది జులైనెలలోనే పనామాపత్రాల బహిర్గతంపై షరీఫ్‌కు ఆయన కుటుంబానికి ఎక్కడలేని చిక్కులు వచ్చాయి.ఆయన కుమార్తె, అల్లుడికిసైతం ఈ శిక్షలు జరిమానాలు విధించింది. ఇపుడు షరీఫ్ ఎన్నికల్లో పాల్గొనే వీలులేకపోయినా ఆయన పార్టీని మాత్రం పాకిస్థాన్‌లో కొనసాగిస్తున్నారు. ఇప్పటికిప్పుడు పాకిస్థాన్‌లోని ఇమ్రాన్‌ప్రభుత్వం కూడా ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆపన్నహస్తం కోసం అగ్రరాజ్యాలవైపు పాక్ ఎదురుచూపులు చూస్తోంది. ఈలోపు పాకిస్థాన్ ఎగ్జిట్ కంట్రోల్ జాబితాలోనే కొందరు ప్రముఖుల పేర్లను ప్రకటించిన పాకిస్థాన్ వాటిలో నవాజ్‌షరీఫ్ ఆయన కుటుంబ సభ్యులపేర్లు కూడా ఉన్నాయి. తాజాగా సుప్రీంకోర్టు ఎత్తివేసిన ఆంక్షలతో అయినా నవాజ్ కుటుంబసభ్యులకు పెరోల్ లేదా బెయిల్ లభిస్తే కొంతమేర ఆయన విదేశాల్లో చికిత్సకు తరలివెళ్లే అవకాశాలున్నాయి. అటురాజకీయ భవిష్యత్తు కూడా నానాటికీ చీకటి మయం అవుతున్న నవాజ్ కుటుంబం ఇపుడు అవినీతి ఆరోపణల పేరిటకోర్టు కేసుల విచారణలు కూడా బహుముఖంగానే ఎదుర్కొన్నది.ఫలితంగానే షరీఫ్‌కు రాజకీయ జీవితం చీకటిమయం అయిందని చెప్పవచ్చు.పాకిస్థాన్‌పరంగా మాజీ ప్రధాని కుటుంబానికి ప్రస్తుత ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం నుంచే కాకుండా గతంలో నియంత ప్రభుత్వం నుంచి కూడా చిక్కులు ఎదురయ్యాయి. కొంతకాలంపాటు సౌదీలోను, ఆ తర్వాతలండన్‌లోను నివసించిన నవాజ్‌షరీఫ్‌కు అవినీతికేసులే వెంటా డాయి. లండన్‌లోని విలాసవంతమైన ప్రాంతాల్లో ఖరీదైన అపార్టుమెంట్లు కొనుగోలు చేసారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే సౌదీలో ఉక్కుమిల్లు ఏర్పాటుకు అవినీతి సొమ్మును పెట్టుబడిగా పెడుతున్నారన్న ఆరోపణలతోపాటు ఆయన కుటుంబ సభ్యులపై కూడా ఆరోపణలు చుట్టుముట్టాయి. ఈనేపథ్యంలోషరీఫ్ తాను నిజాయితీతో ఉన్నానని, కోర్టులోనే నిర్దోషిగా బైటకు వస్తానని ప్రకటించి స్వయంగా లండన్‌నుంచి సౌదీ మీదుగా పాకిస్థాన్‌కు వచ్చి కోర్టు ఎదుటలొంగిపోయారు. అప్పటినుంచి ఆయన రావల్పిండి జైలులో కొంతకాలం శిక్షనుఅనుభవించిన తర్వాత ఇపుడు కోట్‌లఖ్‌పట్ జైలులో ఆయన్ను ఉంచారు.ప్రస్తుతం ఆరోగ్యపరిస్థితి విషమిస్తోందని షరీఫ్ కుటుంబం వ్యక్తంచేస్తున్న ఆందోళనపై పాక్ ప్రభుత్వంనుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదు. అంతేకాకుండా ఆయనసంపూర్ణ ఆరోగ్యవంతులుగాఉన్నారని ప్రకటించడాన్ని చూస్తే మాజీ ప్రధానికి రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరం కావడంతోపాటు ఆయన్ను జైలునుంచి బైటికి రానీయకుండా ఉన్న ప్రయత్నాలే ప్రత్యర్థులు ఎక్కువ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ●

చైనా రోడ్డు నిర్మాణం భారత్‌కు గొడ్డలిపెట్టు!

డాక్టర్ కె. ఆసయ్య,ఐఐఎస్

మూడో ప్రపంచ యుద్ధం కనుక వస్తే దాని ఫలితం ఆసియా ఖండంలోనే ఫలితాలను చూపెడుతుందని హేన్స్ మార్గెతో 1940 దశకంలోనే 'పాలిటిక్స్ ఎమాంగ్ ద నేషన్స్' అనే పుస్తకంలో పేర్కొన్నారు. నేటి పరిణామాలను పరిశీలించినట్లయితే ఆ పోకడలు మధ్య ఆసియా ఇండియా పశ్చిమోత్తర తీరంలో జరుగుతున్నాయి. అందుకు అమెరికా ఆజ్యం పోస్తున్నట్లు అధ్యక్షుడు ట్రంప్ ప్రవర్తన తీరు చెబుతున్నది. ఎదుకంటే ఏకైక అగ్రరాజ్యమైన అమెరికా అంతర్జాతీయ స్థితిగతులు ఊహించని వాని చేతుల్లో ఉంది. ట్రంప్ ఒక వ్యాపార వాణిజ్యవేత్త. ప్రతి అంశాన్ని దేశానికి ఏం లాభం, ప్రయోజనాలు ఏమి నెరవేరతాయనే దృష్టితో చూస్తున్నారు తప్ప అమెరికా అన్ని దేశాలకు అవసరం అని చూడకుండా అటు బ్రెజిల్‌తో గోడ నిర్మాణానికి కేటాయించిన నిధులు ఉపసంహరించుకోవడం, ఇటు మధ్య ఆసియా దేశాలైన సౌదీ అరేబియా నుండి పశ్చిమ దేశాల సైన్యాన్ని తగ్గించడం, ఆఫ్ఘనిస్తాన్ నుండి అమెరికా దళాలను తగ్గించడంతో తన హోదాకు తగిన పనికాదు. చైనా హిమాలయ హిమప్రాంతం గుండా పాకిస్థాన్ మీదుగా సౌదీ అరేబియా వరకు కారిడార్‌ను నిర్మించడం చైనా తన చిరకాల వాంఛ అయిన అగ్రరాజ్య హోదాను పొందటానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని అమలు చేస్తుంది. ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా, దూర ప్రాచ్య దేశాలలో చైనా ప్రవేశించడం ఇండియా, జపాన్ దేశాలను అష్ట దిగ్బంధనం చేస్తూ ప్రతి దేశంలో సైనిక స్థావరాలను ఏర్పరచుకొంటుంటే అమెరికా మాత్రం మధ్య ఆసియా దేశాల నుండి తన సైనిక దళాలను ఉపసంహరించుకొని ఉగ్రవాద, మిలిటరీ శక్తుల ఎదుగుదలకు దారులను సుగమం చేస్తుంది. అందుకు అగ్రరాజ్యమైన సోవియట్ రష్యా ఉడతాభక్తిగా చైనాకు మద్దతు తెలుపుతుంది. ఆఫ్ఘనిస్తాన్ నుండి మిత్రపక్ష దళాలను తగ్గించడమంటే పరోక్షంగా పాకిస్థాన్ అనుమతితో నడుస్తున్న ఉగ్రవాదం ఎదుగుటకు వెసులుబాటు కల్పించడమే అవుతుంది. అమెరికా మిత్రపక్ష దేశాలైన ఐరోపా యూనియన్ దేశాలు ముఖ్యంగా బ్రిటన్ బ్రెగ్జిట్ ఒప్పందం నుండి బ్రిటన్ వైదొలగడంతో ఐరోపా దేశాలు మరోవైపు నుండి నూతన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇండియా చైనా సంబంధాలను కనుక గమనించినట్లయితే చైనా గత దశాబ్ద కాలం నుండి ప్రణాళికాబద్ధంగా తన విస్తరణ విధానానికి పాల్పడుతుంది. ఇండియా-చైనా సరిహద్దులలో ఇండియా మిత్ర దేశం అయిన నేపాల్-ఇండియా చైనా సరిహద్దు డోక్లామ్ ప్రాంతంలో కారిడార్‌ను నిర్మించడంతో సైన్యం రాకపోకలు సులువుగా జరుగుతున్నాయి. ముందు ముందు చైనా ఇండియాకు ఆటంకంగా తయారవుతుంది. ఇది ఇండియా సార్వభౌమాధికారానికి గొడ్డలిపెట్టు అయ్యే ప్రమాదం పొంచి ఉంది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇవేమీ పట్టకుండా దేశాలను సందర్శిస్తూ తమ హిందూ 'ఐడెంటిని' విస్తరించేందుకు ప్రయత్నిస్తోంది. భారత ప్రధాని మోడీ సుమారు 76 దేశాలు సందర్శించారు. రాష్ట్రపతి 18 దేశాలు, ఉపరాష్ట్రపతి 12 దేశాలు సందర్శించారు. దానివలన దేశ ప్రయోజనం ఏమీ చేకూరిందో తెలపాల్సిన అవసరం ఉంది. ప్రధాని మోడి చైనాతో మెతక వైఖరి అవలంబించటం వలన మన సరిహద్దుల్లో నిర్మాణాలు చేపడుతుంది. ఎందుకంటే గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడికి పశ్చిమ దేశాలు (అమెరికా, బ్రిటిన్) వీసాలు నిరాకరించాయి. దానితో ముఖ్యమంత్రి మోడి చైనాను సందర్శించి పెట్టుబడులు తెచ్చి గుజరాత్ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడ్డాడు. ఆ సమయంలో ఏర్పడిన సత్సంబంధాన్ని మోడి ప్రధాని అయిన తరువాత కూడా అదే మెతక వైఖరి అవలంబించడంతో చైనా నేపాల్‌ను అడ్డు పెట్టుకొని డోక్లాం ప్రాంతంలో రోడ్డు నిర్మాణాలను చేపడుతున్న సమయంలో భారతదేశం అభ్యంతరపెట్టడంతో కొంతవరకు మానుకొంది. ఇదే చైనా 1962లో ఇండియా మీద దండెత్తిన చౌ-ఎన్ లై ప్రభుత్వం నిర్మానుష్యంగా వున్న మంచు ప్రాంతం దాదాపు లక్ష కిలోమీటర్ల మేర ఆక్రమించుకొంది. అప్పటినుండి చైనా హిమాలయ కారిడార్ మీద కన్నేసింది. హిమ ప్రాంతంలో మనుషులు నివసించడానికి యోగ్యం కాకున్నా తన భూభాగం అని చెప్పుకోవటానికి వీలు కలుగుతుంది. మంగోలియా కూడా అటు రష్యా, ఇటు చైనాల పెత్తనం కిందనే ఉంది. ఇటుపాకిస్థాన్ పూర్తిగా చైనా ఆర్థిక, మిలిటరీ సహాయంతో వ్యవస్థలను నడుపుకొంటూ, ఉగ్రవాదులకు పాకిస్థాన్ ఐఎస్ఐ ద్వారా నిధులు అందించడం మధ్య ఆసియా దేశాలను చైనాకు అనుకూలంగా మలుస్తూ అమెరికాకు వ్యతిరేకంగా పనిచేస్తుంది. చైనా ఇండియా మీద చెక్ పెట్టించేందుకు పాకిస్థాన్‌ను వాడుకొంటుంది. అందువలననే మన సరిహద్దులు ఎన్‌డబ్ల్యుఎఫ్ఎ ప్రాంతం నుండి జమ్ము-కాశ్మీర్ వరకు చొరబాటులను, సరిహద్దు ఉల్లంఘటన చేయిస్తూ పాకిస్థాన్ చైనా నుండి అధిక ఆర్థిక లబ్ధిని పొందుతుంది. దీన్ని ఎదుర్కొనేందుకు ఇండియా అమెరికాను సంప్రదించగా పాకిస్థాన్‌కు మిలిటరీ ఎయిడ్‌ను 2.5 మిలియన్ డాలర్లను నిలిపివేసింది. దానితో పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. చైనా పాకిస్థాన్‌కు చేయూతనిస్తుంది. ఇపుడు ఏకైక అగ్రరాజ్యం అనాలోచితంగా ఆఫ్ఘనిస్తాన్ నుండి 14000 ఫోర్సును/సైన్యాన్ని ఉపసంహరించుకుంది. దానితో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్ ఉగ్రవాదులు ప్రవేశించి మారణకాండను సృష్టిస్తూ ఆఫ్ఘనిస్తాన్ ఆధీనంలోకి తెచ్చుకొనేందుకు ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా అమెరికా మిత్రపక్ష దళాలను సౌదీ అరేబియా నుండి కూడా ఉపసంహరించుకొంది. ఇదే అదనుగా తీసుకొని చైనా తన ఆధిపత్యాన్ని మధ్య ఆసియా దేశాలలో విస్తరించుకొనేందుకు సువర్ణావకాశం లభించింది. ఇప్పుడు చైనా ఆర్థిక, వాణిజ్య కారిడార్‌ను ఉపయోగంలోకి తెచ్చుకొనేందుకు అప్పర్ హిమాలయాల కారిడార్ నిర్మాణం వేగవంతం చేయడం వలన భారతదేశం హిమాలయ సరిహద్దుల నుండి సమస్యలను ఎదుర్కొంటాం. ఆ కారిడార్ మధ్య ఆసియా దేశాలు ఇరాన్, ఇరాక్, కువైట్, యుఎఇ, సౌదీ అరేబియాలలోని చమురు కంపెనీల మీద చైనా పెత్తనాన్ని నెలకొల్పేందుకు పాకిస్థాన్ లింక్‌ను వాడుకొంటుంది. మన ఎగుమతులు, దిగుమతులకు ఆటంకాలను సృష్టిస్తుంది చైనా. ఇండియా నుండి మధ్య ఆసియా దేశాలతో వ్యాపారంలో కోట్ల డార్లతో లావాదేవీలున్నాయి. అంతేగాక ఆయిల్‌ను ఇండియాకు దిగుమతి చేసుకొంటున్నాం. మధ్య ఆసియా దేశాలతో ఇండియాకు కమోడిటీ(వస్తువులు) ఇచ్చి చమురును దిగుమతి చేసుకొంటున్నాం. చైనా పెత్తనం కిందకు ఆదేశాలు వస్తే ఇండియా అన్ని రకాలుగా నష్టపోతుంది. ఇప్పటికే చైనా చేతివస్తువులు చైనా బజారుల పేరుతో ఇండియా వ్యాపారానికి నష్టం కలిగిస్తుంది. ఇక అది మరింత పెరుగుతుంది. ఈ చైనా-మధ్య ఆసియా కారిడార్ నిర్మాణం పూర్తి అయితే చైనా పెత్తనం ఇండియా మీద పెరుగుతుంది. కనుక కేంద్ర ప్రభుత్వం చైనాకు తన అయిష్టతను, వ్యతిరేకతను తెలియచేయాలి. దౌత్యపరమైన సంబంధాలతో చైనా, మధ్య ఆసియా లింక్ కారిడార్ ఆపేందుకు ప్రయత్నించాలి. అందుకు మధ్య ఆసియా దేశాలతో సంప్రదించి, ఇండియా పొరుగు దేశాలతో చర్చించి ఆసియా దేశాల పరంగా చైనాపై కారిడార్ నిర్మాణం నిలిపేందుకు వత్తిడులు తీసుకురావాలి. ఈ ఆసియా దేశాలు రష్యాతో సహా, ముస్లిం దేశాల మద్దతును కూడగట్టుకొని చైనా నిర్మాణాలను హిమాలయ ప్రాంతం ఆపగలిగితే ఇండియా సార్వభౌమాధికారినికి రాబోయే ముప్పును ఎదుర్కొనవచ్చు. భారత్‌కు అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పునఃనిర్మాణపు పనులు అప్పగించింది. ఈ నేపథ్యంలో అమెరికా సైన్యాన్ని ఆఫ్ఘనిస్తాన్ నుండి ఉపసంహరించుకొనడంతో తాలిబన్, ఆల్‌ఖాయిదా, ఉగ్రవాదుల దాడులు పెరుగుతాయి. కనుక ఇండియా అమెరికాతో సంప్రదించి రాబోయే వివాదాన్ని, ముప్పును దైత్యపరంగాను ఎదుర్కోవటానికి విదేశాంగ శాఖ ప్రయత్నం చేయాలి. ఇప్పుడు చర్యలు ఇండియా తీసుకొనకపోతే రాబోయే రోజుల్లో ఇండో-ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో భీకర పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంటుంది. ఇండియా త్వరగా మేల్కొని తన స్థితిని మధ్య ఆసియా దేశాలతో పంచుకోవాలి. లేదంటే దాదాపు పది లక్షల మంది ఎన్ఆర్ఐలు ఉద్యోగాలు కోల్పోవలసిన స్థితి ఏర్పడవచ్చు. రక్షణ స్థితులు లేకుండా మధ్య ఆసియాలో భారతీయులు ఉద్యోగులకు ముప్పు కలుగకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆఫ్ఘనిస్తాన్ ఇండియా కంపెనీల ఉద్యోగులు వేల సంఖ్యలో ఉన్నారు. ఉగ్రవాదులు వారిని టార్గెట్ చేయకుండా భారత ప్రభుత్వం భద్రతా చర్యలు చేపట్టి ఆయా ప్రభుత్వాలతో చర్చలు, సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు. భారత విదేశాంగ శాఖ నిర్ద్వంద వైఖరిని అవలంబించి చైనా మధ్య ఆసియా వాక్ రోడ్ కారిడార్ నిర్మాణాన్ని గట్టిగా వ్యతిరేకించి ఇండియా ప్రయోజనాలను కాపాడుకోవాలి. ఇంతవరకు ఇండియా విదేశాంగ నీతిపై రాజకీయ పార్టీలలో ఏ విభేదాలు లేవు. కనుక దేశీయంగా చర్చించి మద్దతును కూడాగట్టాలి. అంతర్జాతీయంగా ఐక్యరాజ్యసమితి మద్దతును, సార్క్ దేశాల అనుమతిని కూడగట్టుకొని చైనా విస్తరణ కాంక్షను అరికట్టేందుకు భారత ప్రభుత్వం కృషి చేయాలి. ఈ అంశాన్ని భద్రతా మండలిలో చర్చించి చైనా విస్తరణ విధానం మీద చెక్ పెట్టి ఇండియా ప్రయోజనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ●



సరైన అవగాహన అవసరమే

ఇటీవల వాట్సాప్ ద్వారా దంపతులు విడాకులు తీసుకున్నారు. భార్య అమెరికాలో ఉంటుంది. భర్త నాగపూర్‌లో ఉంటున్నారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో కనీసం కలిసి, తమ సమస్యను పరిష్కరించుకునేందుకు తగిన సమయాన్ని కేటాయించుకునేందుకు కూడా ఇష్టపడలేదు. వాట్సాప్ వీడియో ద్వారా విడాకులు పొందారు. ఎంత విచారకరమైన సంఘటన ఇది! భార్యాభర్తలు కలిసి జీవిస్తున్నప్పుడు సమస్యలు వస్తుంటాయి. కొన్ని పెద్దవి ఉంటాయి, కొన్ని చిన్నవి ఉంటాయి. వాటిని పరిష్కరించుకునేందుకు ప్రయత్నించాలి. అప్పుడే వివాహబంధం నిలుస్తుంది.

◆ భార్యాభర్తలన్నాక అభిప్రాయభేదాలు రాకుండా ఉండవు. ఆ కారణంగా ఎప్పుడైనా చిన్న వాదన జరిగిందనుకోండి. ఆ చిరాకుతో ఆమెను వదలి మీరు బయటకు వెళ్లిపోకండి. సాయంత్రం సరదాగా బయటకు తీసుకెళ్లి మంచి డిన్నర్ ఇప్పించి ప్రేమతో మాట్లాడితే అలకమాయమవుతుంది.

◆ మీ గత జీవితం గురించి ఆమెతో అన్నీ నిజాలే చెప్పండి. లేదా ఏమీ చెప్పకుండా ఊరుకోండి. అంతేకాని అబద్ధాలు అస్సలు వద్దు. ఒకవేళ అదిగాని బయటపడిందో మీ సంసార నౌక బీటలు వారడం ఖాయం. ఒక్క చిన్న అబద్ధం ఆడి ఆ తరువాత మీరెంత నిజాయితీగా ఉన్నా లాభం ఉండదు. మిమ్మల్ని ఏ విషయంలోనూ ఆమె పూర్తిగా విశ్వసించదు.

◆ ఆమె చేస్తున్న పనిని మెచ్చుకోండి. ఉదాహరణకి ఆరోజు ఆమె ఇల్లు సర్దే కార్యక్రమం పెట్టుకుందనుకోండి. వీలైతే సాయం చేయండి. లేదంటే 'ఎంత బాగా సర్దావు' అని చిన్న కాంప్లిమెంట్ ఇవ్వండి. ఆమె ఉద్యోగస్థురాలైతే ఆమె పనిని మనస్ఫూర్తిగా గౌరవించండి.

◆ పెళ్లయింది కదాని ఎప్పుడూ ఆమెను అంటిపెట్టుకుని తిరగవద్దు. తన పుట్టింటివాళ్లతో, స్నేహితులతో ఆనందంగా గడిపే అవకాశం ఇవ్వండి. లేదంటే ఆమె ఆనందాన్నంతటినీ మీరే హరించేశారన్న భావన కలగొచ్చు. అలాగే మీకోసం మీరూ కొంత సమయం కేటాయించుకోండి. లేదంటే మీకంటూ స్నేహితులు లేకుండా అయిపోతారు. మరో ప్రమాదం కూడా ఉంది. కొత్త మోజులో బాగా తిరిగి తరువాత మీ వృత్తి వ్యాపారాల్లో బిజీగా ఉంటే పెళ్లయిన మొదట్లో ఉన్నట్లు ఇప్పుడు ఉండటం లేదని అమ్మాయిలు తెగ బాధపడిపోయే అవకాశాలే ఎక్కువ.

◆ ఆమెకు వేరే అమ్మాయిల్ని చూపించి ఆమె ఎంత బాగుందో ఎంత బాగా డ్రెస్ చేసుకుంటుందో, ఎంత చక్కగా మాట్లాడుతుందో, అంటూ పొగడ్తల కార్యక్రమాన్ని చేపట్టకండి. మరొకరితో తనను పోల్చి చూడడం ఏ మహిళా సహించదు. అలా చేస్తే అది కచ్చితంగా మీ వైవాహిక జీవితానికి మైనస్సే అవుతుంది.

మీ భార్యకి మీమీద లేనిపోని అనుమానాలు కలిగించినవారవుతారు.

◆ బంధుమిత్రుల ముందు మీ అర్ధాంగిని విమర్శించే సాహసం చేయకండి. అలా కానీ చేశారా, మీ కొత్త కాపురం లోని ఆనందానికి అడ్డుకట్ట పడినట్లే. ఈ కాలం అమ్మాయిలు ఈ విషయంలో అస్సలు రాజీపడరు. జాగ్రత్త. ఏవి ఉన్నా మీరిద్దరే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలి.

◆ కెరీర్, డబ్బు, పుట్టింటి ఇబ్బందులు, ఇలా దేనిగురించో తీరని ఆవేదనలో ఉండి ఆమె మీతో బాధను పంచుకుంటుం దనుకోండి. దాన్ని మీరు తేలికగా కొట్టిపారేయడమో, ఉచిత సలహాలివ్వడమో చేయకుండా ఆమె చెప్పేదాన్ని శ్రద్ధగా వినండి. ఆ సమయంలో సలహాలివ్వడం కన్నా సహనంతో వినడమే ఆమెకు ఎంతో ఊరటనిస్తుంది. అలాగే, కొన్ని సందర్భాల్లో ఏదో ముఖ్యమైన విషయం గురించి ఆమె చెబుతూనే ఉంటుంది. మీరు మాత్రం అదేమీ చెవికెక్కించుకోకుండా టీవి చూస్తూనో, పేపరు చదువుకుంటూనే ఉంటే అవతలి వాళ్లకి అరికాలిమంట నెత్తికెక్కుతుంది. మరోసారి అలాంటి విషయాలు మీతో మాట్లాడరు. వేరే వాళ్లతో చెబుతారు. అప్పుడు ఫీల్ అయినా లాభం ఉండదు.

◆ మీ పార్టనర్‌తో ఎవరైనా నవ్వుతూ మాట్లాడినా ఆప్యాయంగా ఉన్నా చూసి భరించలేకపోతుంటే దాన్ని అసూయ అంటారు. ఇలా కట్టడి చేయడం ఎంత మాత్రం మంచిది కాదు. భార్య ఆనందంగా ఉండాలనుకోవాలి కానీ ఆమె ఆనందం మీకు మాత్రమే పరిమితం కావాలనుకుంటే అవతలి వ్యక్తులు జైల్లో బంధించినట్లుగా ఫీలయ్యే ప్రమాదం ఉంది. ఒకరి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకి మరొకరు సంకెళ్లు వేయాలనుకుంటే త్వరలోనే ఇద్దరూ చెరోదారి కాక తప్పదు.

◆ ప్రపంచం మారింది. ఇంటిపనిలో ఒకరికొకరు సాయం చేసుకోవాలి. లాండ్రీకి బట్టలు ఇద్దరివీ కలిపి ఇవ్వండి. ఆమె టిఫెన్ చేస్తుంటే మీరు కాఫీ కలపండి. భోజనాలయ్యాక ఆమె వంటగది సర్దుకుంటుంటే మీరెళ్లి మంచమెక్కకుండా అలసిపోయి నట్లున్నావు, గిన్నెలు నేను సర్దుతాను కాని నువ్వెళ్లి కాస్త ఫ్రెష్ అవు అని చెప్పండి. అపుడు ఆమె కళ్లలో కనిపించే ఆనందాన్ని గుండె లోతుల్లో భద్రంగా దాచుకోండి.

◆ మీది ఉమ్మడి కుటుంబమే అయితే మీ కుటుంబ వాతావరణం పూర్తిగా అలవాటయ్యే వరకూ ఆమెకు అన్ని పనుల్లోనూ అండగా ఉండండి. ఆమె అభిప్రాయాల్ని మన్నించండి. ఇంట్లో అందరూ ఉన్నారులే అని ఆమెను వదిలి మీరు బయట షికార్లు కొట్టకండి. మీ ఇద్దరూ ఏకాంతంగా గడపడానికి కొంత సమయాన్ని కేటాయించుకోండి. ఇది మీ బంధాన్ని దృఢతరం చేస్తుంది.

◆ పెళ్లయిన కొత్తలోనే ఉద్యోగరీత్యా వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే సాధ్యమైనంతవరకూ ఆమెను తీసుకెళ్లే ప్రయత్నం చేయండి. వీలుకాని పక్షంలో రోజుకు రెండుసార్లయినా ఫోన్ చేయండి. రోజుకో ఉత్తరమైనా రాయండి. ఫోన్ చేస్తున్నా కదా అని రాయడం మానకండి. మీ చిలిపి కోరికలూ, ప్రేమ కబుర్లూ మళ్లీమళ్లీ చదువుకుని మురిసిపోవాలంటే ఉత్తరమే మార్గం.

◆ అప్పుడప్పుడూ అయినా మీ ప్రేమను మాటలతో వ్యక్తపరచడం మానకండి. 'చాలా అందంగా ఉన్నావు, నువ్వు నాకు దొరకడం నా అదృష్టం అంటూ నాటకఫక్కీలో డైలాగులు చెప్పకపోయినా మంచి చీరో, డ్రెస్సో వేసుకున్నప్పుడు ఇది నీకు బాగుంది అని చిన్న కాంప్లిమెంట్ ఇవ్వండి చాలు. పొగడ్తనే కాదు మిమ్మల్నీ జీవితాంతం దాచుకుంటుంది గుండెలోతుల్లో పదిలంగా. ❐





ఆంక్షలు లేని ఆహారం

గర్భిణిగా ఉండగా కోరిన ఆహారాన్ని తినే అవకాశం ఉంటుంది. కానీ ప్రసవం అయిన తర్వాత ఒక్కసారిగా ఆహారంపై ఆంక్షలు మొదలవుతాయి. అది తినొద్దు, ఇది తినొద్దని తెలిసినవారు తలా ఒక సలహా చెబుతారు. అంతవరకు మనకు అనుమానం లేకపోయినా, ప్రమాదం ఏమి జరగకపోయినా వాళ్లు చెప్పగానే అలా జరుగుతుందేమోనన్న అనుమానం మనసులో మొదలవుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బాలింతలకి ఈ పరిస్థితి ఎదురవుతుంది. కారణం తీసుకునే ఆహారంపై వారికి ఉండే అపనమ్మకాలే. అవేమిటో చూద్దాం.

పాలిచ్చే తల్లులు పెరుగు, నారింజ, నిమ్మ వంటి పండ్ల రసాలు తీసుకోవడం వల్ల బిడ్డకు జలుబు చేస్తుందని చాలా మందిలో నమ్మకం. ఇందులో ఏమాత్రం వాస్తవం లేదు. బిడ్డ కొత్త వాతావరణానికి అలవాటు పడే క్రమంలో జలుబు రావడానికి ఆస్కారం ఉంది. వాస్తవానికి పండ్లు, పండ్లరసాలు తీసుకోవడం వల్ల తల్లిపాలలో విటమిన్'సి' స్థాయిలో తగినంతగా ఉంటాయి. ఫలితంగా బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.

రాజ్‌మా శనగపప్పు మొలకలు వంటి వాటిని పాలిచ్చే తల్లులు తినడం వల్ల బిడ్డకు కడుపునొప్పి వస్తుందని చాలా మంది అను కొంటారు. అందువల్లే వీటితో చేసిన పదార్థాలని బాలింతలకి దూరంగా ఉంచుతారు. ఈ నమ్మకంలో ఏ మాత్రం వాస్తవం లేదు. బాలింతలకి చక్కని పోషకాహారం అంటే ఈ రకం తృణధాన్యాలతో చేసిన పదార్థాలే. వీటిల్లో మాంసకృత్తులు, జింక్, ఇనుము పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల బిడ్డకు కడుపునొప్పి, ఉబ్బరం వస్తాయనడం సరికాదు. కాబట్టి నిస్సందేహంగా పప్పుధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవచ్చు. అలాగే బాలింతలు చల్లని నీటిని తాకకూడదని, వేడివేడి నీటిని తాగిస్తారు. ఇక్కడ వేడినీళ్లు, చన్నీళ్లు అని కాదు. ఆ నీరు పరిశుభ్రంగా ఉందా లేదా అన్నదే ముఖ్యం. నీటిని కాచి వడకట్టి చల్లార్చి తాగినా ఏం కాదు. వేడినీటినే తాగాలనేది ఒక అపనమ్మకం మాత్రమే. అలాగే నీటిని అతిగా తాగడం వల్ల పాలు పలుచన అవుతాయని, అతిగా తాగొద్దని పెద్దలు సలహాలు ఇస్తుంటారు. ఇందులో కూడా నిజం లేదు. ఆపైన నీరు మూత్రం రూపంలో బయటకు పోతుంది. అంతేకానీ తల్లి నీటిని తాగడం వల్ల బిడ్డకు అందే పాలపై ఎటువంటి ప్రభావం ఉండదు. పూర్వపు రోజుల్లో అమ్మాయిలకి చాలా చిన్నవయసులో పెళ్లిళ్లు అయ్యేవి. ఆ వయసులోనే వారు పిల్లలకు జన్మనిచ్చేవారు. ఫలితంగా తీవ్రమైన పోషకాహార లేమి. ఆ సమయంలో నెయ్యిని ఆహారంలో చేర్చడం వల్ల కొంత వరకు శరీరానికి మేలు జరిగేది. ❐



అతితిండి డిప్రెషన్‌కు దారి

టీ, కాఫీ, వేపుడు పదార్థాలు, మసాలా పదార్థాలు, స్వీట్లు, చాలా చల్లని లేదా చాలా వేడిపదార్థాలు తిన్నపుడు ఇవి మెదడును డిప్రెషన్ ప్రభావానికి గురిచేసి మెదడు సమతౌల్యాన్ని దెబ్బతీస్తాయి. ఆహారాన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం, సమయం సందర్భం లేకుండా ఆహారాన్ని తీసుకోవడం కూడా మానసిక, శరీరక ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయట.

మంచి ఆరోగ్యం మీ సొంతం కావాలంటే ఎక్కువ మోతాదులో ఒకేసారి ఆహారాన్ని తీసుకోకుండా, ఎక్కువసార్లు తక్కువ మోతాదుల్లో, కచ్చితమైన వేళలు పాటిస్తూ ఆహారాన్ని తీసుకోవాలి.

పొట్టనిండుగా ఆహారం తీసుకోకుండా కాస్త ఖాళీగా ఉండేలా చూసుకోవాలి. అపుడపుడూ ఉపవాసాలు ఉండడం మీ మెదడు చురుకుగా పనిచేయడానికి, శరీరం లోపలి వ్యవస్థలు సక్రమంగా పనిచేయడానికి తోడ్పడుతుంది.

వీటితో పాటు ఎక్కువ మోతాదులో నీళ్లు తాగండి. తాజా కూరగాయలు, పళ్లు తీసుకోవడం మీ లోపలి వ్యవస్థలను సక్రమంగా పనిచేసేలా చేస్తాయి. తినేటపుడు కూడా మనసు ప్రశాంతంగా ఉండాలి. తక్కువ తినడం వల్ల ఆరోగ్యంతోపాటు చురుగ్గా ఉంటారు. రోజంతా ఉల్లాసంగా గడుపుతారు. కాబట్టి అతిగి తింటూ, కృంగుబాటుకు గురికాకుండా తగిన మోతాదులో తింటు, ఆరోగ్యాన్ని కాపాడుకోండి.. ❐

బొప్పాయి కూటు

కావలసినవి: పచ్చిబొప్పాయి-1
చింతపండు-నిమ్మకాయంత
చిన్న ఉల్లిపాయలు-2, ఉప్పు-తగినంత
ఎండుమిరపకాయలు-4, కొబ్బరికోరు-రెండు టేబుల్‌స్పూన్లు
వేయించిన శనగపప్పు-25గ్రా.
మినపప్పు-ఒక టేబుల్ స్పూన్, ధనియాలు-ఒక టేబుల్ స్పూన్
జీలకర్ర-అర టీస్పూన్, పసుపు-అర టీ స్పూన్

తయారుచేసే విధానం

బొప్పాయి కాయపై చర్మం చెక్కి కాయను చిన్న ముక్కలుగా కోసుకోండి. చింతపండులో ఒక కప్పు వేడినీరు పోసి ఐదు నిమిషాలు నానబెట్టి పిండిరసం తీసుకోండి.

ఖాళీ పెనంమీద ధనియాలు, మినపప్పు, జీలకర్ర, ఎండు మిర్చి వేయించి కొబ్బరికోరు, ఉల్లిపాయ, వేరుశనగ పప్పులతో కలిపి మెత్తగా, ముద్దగా నూరుకోండి. బొప్పాయి ముక్కలలో చింతపండు రసం పోసి ఉడికించండి. సగం ఉడికిన తరువాత మిగిలిన దిను సులన్నీ కలపండి.

ముక్కలు చక్కగా మెత్త బడేంత వరకు ఉడికించి, దించి, కొత్తిమీర ఆకులను చల్లి వడ్డించండి. చపాతీలు లేదా ఐస్‌తో ఇది బాగుంటుంది. ❐



సింథటిక్ డైమండ్స్ నగలు

వజ్రం దాని ధగధగలూ మిలమిలలూ దేనికి సాటి రావు. ఎంత దూరంలో ఉన్నా ఆ మెరుపులు కళ్ళను అటువైపు తిప్పేసుకుంటాయి. కాబట్టే, వజ్రాలతో చేసిన చిన్న నగైనా పెట్టుకోవాలని కలలు కంటుంటారు భామలు. ఒక ఉంగరమైనా వేలికి తొడగాలనుకుంటారు మగమహారాజులు. కాకాపోతే సమస్యంతా ధర విషయంలోనే. కంది గింజంత చిన్న వజ్రం ఉన్న ఉంగరాన్ని కోనాలం టేనే లక్షలు ఖర్చు పెట్టాలి. ఈ కారణంతోనే ఇన్ని రోజులు వజ్రపు నగలంటే కేరాఫ్ అడ్రెస్ కోటీశ్వరులే అన్నట్టుగా ఉండేది. కానీ ఇది స్మార్ట్ యుగం. 'సాధ్యం కానిది ఏదీ లేదు' అన్నది దీని ట్యాగ్ లైన్. అలాంటిది ఈ తరం శాస్త్రవేత్తలకు వజ్రాలు తయారుచేయడం ఓ లెక్కా. అనుకున్నట్లే కార్బన్ అణువులను ప్రయోగశాలలో ఎక్కువ పీడనం, అధిక ఉష్ణోగ్రతలకు గురిచేయడం ద్వారా కృత్రిమ వజ్రాలను సృష్టించేశారు. ల్యాబ్ డైమండ్స్ లేదా సింథటిక్ డైమండ్స్‌గా పిలిచే ఈ రాళ్ల పారదర్శకతా మెరుపూ అందం వాటిలో ఉండే మూలకాలు అన్నీ అచ్చం సహజమైన వజ్రాల్లానే ఉంటాయి. ఆశ్చర్యం ఏంటంటే.. వీటి ధర మాత్రం మామూలు వాటికన్నా 40-80 శాతం వరకు తక్కువ ఉంటుంది. అంటే సహజమైన చిన్న వజ్రం లక్ష రూపాయలుంటే అంతే పరిమాణం గల కృత్రిమ వజ్రం రూ. 20-60 వేల రూపాయల్లో వస్తుందనమాట. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు కృత్రిమ వజ్రాలు ఎంత తక్కువ ధరకు దొరుకుతున్నాయో. సహజమైన వజ్రాల్లో రాయి సైజు పెరిగే కొద్దీ రేటు లక్షల నుంచి కోట్ల రూపాయలకు చేరిపోతుంటుంది. ఇక, వీటిలో రంగులున్న వజ్రాల రేటైతే మరీ ఎక్కువ. అందుకే, ఇన్నాళ్లూ ఇవి సామాన్యులకు అందని ద్రాక్షగా మిగిలిపోయాయి. కానీ సి ంథటిక్ వజ్రాలను బంగారు నగలను కొన్నట్లు కొనేసుకోవచ్చు. పైగా బోలెడన్నీ రంగుల్లో, రూపాల్లో దొరుకుతున్నాయి. వజ్రాల వ్యాపారంలో అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందిన 'డీ బీర్స్' సంస్థతో పాటూ మరికొన్ని సంస్థలు ఇప్పటికే ఈ సింథటిక్ డైమండ్స్ తయారు చేయడం, వాటితో నగలను రూపొందించి అమ్మడం మొదలుపెట్టాయి. 2020 నాటికి ఈ ల్యాబ్ డైమండ్స్ అమ్మకాలు ఏడువేల కోట్ల రూపాయలకు చేరుతాయని మార్కెట్ విశ్లేషకుల అంచనా. అది సంగతి.. ఇప్పుడు వజ్రాల్ని ఎవరైనా కొనుక్కోవచ్చు, వేసుకోవచ్చు. ❐







కానుక


◆ జ్వరం తగ్గి పథ్యం తీసుకునే వారికి వసని ఏదోక విధంగా తినేటట్టు చేస్తే ఆకలి పుట్టి, బలం కలిగి మనిషి త్వరగా కోలుకుంటారు. ◆ ఎండిన మందారపువ్వుల్ని కొబ్బరినూనెలో వేసి, ఆ నూనెను తలకు రాసుకుంటుంటే తలనొప్పి తగ్గడమే కాదు జుట్టు బాగా పెరుగుతుంది.

భయాలను పోగొట్టే ప్రార్థన

అంతర్వాణి

'ఆ దేశములో నేను మీకు క్షేమము కలుగజేసెదను. మీరు పండుకొనునప్పుడు ఎవడును మిమ్మును భయపెట్టడు, ఆ దేశములో దుష్టమృగములు లేకుండ చ సెదను, మీ దేశములోనికి ఖడ్గమురాదు' (లేవీ 26:6,7). భయాలు మనల్ని వెంటాడుతున్నపుడు ఇలాంటి వాక్యం మనకు ఎంతో ధైర్యాన్నిస్తాయి. నిజమే మనల్ని అనేక భయాలు వెంటాడుతుంటాయి. శత్రువుల నుంచి, అపవాది నుంచి, కుటుంబ సభ్యుల నుంచి, బయటివారి నుంచి ఇలా ఎవరి ద్వారానైనా భయాలు వస్తుంటాయి. ప్రత్యేకంగా దేవుడిని వెంబడించేవారికి ఆపదలు, ప్రమాదాలు మరెక్కువగా ఉంటాయి. దేవుడు మనకు సాయం చేస్తాడనే భరోసా ఉన్నప్పటికీ పరిస్థితులను బట్టి భయం అనేది మనసులో వెంటాడుతూనే ఉంటుంది. ఇలాంటప్పుడు మనం ఏం చేయాలి? జెస్ట్ ప్రెయర్..అవును ప్రార్థన చేస్తే చాలు. దేవుడే మనపక్షాన పోరాడి, విజయాన్నిస్తాడు. యెహోషాపాతు మీదికి మోయాబీయులు, అమ్మోనీయులు, మెయోనీయులలో కొందరు దండెత్తి వస్తున్నారు. ఈ సమాచారం యెహోషాపాతుకు తెలుస్తుంది. 'యెహోషాపాతు భయపడి యెహోవాయొద్ద విచారించుటకు మనస్సు నిలుపుకొని, యూదాయంతట ఉపవాసదినము ఆచరింపవలెనని చాటింపగా' (2 దిన 20: 1-3), 'మా దేవా, నీవు వారికి తీర్పుతీర్చవా? మా మీదికి వచ్చు ఈ గొప్ప సైన్యముతో యుద్ధము చేయుటకు మాకు శక్తి చాలదు, ఏమి చేయుటకును మాకు తోచదు, నీవే మాకు దిక్కు అని ప్రార్థన చేసెను' (2 దిన 20:12). ఒక రాజు దేవుడి సన్నిధిలో ఇంతగా తగ్గించుకుని ప్రార్థన చేసాడు. దీంతో దేవుడే వీరి పక్షాన యుద్ధం చేసి, విజయాన్ని ఇచ్చాడు. యెహోషాపాతు తన సైన్యాన్ని నమ్ముకోలేదు. తన బలంపై కూడా ఆధారపడలేదు. దేవుడి బలం, శక్తిపై విశ్వాసం ఉంచాడు. పూర్వం ఇశ్రాయేలీయులకు దేవుడు చేసిన విషయాలను తెలుసుకున్నాడు. ఆనాడు ఉన్నదేవుడు నేడు కూడా ఒకేరీతిగా ఉన్నాడనే విశ్వాసం యెహోషాపాతుకు ఉంది. అదే విశ్వాసంతో ఉపవాసంతో దేవుడి సన్నిధిలో ప్రార్థన చేసాడు. తద్వారా విజయాన్ని పొందాడు. మనం కూడా ఎలాంటి భయాలు, పోరాటాలు ఎదురౌతున్నా దేవుడి సన్నిధిలో ప్రార్థన చేస్తే చాలు, ఆయనే మన పక్షాన పోరాడి, విజయాన్ని ఇస్తాడు. కాబట్టి భయాలు మనల్ని వెంటాడుతున్నప్పుడు మనం దేవుడివైపు తిరిగి, ఆయన చిత్తానుసారంగా జీవిస్తూ, ఆయనపై విశ్వాసంతో, ప్రార్థన అనే ఆయుధంతో ముందుకు సాగిపోదాం. దేవుడు అట్టి కృపను అనుగ్రహించునుగాక..

- పి.వాణీపుష్ప



గురువులు దేవుళ్లతో సమానం





లెజండరీ సింగర్ కెజె ఏసుదాస్ చాలా కాలం తర్వాత హైదరాబాద్‌లో లైవ్ కాన్సర్ట్ చేస్తున్న విషయం తెలిసిందే.. జనవరి 20న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఈ కాన్సర్ట్ జరగనుంది.. ఈ సంగీత విభావరిలో ఏసుదాస్‌తోపాటు విజయ్ ఏసుదాస్, కల్పన కూడ పాల్గొంటారు.. ఈసందర్భంగా శనివారం ఏసుదాస్, ఆయన తనయుడు విజయ్ ఏసుదాస్ మీడియాతో మాట్లాడారు.. ఏసుదాస్ మాట్లాడుతూ, తాను అక్షరాల విషయంలో చాలా ఫర్ఫెక్ట్ గా ఉండాలనుకుంటానని తెలిపారు. ఇది తన తల్లినుంచి నేర్చుకున్నానని తెలిపారు.. తాను క్రిస్టియన్ కుటుంబంలో పుట్టినప్పటికీ సంస్కృతంలోని అక్షరాలనునేర్చుకోమని ఆమె చెప్పారన్నారు. అది ఆమె నాకు అందించిన ఆశీర్వాదం అన్నారు. మరో ఆశీర్వాదం ఏంటంటే.. నేను ఐదేళ్ల వయసులో ఉన్నపుడు చదువు గురించి ఎలాంటి బెంగా పెట్టుకోవద్దు.. నార్మల్‌గా చదవుకుంటే చాలు.. కానీ కర్ణాటిక్ క్లాసికల్ మ్యూజిక్‌ను ప్రాపర్‌గా నేర్చుకోమని చెప్పారన్నారు. మ్యూజిక్, ఆర్ట్స్ లాంటివి ఏమీ వద్దు.. స్కూల్‌కి వెళ్లిచదువుకోమని చెప్పి ఆరోజుల్లో నన్నుసంగీతం నేర్చుకోమని ప్రోత్సహించారన్నారు.. తనకు బ్రదర్స్, సిస్టర్ ఉన్నారని వాళ్లు కూడ బాగా పాడేవారన్నారు. గురువు లేకుండా ఎవరూ గొప్పవారు కాలేరని చెబుతూ, మన్నలి తీర్చిదిద్దిన గురువులు అంతాదేవుళ్లతో సమానం అన్నారు.. అది నా నమ్మకం అన్నారు. తాను ఇప్పటి వరకు ఏం సాధించినా అదంతా తన తల్లిదండ్రులు, గురువుల వల్లేసాధ్యమైం దన్నారు. అలాగే తనపాటలు వినేవారు, సంగీత ప్రియుల ప్రార్థనల వల్లే నేను ఈస్థాయికి వచాచనని అనానరు. అంతకుమించి మరేం లేద న్నారు.. తాను దాదాపు10 సంవత్సరాల తర్వాత హైదరాబద్‌లో లైవ్ మ్యూజిక్ చేస్తున్నానని, మధ్యలో కొన్ని క్లాసికల్ కాన్సర్ట్‌స చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.. ఈ కాన్సర్ట్‌లో ప్రధానంగా తెలుగు పాటలు పాడతామని, అలాగే కొన్ని తమిళ్, హిందీ , మలయాళం, పాటలు ఉంటాయన్నారు.. తాను త్రివేండ్రం లో విద్వాన్ కోర్సు చేశానని, ఆ సమయంలో తన తండ్రి అస్వస్థతకు లోనుకావటం, ఆర్థికంగా సరైన స్థితిలో లేకపోవటంవల్ల ఆ కోర్సును పూర్తిచేయకుండానే వచ్చేయటం జరిగిందన్నారు. అందుకే తాను సంగీతంలో విద్వాన్‌ని కాదని, విద్యార్థిని మాత్రమే అన్నారు. ప్రతిరోజు కర్నాటిక్ సంగీతం నేర్చుకుంటూనే ఉంటానని, అంతకుముందు నేను చేసిన పొరపాట్లను ఎప్పటికపుడు సరిదిద్దుకుంటానన్నారు.. విద్యార్థులెవరైనా ఇది గుర్తించుకోవాలని తెలిపారు. .ముందు రోజు చేసిన తప్పుల్ని తెలుసుకుని వాటిని సరిదిద్దుకోగలిగితే ముందుముందు ఎంతోసాధించ వచ్చని అన్నారు.. ఇది సంగీతానికి మాత్రమే కాదని, ఏ రంగానికైనా వర్తిస్తుంద న్నారు.. ఇపుడొస్తున్న సింగర్స్ చాలా మంది చాలా బాగా పాడుతున్నారని తెలిపారు. ఇపుడు సౌకర్యాలు బాగాపెరిగాయని, ఆ రోజుల్లో తాను,సుశీల, డ్యూయట్ పాడితే ఒకే మైక్‌లో ఒకరి తర్వాత ఒకరం పాడేవాళ్లమని కానీ, ఇపుడలా కాదు., డిఫరెంట్ ట్రాక్స్ వచ్చేసాయన్నారు.. ఆరోజుల్లో సింగర్స్ మధ్య సాన్నిహిత్యం ఉండేదన్నారు.. విజయ్ ఏసుదాస్ మాట్లాడుతూ, మొదట్లో నేను నాన్నగారి అడుగుజాడల్లోనే వెళ్లానని తెలిపారు. ఆ తర్వాత నేను రియలైజ్ అయ్యానని, ఎందుకంటే ఆయన వేసుకున్న ఫుట్‌స్టెప్స్ అందుకే నా సొంతదారిలోనే వెళ్లాలని డిసైడ్ అయ్యాయని తెలిపారు. కొన్ని విషయాల్లో ఆయన గైడెన్స్ తీసుకుంటానని తెలిపారు..నాన్నగారి టైంలో ఇళయరాజా గారితో కలిసి చాలా సినిమాలకు పనిచేశారని, ఇద్దరూ ఫ్రెండ్స్‌లా, బ్రదర్స్‌లా ఉండేవారని తెలిపారు. తాను రెండుసినిమాల్లో నటించానని, అయితేనేను నటుడ్ని కాదని అన్నారు. కెమెరా ముందు ఉండటం, యాక్ట్ చేయటం నేను చాలా ఎంజాయ్ చేశానని తెలిపారు. ఇపుడు బయోపిక్‌లు చాలా వస్తున్నాయని, అలాగే నాన్నగారి బయోపిక్ చేసే ఆలోచన ఉందాఅని అడుగుతున్నారని, అయితేనాకు అలాంటిప్లాన్స్ ఏమీ లేవని తెలిపారు. కానీ ఎవరైనా చేస్తే తాను ఇన్వాల్వ్ అవ్వాలనుకుంటున్నానని తెలిపారు.

టీజర్ డేట్ ఫిక్స్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు నటిస్తున్న 25వ చిత్రం మహర్షి షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. వంశీ పైడిపల్లి తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో అల్లరి నరేష్ ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. ఇక ఇంతకుముందు ఈచిత్రానిన ఏప్రిల్ 5న విడుదల చేస్తామని ప్రకటించారు కానీ ఈ విడుదల తేదీని మార్చాలని చిత్ర యూనిట్ భావిస్తోందని తెలిసింది.. ఈచిత్రం టీజర్‌ను మహాశివరాత్రి కానుకగా మార్చి 4న విడుదల చేయనున్నారని తెలిసింది.. అదే రోజు సినిమా కొత్త రిలీజ్ డేట్ ను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

నేడు శోభన్‌బాబు అవార్డుల ప్రదానం



అందాల నటుడు శోభన్‌బాబు 83వ జయంతి ఉత్సవాలను ఈనెల 20వ తేదీనుంచి రవీంద్రభారతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈమేరకు తెలంగాణ శోభన్‌బాబు సేవా సమితి చైర్మన్ టి.రామకృష్ణ, అధ్యక్షుడు ఆర్.పద్మారావు తెలిపారు.. అందాల నటి జయసుధ ఈఉత్సవాలను ప్రారంభిస్తారని, హీరో సుమన్‌కు శోభన్‌బాబు రజత కిరీటంతో సత్కరిస్తామని, అలనాటి నటి గీతాంజలిని శోభన్‌బాబు ఆత్మీయ పురస్కారంతో సన్మానించనున్నట్టు తెలిపారు.



న్యూ ఫొటో షూట్
మన్నారాచోప్రా

మరిన్ని సినిమా వార్తలకు
www.vaartha.com
క్లిక్ చేయండి



ఈవెంట్ బ్యూటీ
ఎఫ్2 సక్సెస్‌మీట్‌లో మెహరీన్



న్యూమూవీ లుక్: 'మిస్టర్ మజ్ను'లో అఖిల్ అక్కినేని

నటుడిగా 2018 నా కెరీర్‌లో బెస్ట్

కేరెక్టర్ ఆర్టిస్టుగా వైవిధ్యమైన పాత్రలను పోషిస్తూ నటుడిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకునన నరేష్ విజయ్ కృష్ణ పుట్టినరోజు జనవరి 20... ఈసందర్భంగా ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు.



ఒక నటుడిగా కెరీర్‌లో సక్సెస్ , ఫెయిల్యూర్స్ కామన్.. నాటి ఎన్టీఆర్ నుంచి నేటి హీరోలు ఎవరికైనా గెలుపోటములు ఎదురవుతూ ఉంటాయి.. ఐదారేళ్ల క్రితం మంచి హిట్ రాదా అని అనుకున్న రోజులు కూడ ఉన్నాయి.. అయితే నాలుగైదేళ్లుగా దృశ్యం సినిమాన ఉంచి వరుసగా మంచి సినిమాలు వస్తున్నాయి.. మంచిసినిమాలు, పాత్రలకు ప్రాధాన్యం ఇచ్చి సినిమాలు చేసుకుంటూ వస్తున్నాను.. ఓ తెలుగునటుడు ఏ పాత్ర చేయగల కెపాసిటీ ఉంది కాబట్టి ఓ జోనర్‌కే పరిమితం కాకుండా అన్ని సినిమాలు చేయాలనుకున్నాను..నాకు నచ్చిన పాత్రలన్నీ అలా డిఫరెంట్‌గానే వచ్చాయి.. శతమానం భవతి, రంగస్థలం,మహానటి, దేవదాస్ , తొలిప్రేమ ఇలా మంచి మంచి సినిమాల్లో మంచి పాత్రల్లో నటించాను.. సమ్మోహానం నాకు చాలా మంచి పేరు తెచ్చింది.. అలాగే అరవింద సమేత వంటి సీరియస్ చిత్రంలో కామెడీ పార్ట్ నా పాత్రనే క్యారీ చేసింది.. అలాగే శైలజారెడ్డి అల్లుడు లో మంచి పాత్ర చేశాను..2018 నటుడిగా నా కెరీర్‌లో బెస్ట్ ఇయర్.. త్రివిక్రమ్ , సుకుమార్ వంటి దర్శకులతోపాటు వెంకీ అట్లూరి, వెంకీ కుడుముల, నాగాశ్విన్ వంటి యువ దర్శకులు కూడ నాకు మంచి పాత్రలు ఇచ్చారు.. 47 ఏళ్ల నటుడిగా అనుభవం వచ్చింది.. క్రమశిక్షణతోపాటు, ఎటువంటి కాంట్రవర్సీకి పోకుండా ఉడటం అనేవి నటుడిగా నా సక్సెస్‌కు కారణమనిభావిస్తున్నాను.. పారితోషికం, ఇతర అ:వాల కంటేమంచిసినిమా , మంచి పాత్ర పోషించటం ..వచ్చిన అవకాశానికి పూర్తి న్యాయం చేయటం, చిన్నబడ్జెట్ సినిమాలకు అందుబాటులోఉంటానిని ఈసందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు. వెబ్ సిరీస్‌ల్లో కూడ తనకు అవకాశాలు వస్తున్నాయని, మంచి వెబ్‌సిరీస్ ఎంచుకుని అందులో నటిస్తానని తెలిపారు. నెలకు 29 రోజులు పనిచేసిన రోజులున్నాయన్నారు.. కొంచెం సెలక్టివ్‌గా మంచి పాత్రలను ఎంచుకుంటున్నానని, ఈ ఏడాది కూడ మంచి పాత్రలతోనే స్టార్ట్ అయ్యిందన్నారు. మల్లి జంధ్యాల దర్వకత్వంలో కార్తికేయ హీరోగా చేస్తున్న సినిమా, అలాగే ఫణిరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా ,వీటితోపటు మరో ఆరుసినిమాలు పైప్‌లైన్‌లో ఉన్నాయన్నారు.. మా.. భవనం కూడ ఈ టర్మ్‌లోనూ నిర్వహించబోతున్నామని,మా ఎలక్షన్ అనివార్యమైనపుడు అందరినీ సంప్రదించి అవసరం అయితే తానుకూడ పోటీచేస్తానన్నారు.. మా ప్రతిష్టను పెంచటానికి , ధర్మం కాపాడటానికి అందరూకోరితే తానుపోటీచేస్తానన్నారు. సామరస్యంగా వెళ్లేలా చూస్తామని, పదవులు కోసంతాను ఎపుడూపాకులాడలేదని, పాకులాడను కూడ అన్నారు. దీన్నిఆసరాగా తీసుకుని నా వ్యాపారమో, నాస్థాయినో పెంచుకోవటానికి నేను పనిచేయనని తెలిపారు.. తను, రాజేంద్రప్రసాద్ ఉన్నపుడు అందరూకలిసి ఒక టర్మ్‌లో కొరు ఒకేసారి పనిచేయాలనుకున్నామని, ఈ కుర్చీకి ఎవరూ అతుక్కుపోకూడదని అనుకుంటానని అన్నారు. తాను ఒక టర్మ్ మాత్రమే నిలబడతానని, ఒకసారి గెలిస్తే చరిత్రలో మళ్లీ నిలబడను అని అన్నారు.

పవర్‌ఫుల్ పాత్రలో



ఎవరెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఎంఎస్ఆర్ చౌదరి నిర్మిస్తున్న చిత్రం 'అన్నపూర్ణమ్మగారి మనవడు' సీనియర్ మోస్ట్ నటీమణి అన్నపూర్ణమ్మ ప్రధానపాత్ర పోషిస్తున్న ఈచిత్రంలో మాస్టర్ రవితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్నారు. నర్రా శివనాగేశ్వర్‌రావు దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని అమరావతి పరిసర ప్రాంతాల్లో ఉన్నఅందమైన ఓగ్రామంలో షూటింగ్ జరుపుకోనున్నారు.. ఈసందర్భంగా నిర్మాత చిత్రం విశేషాలను వివరించారు.. ఓ పల్లెటూరిలో ఎవరికీ ఏం జరిగినా రచ్చబండ పంచాయతీ దర్బార్‌లో పెద్ద దిక్కైన అక్కినేని అన్నపూర్ణమ్మ అనే వినూత్న పవర్‌ఫుల్ పాత్రలో నటీమణిఅన్నపూర్ణమ్మ కన్పిస్తారన్నారు.. ఆ పల్లెటూరిలో ఆమెకు ధీటుగా ఎదురెళ్లే వాసిరెడ్డి వెంకటాద్రి నాయడుగా సీనియర్ నటుడు బెనర్జీ నటిస్తున్నారన్నారు. ఇక షూటింగ్ సెట్ విషయానికొస్తే.. ఆఊరిలో పంచాయతీ దర్బార్ సెట్ అందరినీ ఆకట్టుకుంటుందన్నారు. అంతేకాకుండా పంచాయతీ సన్నివేశాలకు గానూ రెండు వందల మంది జూ.ఆర్టిస్టులతో ఆసక్తికరంగా దర్శకుడు చిత్రీకరించా రన్నారు. .ప్రస్తుతం మొదటి షెడ్యూల్ పూర్తిచేసుకున్న ఈచిత్రంలో అర్చన హీరోయిన్‌గా నటిస్తుండగా ,జీవ, రఘుబాబు , కాటమంచి రఘు, తాగుబోతురమేష్, సుమన్‌శెట్టి, శ్రీహర్ష, అదుర్స్ సాయి , రమాప్రభ, శ్రీలక్ష్మి ప్రభ, జయవాణి తది తరులు నటిస్తున్నారని నిర్మాత ఎంఎస్ఆర్ చౌదరిచెప్పారు.

ఎమ్మెల్యే పాత్రలో ..



రియాల్టీ షోస్‌తో యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి బుల్లితెర ప్రేక్షకులను ఆకట్టుకుని టీవల సినిమాల్లో ఎంట్రీ ఇచ్చింది ప్రముఖ యాంకర్ అనసూయ,, అందులో భాగంగా క్షణం, రంగస్థలం లాంటిచిత్రాల్లో నటించిన తన నటనతో ఆకట్టు కుంది.. ఇక ఇపుడు ప్రస్తుతం ఆమె దివంగత సీఎం వైఎస్ బయోపిక్ యాత్రలో నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమె కర్నూలు ఎమ్మెల్యే పాత్రలో నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమె డీగ్లామరైజ్డ్ గా కన్పించనుంది.. మహి వి.రాఘవ్ తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో మలయాళ నటుడు మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే.. 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశిదేవిరెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న తెలుగుతోపాటు మలయాళం, తమిళ భాషల్లో విడుదల కానుంది.

'గ్రేమర్'



బిజి వేంచర్స్ పతాకంపై నూతన నటీనటులతో తడకల స్వీయ దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం గేమర్.. శ్రసిత్‌రాజ్, కళ్యాణిపటేల్ , అనిరుధ ,నేహా ప్రధాన పాత్రలు పోషించారు. ఈసినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వివేక్ వెంకటస్వామి ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. అనంతరం ఆయనమాట్లాడారు.. ట్రైలర్ అద్భుతంగా ఉందని, తడకల రాజేష్ నూతననటీనటులను రపోత్సహిస్తూ ఈసినిమా తీశారన్నారు.మంచి ఎంటర్‌టైనర్ అన్నారు. ప్రేక్షకులకు నచ్చేలా సినిమా తీశారన్నారు. కొత్త టాలెంట్ రావాలంటే చిన్ననిర్మాత, దర్శకులను ఎంకరేజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో హీరో శ్రనీత్, దర్శక, నిర్మాత రాజేష్ మాట్లాడారు.. ఈసినిమాను ఫిబ్రవరి 1న విడుదల చేయనున్నామని యూనిట్ తెలిపింది.. కార్యక్రమంలో అనిరుద్, నరేందర్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.





కుటుంబం

వార్త, ఖమ్మం, ఆదివారం 20 జనవరి 2019

పిల్లలకు సమయం కేటాయించాలి

ఒకప్పటితో పోలిస్తే పిల్లల పెంపకం నేటి తల్లిదండ్రులకు ఒక సవాల్‌గా మారింది. ఆర్థిక, సామాజిక, సాంకేతిక నైతిక పరిస్థితుల దృష్ట్యా.. పిల్లల కోరికలు పెరిగిపోయాయి. దాంతోపాటు తల్లిదండ్రుల అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. చిన్నారులు తమ అవసరాలు తెలుసుకోకముందే తల్లిదండ్రులు వాటిని తీర్చేస్తున్నారు. వారి భవిష్యత్తు గురించి కలల సౌధాలను నిర్మించుకుంటున్నారు ఈ క్రమంలో పిల్లలకు వ్యక్తిత్వం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన అలవాట్లు, కలుపుగోలుతనం ఇలా చాలా విషయాలు కనుమరుగవుతున్నాయి. అసలు ఎలాంటి పరిస్థితులు అందుకు దోహదం చేస్తున్నాయి. వాటిని అధిగమించాలంటే ఏం చేయాలనే అవగాహన నేటి తల్లిదండ్రులకు ఉండాలంటారు పిల్లల మానసిక నిపుణులు. ఈ రోజుల్లో చాలా మంది తల్లిదండ్రులు సమయం లేక పిల్లలకు సంబంధించిన చాలా విషయాలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారు. పెద్దయ్యాక వాళ్లే తెలుసుకుంటారనే అభిప్రాయంలో ఉంటున్నారు.



దానివల్ల వాళ్లకు నలుగురిలో ఎలా ఉండాలి, ఎలా వ్యవహరించాలనేది తెలియక పొరపాట్లు చేస్తుంటారు. అలా పిల్లల్లో క్రమశిక్షణ కొరవవడుతుంది. క్రమశిక్షణ అంటే పిల్లలతో మరీ కఠినంగా ఉండాలని కాదు. వాళ్లను గమనిస్తూ చేస్తున్న పొరపాట్లను తెలియజేయాలి. ఎలా ఉండాలనేది ఎప్పటికప్పుడు చెప్పాలి. ఎంత తీరికలేకపోయినా సరే.. పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలి. ఎప్పటికప్పుడు వారి ప్రవర్తన, వ్యక్తిత్వం, భావోద్వేగాలను గమనించాలి. ఏదయినా ప్రేమతోనే చెప్పేందుకు ప్రయత్నించాలి. అప్పుడే బాధ్యతాయుతమైన, క్రమశిక్షణతో కూడిన జీవితానికి అలవాటు పడతారు. ఉద్యోగినులైన చాలా మంది తల్లులు పిల్లలకు సమయం కేటాయించడం లేదనే అపరాధభావంతో ఉంటారు. దాంతో చిన్నారులతో కాస్త కఠినంగా వ్యవహరించడానికి బాధపడిపోతుంటారు. అది సరికాదు. పిల్లలు అడిగినవే కాదు అడగనివీ ఇచ్చి.. అవసరాల ప్రాధాన్యం విడమరిచి చెప్పలేకోతున్నారు. ఒకప్పటితో పోలిస్తే ఇప్పటి చదువుల్లో చాలా మార్పులు వచ్చాయి. ప్రకృతిలో మమేకమవడం.. స్వతహాగా నైపుణ్యాలు సొంతం చేసుకునేవారు. ఇప్పుడు ప్రాజెక్టులు, కంప్యూటర్ పాఠాలు, హోంవర్కులకే సమయం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో పిల్లల్ని చదివించి సలహాలిచ్చే క్రమంలో తల్లిదండ్రుల ప్రమేయం తగ్గుతోంది. పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంటుంది. దాంతో ఫోన్లే కాదు, ట్యాబ్‌లు, ఐప్యాడ్లు.. వంటివన్నీ వాడేస్తున్నారు. తల్లిదండ్రులు ఇంట్లో ఉన్నా లేకపోయినా వాటిలో కాలక్షేపం చేస్తూ వారికి సంబంధం లేనట్లే ఉంటున్నారు. తమకి కావలసిన విషయాన్ని ఇంటర్‌నెట్ ద్వారా తెలుసుకుంటున్నారు. ఇక తీరిక



దొరికితే చాలు టివిలు, ఫోన్లు, యూట్యూబ్‌లు, సోషల్ మీడియాతో గడిపేస్తున్నారు. సామాజిక స్వతంత్రులుగా పెద్దలకే పాఠాలు చెబుతున్నారు. పిల్లల చదువులే కాదు కొత్తగా వస్తున్న కెరీర్‌పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలి. అప్పుడు అమ్మానాన్నలుగా పిల్లలకు ఆ రంగాల్లోని మంచి, చెడులు, సాధన బాధకాలు చెప్పగలుగుతారు. వారికి ఆసక్తికి తగినట్లుగా ఏది ఎంచుకోవాలో సూచించగలుగుతారు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు. చదువుకున్నా ఆడవాళ్లు ఉద్యోగాలు చేయకపోవడం వల్ల పెద్ద వాళ్లు పిల్లతో ఎక్కువ సమయం గడిపేవారు. వారి చదువు, ఆరోగ్యం, ఆహారం వంటివన్నీ తల్లులు చూసుకుంటే.. విలువలు నేర్పించడం, సమాజాన్ని పరిచయం చేయడం వంటివి తండ్రుల బాధ్యతగా ఉండేది. నేటి ఆర్థిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా మహిళలకు ఉద్యోగాలు తప్పట్లేదు. ఈ క్రమంలో పిల్లల్ని గమనించే తీరిక దొరకట్లేదు. అమ్మ ప్రేమ, చదువు, క్రమశిక్షణ.. వంటివన్నీ ఫోన్‌లోనే జరిగిపోతున్నాయి. పిల్లలు, వారి స్నేహితులు, నడవడిక ఏదీ గమనించే పరిస్థితి తల్లిదండ్రులకు ఉండటం లేదు. పిల్లలు, తల్లిదండ్రుల మధ్య మానసికానుబంధం పెంచుకోవడం తప్పనిసరి. ఈ రోజుల్లో పిల్లలు నలుగురిలో కలవలేకపోతూన్నరు. అందుకు కారణాలు ఏవైనా అవకాశం వచ్చినప్పుడు బంధువులు, స్నేహితులతో కలిసిపోయేలా చూసి, వారి మధ్య చక్కని అనుబంధాన్ని పెంచాలి. వీలైనంతగా పిల్లల ప్రపంచాన్ని విస్తరించాలి. అప్పుడే చుట్టూ ఉండే మనుషులు, వాతావరణాన్ని అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా మారతారు.

పెద్దల పట్ల బాధ్యతగా ..

తల్లిదండ్రుల ఆప్యాయతానురాగాలు, తాతలు తాతమ్మల ముద్దుమురిపాలు, బాబాయి పిన్నమ్మల గారాబాలు, మంచితనం గురించి సత్ప్రవర్తన గలవారిగా మలచాలన్న తాపత్రయం ఉన్న ఇంటిపెద్దలు. ఏది మంచి, చెడ్డ తెలియజేసే కుటుంబసభ్యులు, నడవడిని నేర్పించే మామయ్యలు, అత్తమ్మలు పెదనానన్నలు, పెద్దమ్మలు లాంటి వారు రోజురోజుకు మనకు కనుమరుగవుతున్నారు. డబ్బు సంపాదించటం తప్ప మరొక ఆలోచన, ధ్యేయం లేకుండా అవరం అయితే అక్రమమార్గంలో కూడా ధనార్జన చేయటానికి పెద్దలను బరువుగా భావించి, తన కుటుంబం, తన బరువు బాధ్యతలు అంటూ ఒంటరి పరుగుతీస్తూ వేరు కాపురాలకు ఇష్టపడుతున్నారు. మంచి కబుర్లు చెప్పే తాతయ్యలు మానవత్వం నేర్పే మామ్మలు, కంటికి రెప్పలా కాపాడే ఇతర కుటుంబసభ్యులు లేకున్నారు. ఇందుకు కారణం మానవీయ విలువలు తగ్గుతున్నందున ఒకరిపట్ల ఒకరికి ప్రేమ కొరవడి విడివిడిగా భావనలు కలిగి ఉండటం కారణమవుతున్నది. మానవతా విలువలను పెంచే బాధ్యతని తల్లిదండ్రులు, అధ్యాపకులు తీసుకుంటే రేపు వారు పెద్దయ్యాక సత్ప్రవర్తన, సచ్ఛీలత కలిగి పౌరులై సమాజంలో మంచి వ్యక్తివం గల వ్యక్తులుగా పేరు తెచ్చుకుంటారు. తల్లిదండ్రులు పిల్లల చేత గౌరవించబడాలి. వారికి చక్కని ఆదరణ లభించాలి. వారి మనసులు ఏ మాత్రం నొచ్చుకోకుండా వారిని ఏ విధంగానూ నొప్పించకుండా నడుచుకోవాలి. తల్లిదండ్రుల మనసులో తాము అనాథలం అన్న ఆలోచన రానీయకూడదు. వృద్ధుల మనస్తత్వం పసిపిల్లల మనస్తత్వాన్ని పోలి ఉంటుంది. వారిని పసిపిల్లల వలె చూడాలి తప్ప వారిని అశ్రద్ధ చేయడం మంచిది కాదు. వారిని గౌరవించేలా తప్ప పొరపాటున కూడా కించపరచకూడదు. కుటుంబంలోని వారందరూ తల్లిదండ్రుల్ని పెద్దవారుగా గౌరవించి ఆదరించేలా ఇంటి వాతావరణాన్ని రూపుదిద్దాలి. వారు ఎంతగా కష్టపడితే మనం ఇంతమఆవాళ్లమయ్యామన్న విషయాన్ని ఇంట్లో వారికి చెపుతూ వారి పట్ల గౌరవాన్ని పెంచాలి.



మాతృదేవోభవ, పితృదేవోభవ కళ్లముందు కనిపించే ఆ భగవంతుని స్వరూపాలుగా తల్లిదండ్రుల్ని భావించి ఆరాధించాలి. అలక్ష్యంగా వారిపట్ల ప్రవర్తించకూడదు. ఎట్టి పరిస్థితుల్లోను తల్లిదండ్రులను అనాథశ్రమాల పాలు చేయకూడదు. వారి అనుభవాల్ని, సలహాలుగా పొందే ప్రయత్నం చేయాలే తప్ప వారిపట్ల నిర్లక్ష్యవైఖరి ఉండకూడదు. ప్రతినిత్యం ఎంతో కొంత సమయం వారి దగ్గర గడిపే ప్రయత్నం చేయాలి. పిల్లలముందు ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దల్ని తూలనాడటం, చిన్నబుచ్చటం వంటి చేయనేకూడదు. మరోవేయి జన్మలెత్తినా ఇలాంటి పిల్లలు మాకు కావాలంటూ ఆ భగవంతుడ్ని తల్లిదండ్రులు వేడుకునేలా కొడుకులు, కూతుర్ల ప్రవర్తన ఉండాలి. వయసు మీరిన వారికి మానసిక, శారీరక పటష్టత తగ్గి జ్ఞాపకశక్తి క్షీణించవచ్చు. కాని వారి అనుభవసారం వారికి పెద్ద సంపద. ఈ సంపదను కూడా యువత గౌరవించకపోవడంతో వారి జీవితాలు నిస్సారంగా తయారయ్యాయని ఆవేదన చెందుతుంటారు. అమ్మానాన్నలను అపురూపంగా సేవించాలి. గురువులను గౌరవించాలి. కుటుంబాన్ని సంతోషసాగరంలో ముంచేయాలి. అక్కాచెల్లెళ్లు, అన్నతమ్ములకు మమతానురాగాలు అందించాలి. మాతాపితరులను, పెద్దలను, గురువులను అగౌరపరచరాదని వారికి సేవ చేయమనీ వేదం చెపుతున్నది. సాధారణంగా యౌవనదశలో ఉన్న యువతకు సర్వం తమకే తెలుసుననే అతి విశ్వాసం ఉంటుంది. అలాంటి అతివిశ్వాసం, అహంకారం, తమలో ఉన్నవని తెలుసుకునే సమయానికి జీవన ప్రయాణం కాస్త ముగిసిపోతుంది. ప్రస్తుత కాలంలో నెలకొన్న హడావుడి పరిస్థితులలో పొద్దున లేచింది మొదలు రాత్రి వరకు పరుగుల జీవితం అలవాటైపోయింది. అనుబంధాలు తగ్గడం వల్ల పెద్దలు పిల్లలకు సరైన సలహాలు ఇవ్వలేకపోతున్నారు. పిల్లలను వారెంత ప్రేమగా పెంచారో అంతలా వృద్ధాప్యంలో వారిని ఆదరిస్తే వారే అసలైన పిల్లలు. అంతకుమించి ఏ తల్లిదండ్రి ఏమీ కోరుకోరు. అదే లోపిస్తే మాత్రం ఎంతో బాధకు గురి అవుతారు. తమ పెంపకంలోనే ఏదో పొరపాటు ఉందని బాధపడతారు.

- ఆర్‌విఎంసత్యం

ఆత్మీయతను పెంచే బహుమతులు!

బహుమతి లక్ష్యం బంధాల్ని బలోపేతం చేసుకోవడమే. కుటుంబాల మధ్య అయితేనేమి, స్నేహితులు మధ్య, బంధువుల మధ్య అయినా అనుబంధాల్ని పెంచుతుంది. అయితే ఇందులో కూడా ఒక విషయముంటుంది. కొన్ని బహుమతులు పెద్దవి కావచ్చు. కొన్ని చిన్నవి కావచ్చు. కొన్ని ఖరీదైనవి కావచ్చు. కొన్ని ఖరీదైనవి కాకపోవచ్చు. అన్నింటిలోకి హృదయపూర్వకంగా ఇచ్చినవే అత్యుత్తమ బహుమతులు అనిపించుకుంటాయి. ఆత్మీయులకు అత్యుత్తమ బహుమతి ఇవ్వాలనుకుంటే ఖరీదైన వస్తువుల్ని కాదు, చక్కని అనుభూతుల్ని ఇవ్వండి అని సలహా ఇస్తున్నారు. మానసికవేత్తలు. ఒక మంచి విహారయాత్రకు విమానం టికెట్టు. ఏ సంగీత కచేరికో పాసులు.. వీటి వల్ల ఓ అనుభూతి ఉత్పత్తి అవుతుంది. దాన్ని ఆస్వాదిస్తున్నప్పుడు మురిసిపోతారు. ఆ తర్వాత గుర్తుచేసుకుని ఆనందిస్తారు. ఫలానా వ్యక్తి ఎంత ముఖ్యమైనవాడైనా స్థోమతకు మించిన బహుమతి ఇవ్వాల్సిన అవసరం లేదు. అలా అని చిల్లర కానుకలు కూడా ఇవ్వవద్దు. ధర ఎక్కువైతే ఏదో ప్రయోజనం ఆశిస్తున్నారనే సందేహం కలుగవచ్చు. మరీ చవకబారు అయితే తనని అవమానపరుస్తున్నారేమో అనుకోవచ్చు. ఎదుటి వ్యక్తి గురించి మనకు అసలు తెలియనప్పుడు ఏదో ఒక బహుమతి ఇవ్వడం కంటే గిఫ్ట్‌కార్డ్ ఇవ్వడమే మంచిది. బహుమతి లక్ష్యం బంధాల్ని బలోపేతం చేసుకోవడమే. ఆత్మీయులుగా భావించేవారు అనుకున్నప్పుడు ఇద్దరిలో ఎవరిని విస్మరించినా ఇబ్బందే. బహుమతితో పాటు స్వయంగా రాసిన లేఖను గిఫ్ట్‌బాక్స్‌లో సర్దితే వారి పట్ల ప్రత్యేక అభిమానం ఉన్నట్లుగా భావించే అవకాశం ఉంటుంది. ఆస్తికులూ, నాస్తికులూ, పర్యావరణ ప్రియులూ, జంతుప్రేమికులూ ఇలా ఎవరిక సిద్ధాంతాలు వారికి ఉంటాయి. వారికి తగిన బహుమతులు ఇస్తేనే బాగుంటుంది. లేదంటే మనస్పర్థలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని బహుమతులూ అందరూ ఇవ్వకూడదు. తీరును బట్టి, హోదాను బట్టి కూడా గమనించుకోవాలి. నోస్టాల్జిక్ బహుమతుల్ని చాలా మంది ఇష్టపడతారు. చిన్నప్పటి ఫొటోకు ఫ్రేమ్‌కట్టి ఇవ్వడం, కాలేజ్ మ్యాగజైన్‌లో రాసిన కవితను తన తోటి విద్యార్థికి పత్రికతో సహా ప్యాక్ చేసి ఇవ్వడం వంటివి బహుమతులు అందుకునే వారికి ఎంతో ఆనందాన్ని ఇస్తుంది.



గదుల అందాన్నిపెంచే దీపకాంతులు

గదిలో ఖాళీ స్థలాన్ని సద్వినియోగం చేసుకోవటానికి లాఫ్టెడ్ డిజైన్ ఒక చక్కని మార్గం. దీనివల్ల గదులు ఆధునికంగా కనిపించటమే కాదు.. ఇంట్లోని ఖాళీ ప్రదేశాలను చక్కగా ఉపయోగించుకోవటానికి, గదిలో ఆహ్లాదాన్ని సృష్టించటానికి చాలా ఎంచుకోవాలి. గదిని చూడగానే కలిగే ఫీల్‌పై బ్యాగ్రౌండ్ కలర్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. బెడ్‌రూమ్ కోసం లేత తేలికపాటి రంగులు ఎంచుకుంటే ఆహ్లాదంగా, ప్రశాంతంగా ఉంటుంది. ఉల్లాసపరిచే రిచ్ లుక్ కోసం గదుల్లో ఫర్నిచర్‌ను వాడవచ్చు.



మార్గాలను చూపుతుంది. గదులకు విలాసవంతమైన డిజైనింగ్ చేయటంలో గోడలు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఫ్యాబ్రిక్, త్రిడి బోర్డ్, రకరకాల చిత్రాలతోనూ లేదా మెటల్, మార్బుల్ పలకలతోనూ గోడల ఉపరితలాన్ని కవర్ చేయటం ద్వారా విలాసవంతంగా కనిపిస్తాయి. గదిలో ఉండే స్థలాన్ని సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలంటే వివిధ రకాల ఆకృతులు, ఫీచర్లతో ఉండే వస్తువులను ఉపయోగించుకోవాలి. దీనికి అలమరాలు చక్కగా ఉపయోగపడతాయి. వాడటం సులభం. శుభ్రంగా ఉంచితే గదికి కొత్త అందాల్ని అద్దుతాయి. సాధారణంగా లైట్లు అనగానే కాంతికోసం అనే దృష్టితో చూస్తారు. కానీ గది వాతావరణానికి వీటితో లగ్జరీ లుక్ తీసుకురావచ్చు. రకరకాల లైట్లను వాడటం ద్వారా గదిలో రకరకాల వేరియంట్స్‌ను సృష్టించవచ్చు. గోడలకు ఎక్కువ సంఖ్యలో అద్దాలు అమర్చటం ద్వారా గది విశాలంగా కనిపిస్తుంది. గదిని బట్టి కూడా అద్దాలను ఏర్పాటు చేసుకోవచ్చు. ఛేంజింగ్ రూమ్ అయితే హృదయాకారం, నక్షత్రాల ఆకారంలో ఉండే అద్దాలను ఏర్పాటు చేసుకోవచ్చు. దీనివల్ల ఆ గది అందం రెట్టింపు అవుతుంది. వాల్‌పేపర్లు గదిలో ఉండే స్థలానికి మంచి లుక్‌ను తెస్తాయి. బాగా ఇష్టమైన డిజైన్‌ను రోజువారీ ఫర్నిచర్‌తోనే గదిలో ప్రదేశానికి కొత్త రంగులు అద్దవచ్చు. సరైన విధానంలో చేయాలేగాని బెడ్ లేదా దివాన్‌కు ఉండే దిండు, పరుపులతోనే విలాసవంతమైన లుక్‌ను తేవచుచ్.



అవకాశాన్ని బట్టి కొన్ని ప్రయోగాలు చేయవచ్చు. పోర్షన్‌లో కొంత భాగానికి ఎల్‌సిడి రూఫ్ ప్యానెల్‌ను పైకప్పుగా వాడవచ్చు. ఇది చూడటానికి అందంగా ఉండటమే కాదు పగలు గదిలో చక్కగా వెలుతురు పరుచుకుంటుంది. రాత్రిళ్లు నక్షత్రాలు కనువిందు చేస్తాయి. వస్తువుల కోసం కొంచెం స్థలాన్ని ప్రత్యేకంగా అలా పెట్టుకోవాలి. అవసరమయితే చదువుకోవటానికి, పనిచేసుకోవటానికి ఏకాంతం కోసం ఆ ప్రత్యేక స్థలాన్ని వాడుకోకునే చూసుకోవాలి.

రచనలకు ఆహ్వానం

కుటుంబ సంబంధాలు, అనుబంధాలలో వస్తున్న మార్పులు,
ఆధునిక సాంకేతికత ప్రభావం,
ఆదర్శవంతమైన జీవనం, గృహోపకరణాల వినియోగం సంబంధిత
అంశాలపై రచనలు 'కుటుంబం' శీర్షికకు పంపండి.
చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక,
396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.
ఇ మెయిల్: features@vaartha.com

1000% ర్యాలీ చేసిన బిజినెస్ షేర్లు..!



ముంబై, జనవరి 19: దలాల్ స్ట్రీట్‌లో అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలనుకుంటున్నారా? ఇప్పటికే కొన్ని షేర్ల మీద పెట్టుబడులు పెట్టి నష్టపోయారా? అయితే, ఇప్పుడు మీ కోసర షేర్ల ఫండమెంటల్స్‌ను, కంపెనీ చరిత్రను తరుచూ పరిశీలించేవారికి ఈ షేర్ల గురించి తెలిసే ఉంటుంది. గత 52 వారాలుగా కనిష్టస్థాయిలో ఉండి ఆ తర్వాత దాదాపు వెయ్యి శాతం ర్యాలీ చేసిన స్టాక్స్ దేశీయ మార్కెట్లలో ఉన్నాయి. బిఎస్ఇలో మార్కెట్ కేపిటలైజేషన్ రూ.500కోట్ల విలువ కలిగిన సుమారు 750షేర్లు ఈ జనవరి 16వరకూ వెయ్యి శాతం లాభాలను సాధించాయి. మిష్టాన్ ఫుడ్స్ కంపెనీ షేర్లు అత్యధికంగా 1,034శాతం ర్యాలీ చేశాయి. 52 వారాల కనిష్ట స్థాయి అయిన రూ.2,80 నుంచి ఈ స్క్రిప్ ఒక్కసారిగా రూ.31.20వరకూ పెరిగింది. గత ఏడాది 2018 రెండు అర్థభాగం దేశీయ మార్కెట్లను అస్థిరపరిచింది. రూపాయి మారకపు విలువ క్షీణించడం, క్రూడాయిల్ ధరలు, స్థానిక రాష్ట్రాల్లో ఎన్నికలు, ఎన్‌బిఎఫ్‌సి డీలా వంటి అంశాలు మార్కెట్లను ప్రభావితం చేశాయి. అయినప్పటికీ, బిఎస్ఇ సెన్సెక్స్ రెండు శాతం అడ్వాన్స్ అయింది. ఇదే సమయంలో మన్నత్ ఇసా ్రత్, అదానీ పవర్, సోలారా యాక్టివ్ ఫారామ, ధామ్ పూర్‌షుగర్ మిల్స్, కుశాల్ లిమిటెడ్, ఇండో రమ సింథటిక్స్, దాల్మియా భారత్ షుగర్స్, ఆర్ సిస్టమ్స్, హాత్‌వే కేబుల్స్, లిండే ఇండియా వంటి షేర్లు ఇన్వెస్టర్ల సంపదను రెట్టింపు చేశాయి. అలాగే 2018 సంవత్సరం చివరి నాటికి వక్రంగీ 95శాతం, సీక్వెంట్ సైంటిఫిక్ 86శాతం, క్యాప్రి గ్లోబల్ 81శాతం, జెట్‌ఎయిర్‌వేస్ 80శాతం, ఉజ్జీవన్ 78శాతం, బిఇఎంఎల్ లిమిటెడ్ 75శతం లాభాలను అందించాయి. ఇవ్వన్నీ వాటి 52 వారాల కనిష్టం నుంచి పైకి లేచిన షేర్లే కావడం విశేషం. స్మాల్‌క్యాప్ రంగంలోని షేరు 2018 చివరినాటికి పెరగడం మార్కెట్ల ఆశావహ ధృక్పధానికి అద్దంపడుతుందని ఎడిల్వీస్ అసెట్స్ మేనేజ్ కంపెనీ పేర్కొంది. 2019 సంవత్సరం కూడా స్మాల్‌కా ్యప్, మిడ్‌క్యాప్ రంగాల్లో పురోగతిని మనం చూడొచ్చన ఎడిల్వీస్ అసెట్స్ కంపెనీ భావిస్తోంది. సెక్టార్ల వారీగా చూస్తే, ఆటో, ఆటో ఉపకరణాల రంగంలో మహారాష్ట్ర స్కూటర్స్, మిండా కార్పొరేషన్, ప్రెసిషన్ కామ్‌షాఫ్ట్ ్స, ఆటో మోటివ్ యాక్సిల్స్, జెబిఎం ఆటో, ఫియామ్ ఇండస్ట్రీస్, అతుల్ ఆటో, టివిఎస్ మోటార్స్, బజాజ్ ఆటో వంటి కంపెనీల షేర్లు డబుల్ డిజిట్ లాభాలను సాధించాయి. 2019లో కూడా ఆటో ఉపకరణాలు, వాహనాల విడిభాగాల ఉత్పత్తి కంపెనీల షేర్లు మంచి పనితీరును కనబరచవచ్చని బ్రోకరేజ్ సంస్థలు భావిస్తున్నాయి. ప్రైవేట్ బ్యాంకు సెక్టార్‌లో ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్ బ్యాంకు, ది సౌత్ ఇండియన్ బ్యాంకు, జెఅండ్‌కె బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు గత సంవత్సరం కనిష్టం నుంచి 12నుంచి 45శాతం వరకూ పెరిగాయి. వీటితో పాటు ఆంధ్రాబ్యాంకు, ఇండియన్ బ్యాంకు, విజయాబ్యాంకు, దేనా బ్యాంకులు కూడా వాటి 2018 కనిష్టం నుంచి 10 శాతం వరకూ పెరిగాయి. ప్రముఖ బ్రోకరేజ్ సంస్థలు, మ్యూచువల్ ఫండ్ మేనేజర్ల అంచనా ప్రకారం 2019 చివరి నాటికి స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ రంగాలు, ఇండస్ట్రీయల్ సెక్టార్ మంచి ఫలితాలను సాధించాయని వారు అభిప్రాయపడుతున్నారు.

ఇన్వెస్టర్ల సదస్సులో రూ.56వేల కోట్ల ఎంఒయులు

తొలిరోజు గుజరాత్ సదస్సులోనే భారీ స్పందన

గాంధీనగర్(గుజరాత్) జనవరి 19: గుజరాత్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన 9వ ఇన్వెస్టర్ల సదస్సు వైబ్రంట్ గుజరాత్‌లో మొదటిరోజు రూ.56వేల కోట్ల విలువైన ఒప్పందాలు జరిగాయి. హెచ్‌పిసిఎల్ రాజస్థాన్ రిఫైనరీ, అదానిగ్రూప్ వంటివి తొలిరోజు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేసాయి. మూడు ప్రాజెక్టులు ఏర్పాటుచేసేందుకు ఈ సంస్థలు ముందుకువచ్చాయి. ఓడరేవులు, రవాణారంగానికి సంబంధించి ఈ ఒప్పందాలున్నట్లు అధికారులు వెల్లడించారు. చైనా కేంద్రంగా ఉన్న త్సింగ్షన్ గ్రూప్ 21వేల కోట్లతో ఉక్కుప్లాంట్ ఏర్పాటుకు ముందుకువచ్చింది. కార్బ్యటరీలను తయారుచేసేందు ధోలేరా ఎస్ఐఆర్‌లో ఏర్పాటుకు ముందుకువచ్చింది. వీటితోపాటే రూ.35వేల కోట్ల మేర ఎంఒయులు సంతకాలు జరిగాయి. పెట్రోనెట్ ఎల్ఎన్‌జి సంస్థ 2100 కోట్లతో విస్తరణ ప్రనాళతికపై సంతకం చేసింది. మరో ఎంఒయును హెచ్‌పిసిఎల్ రాజస్థాన్ రిఫైనరీ, 1400 కోట్లతో ఏర్పాటుచేస్తోంది. సింగిల్ పాయింట్ మూరింగ్ వ్యవస్థతోను, ముడిచమురు టెర్మినల్‌ను మాండ్వీలోను ఏర్పాటుచేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. హెచ్‌పిసిఎల్ 1350 కోట్ల పెట్టుబడులతో ఎల్‌పిజి దిగుమతి ప్లాంట్లను ఏర్పాటుచేస్తోంది. దహేజ్‌పోర్టులో ఎ జెట్టీ నిర్మాణం, ఎల్‌పిజి కావర్న్, పంపింగ్ యూనిట్లను అంకలేశ్వర్‌లోను ఏర్పాటుచేస్తోంది. ఇక ఆదానిగ్రూప్ అయితే 3500 కోట్లతో మూడుప్రాజెక్టులు ఏర ఆపటుచేస్తోంది. కోరి క్రీక్, కార్గో టెర్మినల్ ముంద్రాలోను, రోరో రేవు నిర్మాణం ముంద్రాలోనే మరోచోట ఏర్పాటుచేస్తోం



ది. ఎస్సార్‌గ్రూప్‌తో 7485 కోట్లమేర ఒప్పందాలు చేసుకున్నది. ఓడరేవు ఆధారిత స్మార్ట్ సిటీ, ఎల్ఎన్‌జి టెర్మినల్, హాజీరావద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. ఇక గుజరాత్ పిపావావ్ పోర్టు రోరోటెర్మినల్ వృద్ధికి ముందుకు వచ్చింది. గుజరాత్ మారిటైమ్‌బోర్డుతో ఒప్పందం చేసుకున్నది. జెఎం బాక్సి అండ్‌కో, పోర్ట్ ఆఫ్ ఆమ్‌స్టర్‌డామ్ వంటివి మొత్తంగా రూ.800 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు చెప్పాయి. మాండ్వి, ద్వారక, పోర్బందర్, వెరావాల్లో అభివృద్ధిచేసేందుకు ముందుకువచ్చినట్లు పరిశ్రమల మంత్రి వెల్లడించారు. దహేజ్ హార్బర్ ఇన్‌ఫ్రా కంపెనీ 700 కోట్లతో విస్తరణప్రణాళికలకు ముందుకు వచ్చింది. ఇక రాజ్‌కోట్‌కేంద్రంగా ఉన్న రెండు సంస్థలు ఆయుధ కర్మాగారాలను ఏర్పాటుచేసేందుకు సంసిద్ధత వ్యక్తంచేసాయి. కేంద్రంనుంచి అనుమతులు లభించిన వెంటనే ప్రారంభిస్తామని వెల్లడించాయి.

బులియన్ ధరలు

	19 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

గుడ్ల ధరలు

Ph:040-23234068

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	410	Hyderabad
నెక్ రేట్లు (20 - 1 - 2019)		NECC RATES
(రిటైల్ ధర రూ.4.70		(Retail Price Rs.4.70)
విజయవాడ	425	Vijayawada
గోదావరి	425	Godavari
విశాఖపట్నం	425	Visakha
వరంగల్	412	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	460	Mumbai
న్యూఢిల్లీ	445	New Delhi
కోల్‌కతా	466	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

గుజరాత్‌లో బిర్లాగ్రూప్ రూ.15వేలకోట్ల పెట్టుబడులు

అహ్మదాబాద్, జనవరి 19: గుజరాత్‌లో వచ్చే మూడేళ్లలో ఆదిత్యబిర్లాగ్రూప్ రూ.15వేల కోట్లు పెట్టుబడులుప ఎడుతున్నట్లు వెల్లడించింది. కొత్త యూనిట్ల ఏర్పాటు, ప్రస్తుత ఉన్న యూనిట్ల విస్తరణ వంటి వాటిని చేపడతామని గ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం బిర్లా వెల్లడించారు. టెక్స్‌టైల్స్ నుంచి రసాయనాల వరకూ గనుల నుంచి ఖనిజవనరుల వరకూ అన్నిరంగాల్లోను పెట్టుబడులు ఉంటాయని ఛైర్మన్ వెల్లడించారు. ఇపుడు గుజరాత్‌లో పెట్టుబడులు 30వేల కోట్ల వరకూ ఉన్నాయి, మరో 15వేల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తామని వెల్లడించారు. గ్రాసిమ్ విస్కోస్ స్టాపిల్ ఫైబర్‌ప్లాంట్‌ను విలాయత్‌వద్ద ఇండియన్ రేయాన్ విస్కోస్ ఫిలమెంట్ ప్లాంట్ వెరావల్ వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పెట్టుబడులు రూ.7500 కోట్లవరకూ ఉంటాయన్నారు. మొత్తం ఉత్పత్తిపరంగా 15 ప్లాంట్లు ఉన్నాయని, 26వేల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రాసిమ్ కెమికల్ బిజినెస్ రూ.1000 కోట్లకు పెరుగుతున్నదన్నారు. మైనింగ్, ఖనిజవనరులరంగం, సౌరవిద్యుత్



రంగాలకు రూ.1000 కోట్లు కేటాయించామన్నారు. గ్రీన్ టెక్నాలజీస్‌పై ఎక్కువ దృష్టిపెట్టామన్నారు. మూడేళ్లపాటు ఈ విభిన్నరంగాల పెట్టుబడులు మొత్తం రూ.15 వేల కోట్లకు పెరుగుతాయని అన్నారు.

ఇ-నామ్‌ద్వారా రైతులకు రూ.59వేల కోట్ల రాబడి

న్యూఢిల్లీ, జనవరి 19: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో గిట్టుబాటుధరలకోసం ప్రవేశపెట్టిన జాతీయ వ్యవసాయ ఇమార్కెటింగ్ విధానం (ఇ-నామ్)లో రైతులు 2.25కోట్ల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించారు.



వీటి విలువ 58,930 కోట్ల రూపాయలుగా ఉంటుందని ఇ-నామ్ పోర్టల్ నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆన్‌లైన్ వర్తకం సుమారు 63.75 లక్షలమంది రైతులకు మేలుచేసిందని వ్యవసాయశాఖ ప్రకటించింది. చిన్నరైతుల అగ్రిబిజినెస్ కన్సార్టియమ్ ఈ ఇనామ్ పోర్టల్‌ను నిర్వహిస్తోంది. మొత్తం 774 రైతు సంఘాలు ఎస్ఎఫ్ఎసిని ఏర్పాటు చేసుకోగా, 634 ఎఫ్‌పిఒలు 16 రాష్ట్రాల్లో గ్రూపులు ఏర్పాటు చేసుకున్నట్లు వెల్లడించింది. మొత్తం 549 టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించాయి. వీటి విలతువ 1.89 కోట్లుగా ఉంది. మరో ఐదు వేలకుపైగా రైతు సంఘాలు నాబార్డు పరిధిలోని ఎస్ఎఫ్ఎసిగా ఏర్పాటై మరికొన్ని ఉత్పత్తులను విక్ర యించాయి. మొత్తం ఇప్పటివరకూ 349 రైతు ఉత్పత్తి సంఘాలకు మూలధన సబ్సిడీ 20కోట్లు అందించినట్లు వ్యవసాయ మంత్రి సైతం వెల్లడించారు. ఈనామ్ కింద రైతులు క్రెడిట్ గ్యారంటీ నిధి పథకం నుంచి కూడా ప్రయోజనం పొందే వీలుంటుంది.

బిఎండబ్ల్యూ నుంచి రెండు కొత్త బైకులు

ముంబై, జనవరి 19: లగ్జరీ కార్ల ఉత్పత్తిలో ప్రసిద్ధి చెందిన బిఎండబ్ల్యూ మోటార్స్ నుండి సరికొత్తగా రెండు బైకులను మార్కెట్లో విడుదల చేసింది. బిఎండబ్ల్యూకు చెందిన మోటార్ సైకిళ్ల ఉత్పత్తి సంస్థ బిఎండబ్ల్యూ మోటరాడ్ భారత మార్కెట్లలో రెండు బైకులు అంటే ఆర్1250 జిఎస్, ఆర్1250జిఎస్ అడ్వెంచర్ పేరిట రెండు శక్తివంతమైన ఇంజిన్లు కలిగిన ఈ బైకులు విడుదలకు ముందే యువతను ఆకట్టుకుంటున్నాయి. ఇవి నలుపు, బ్రీజ్, సిల్వర్ మోటాలిక్ రంగుల్లో లభించే ఈ



మోడళ్లు 1254సిసి సామర్థ్యంతో నడుస్తాయని కంపెనీ తెలిపింది. వీటి ధరల శ్రేణి రూ.16.5లక్షల నుంచి 21.95లక్షలుగా ఉన్నాయి.

డిజిటల్ బిజినెస్‌లోకి ముఖేష్ అంబానీ

న్యూఢిల్లీ, జనవరి 19: ఇప్పటివరకు టెలికాం రంగంలో చరిత్ర సృష్టించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ త్వరలో మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే భారత్‌లో ఇ-కామర్స్ వెబ్‌సైట్లు ఎంత పాపులర్ అయ్యాయో అందరికీ తెలిసిందే. ముఖేష్ అంబానీ కూడా త్వరలో ఆన్‌లైన్ షాపింగ్ రంగంలోకి దిగనున్నారు. భారత్‌లో అమెజాన్, వాల్‌మార్ట్, ఫ్లిప్‌కార్ట్ లాంటి సంస్థలకు పోటీగా రిలయన్స్ ఆన్‌లైన్ షాపింగ్‌ను తీసుకొచ్చి తన ప్రత్యేకతను చాటాలని ముఖేష్ అంబానీ భావిస్తున్నారు. ప్రపంచ ధనవంతుల్లో ఒకరైన ముఖేష్ అంబానీ తన సొంత సంస్థ అయిన జియో నెట్‌వర్క్ సేవలను కూడా ఈ ఆన్‌లైన్ షాపింగ్ కోసం వినియోగించుకునేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ సరికొత్త ప్రాజెక్టు మరో ఏడాది సమయంలో పట్టాలు ఎక్కుతుందని రిలయన్స్ కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. జియో రిలయన్స్ రిటెయిల్‌లు సంయుక్తంగా కలిసి కొత్త ఇ-కామర్స్ మార్కెట్‌ను లాంచ్ చేస్తాయని రిలయన్స్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఒక్క గుజరాత్‌లోనే 12 లక్షల మంది చిన్న రీటెయిలర్లు దీంతో లబ్ధి పొందుతారని ఓ కార్యక్రమంలో ముఖేష్ అంబానీ వెల్లడించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన పనులు ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు నగరాల్లో జరుగుతన్నాయని సమాచారం. ఇదిలా ఉండగా, గత నెలలో విదేశీయ



ఆన్‌లైన్ షాపింగ్ రిటైలర్స్‌పై కేంద్రం కన్నెర్ర చేసింది. నిబంధనలను కఠినతరం చేసింది. ఒక సంస్థకు చెందిన వస్తువులను అధిక డిస్కౌంట్‌లు ఇచ్చి ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న నేపథ్యంలో ఇతర వ్యాపారులు భారీగా నష్టపోతున్నారని కేంద్రం వివరణ ఇచ్చింది. ఈ క్రమంలోనే విదేశీ యాజమాన్యాలు నడుపుతున్న ఇ-కామర్స్ వెబ్‌సైట్లపై ఆంక్షలు విధించింది కేంద్ర ప్రభుత్వం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్స్ అయిన అమెజాన్, వాల్‌మార్ట్, ఫ్లిప్‌కార్ట్‌ల కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తనున్నాయి. కేంద్రం తీసుకువచ్చని కఠిన నిబంధనలు రిలయన్స్ ఇ-కామర్స్‌కు వరంలా మారనున్నాయి. రిలయన్స్ ఇ-కామర్స్‌కు సంబంధించి ముఖేష్ అంబానీ క్రమంగా వివరాలను బయటకు వెల్లడిస్తూ వచ్చారు. జులైలో తమ కంపెనీ షాపింగ్ రంగంలో వినూత్న పద్ధతులను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోందంటూ గతేడాది జులైలో చిన్న సమాచారం ఇచ్చారు. అయితే ఇ-కామర్స్ పోర్టల్, ఆన్‌లైన్ షాపింగ్ పోర్టల్ ముఖేష్ అంబానీ ప్రారంభించనున్నారని ఇప్పుడు ఎవరూ ఊహించలేదు.

బేస్‌ప్యాక్..పేమెంట్ ప్యాక్

ఒకటి నుంచి మారుతున్న డిష్‌టివి ధరలు ట్రాయ్ నిబంధనలు అమలుకు షురూ

న్యూఢిల్లీ, జనవరి 19: దేశవ్యాప్తంగా కేబుల్‌టివి ఛార్జిలు కొత్తరూపును సంతరించుకుంటున్న నేపథ్యంలో డిటిహెచ్ ఆపరేటర్లు కొత్త ఛార్జీలతో కస్టమర్లను ఇప్పటికే తమతమ ఛానెళ్లలో ఊరిస్తున్నారు. టిడిహెచ్ లేదా కేబుల్ టివి చందాదారులు ఇపుడున్న బిల్లుకు భిన్నంగా ఛార్జిలు చెల్లించాల్సి ఉంటుంది. ట్రాయ్ నిర్దేశించిన కొత్త మార్గదర్శకాలను అందుబాటులోకి తెస్తోంది. కొత్త నిబంధనలు, కొత్త ప్లాన్‌లు, ప్యాకేజిలు, ధరల వివరాలు వంటి వాటిని వెంటనే ప్రకటించి కస్టమర్లను చైతన్యం చేయాలని చెప్పడంతో డిష్‌టివిలన్నీ కొత్త ప్యాకేజిలతో హోరెత్తిస్తున్నాయి. ఎయిర్‌టెల్ డిటిహెచ్, టాటాస్కై, డిష్ టివి, హాత్‌వే కేబుల్, సిటీ కేబుల్, సన్‌డిటిహెచ్‌సంస్థలు వీటిని విస్తృత ప్రచారంలోనికి తెచ్చాయి. కేవలం చూసే ఛానళ్లకు మాత్రమే చెల్లించడం అన్న నినాదంతో ట్రాయ్‌తెచ్చిన మార్పులు కేబుల్ ఆపరేటర్లను సతమతం చేస్తున్న సంగతి తెలిసిందే. బ్రాడ్‌కాస్టర్లు సోని, స్టార్,జీ, డిస్కవరీ, డిస్నీ, జియోగ్రాఫిక్, సన్‌టివి వంటివి వ్యక్తిగత ప్యాకేజిలనుప్రకటించాయి. కొన్ని గ్రూప్ ఛానళ్లు, మరికొన్ని వ్యక్తిగతంగాను ధరలను ప్రకటించాయి. డిటిహెచ్, కేబుల్‌సర్వీస్ సంస్థలు బహుళ వ్యవస్థల ఆపరేటర్లు బేస్ ప్యాక్‌ను ముందు 100 ఛానెళ్లను ఏర్పాటుచేయాల్సి ఉంటుంది. తర్వాత కస్టమరు ఉచిత ఛానళ్లను సైతం ఎంచుకోవచ్చు. లేదా పేఛానళ్లు లేదా కొన్ని గ్రూప్ ఛానళ్లను ఎంచుకునే అవకాశం కల్పించింది. కంపెనీలు రూ.130కి మించి ప్యాకేజిని ప్రకటించడానికి వీలులేదు. వీటిలో జిఎస్‌టిని కూడా మినహాయించారు. పేఛానల్ కావాలనుకుంటే మరికొంత చెల్లించాల్సి ఉంటుంది. ట్రాయ్ తాజా జాబితాను చూస్తే మొత్తం 330 పేఛానళ్లు, 535 ఉచిత ఛానళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఎయిర్‌టెల్ డిటిహెచ్, టాటాస్కైలు బేస్‌ప్యాక్‌లను రూ.99నుంచి అందిస్తున్నాయి. ఇందుకోసం ట్రాయ్ ప్రత్యేక వెబ్‌సైట్‌నుసైతం అందుబాటులోకి తెచ్చింది. చానెల్‌టారిఫ్‌డాట్ ట్రాయ్ డాట్ జిఒవి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ధరలు మొత్తం ఉటంకించింది. గరిష్ట చిల్లరధరలకు మించి పంపిణీదారులు ఎక్కువ ఛార్జీలు వసూలుచేసేందుకు వీలులేదు. పంపిణీదారు అవసరమైతే డిస్కౌంట్ ట్యారిఫ్‌లను మాత్రం అమలుచేసుకోవచ్చు. మొత్తం 100 టివి ఛానళ్లు బేస్‌ప్యాకేజీలో మనకు అవసరం లేదనుకుంటే కొన్ని ఛానళ్లను మినహాయించుకోవచ్చు. వీటిస్థానంలో పేఛానళ్లను సమాన సంఖ్యలో ఏర్పాటుచేసుకుని మొత్తం ఉచిత ఛానళ్లను మాత్రం వందకు మించకుండా చూసుకోవాల్సి ఉంటుంది. వందకు మించినఛానళ్లు కావాలనుకుంటే ప్రతి 25 చానళ్లకు రూ.20 చొప్పున చెల్లించాలి. ఉదాహరణకు రూ.150 చెల్లిస్తుంటే 125 ఛానళ్లు అందుబాటులోనికి వస్తాయి. అంతకుమించి కావాలనుకుంటే పేఛానళ్లకు అదనంగా చెల్లించాలి. వార్షిక ప్లాన్‌లో ఉన్న చందాదారులకైతే పంపిణీదారు ఈ సేవలు మిగిలిన ఉన్న కాలానికి కొనసాగించవచ్చు. ట్యారిఫ్‌లో మార్పులు అవసరం లేదని ట్రాయ్ చెపుతోంది. కొత్త ప్యాకేజికి వచ్చేనెల ఒకటి తర్వాతనుంచి మారితే తేడాగా మిగిలి ఉన్న మొత్తం మాత్రం కొత్త ప్యాకేజీలో సర్దుబాటు చేసుకోవాల్సి ఉంటుంది. మొత్తం మీద ఈ కొత్త నిబంధనలు కస్టమర్లను గందరగోళంలోకి నెట్టేస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు.



కన్నూరు నుంచి మస్కట్‌కు నేరుగా విమానసర్వీసులు

న్యూఢిల్లీ, జనవరి 19: చౌకదరల విమానయాన సంస్థ గో ఎయిర్ గల్ఫ్‌దేశం మస్కట్‌కు నేరుగా సర్వీసులు ప్రారంభించింది. మూడు వారం వారం డైరెక్ట్ సర్వీసు విమానాలను రూ.4999 టికెట్ ఛార్జితో నడుపుతోంది. కేరళలోని కన్నూరు నుంచి మస్కట్‌కు ఈ సర్వీసులు వెళతాయి. వచ్చేనెల 28వ తేదీ నుంచి ఈ సర్వీసులు కొనసాగుతాయని గో ఎయిర్ యాజమాన్యం వెల్లడించింది. కన్నూరు నుంచి మస్కట్‌కు వచ్చేనెల 28వ తేదీ నుంచే బుకింగ్స్ ప్రారంభిస్తామని, మార్చి 30వ తేదీ వరకూ టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. మంగళ, గురు, శనివారాల్లో ఈ విమానసర్వీసులు నడుస్తాయి. రాత్రి 9.45 గంటలకు కన్నూరు నుంచి బయలుదేరి అదేరోజు 12.05 గంటలకు చేరుతుంది. తిరుగుప్రయాణంలో మస్కట్ నుంచి టికెట్‌దరలు రూ.5299గా ఉంటాయని గో ఎయిర్‌ప్రకటించింది. మస్కట్‌నుంచి వచ్చే విమానం రాత్రి 1.05కు బయలుదేరి కన్నూరుకు ఆరు గంటలకు చేరుతుంది. ఈ సర్వీసులు బుధ, శుక్ర, ఆదివారాల్లో ఉంటాయి. 30 మార్చివరకూ ఇవే టికెట్లు అమలులో ఉంటాయి.

ఎస్సార్ రుణం రికవరీకి ఎస్‌బిఐ కసరత్తు!



న్యూఢిల్లీ, జనవరి 19: దివాలా దిశకు చేరిన ఎస్సార్ గ్రూప్ రుణాన్ని రికవరీచేసుకునేందుకు భారతీయ స్టేట్‌బ్యాంకు ప్రైవేటు ఈక్విటీ సంస్థలు, హెడ్జ్‌ఫండ్స్‌ను సంప్రదింపులు జరుపుతోంది. ఎస్సార్‌కు ఇచ్చిన రుణమొత్తం రూ.15,431 కోట్లను వాటికి విక్రయించేందుకు సిద్ధం అవుతోంది. గత ఏడాది అక్టోబరునెలలో హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకులు రూ.900 కోట్ల మేరకు రుణాలు కేటాయించాయి. స్టేట్ బ్యాంకు లీడ్ బ్యాంకరుగా ఉంది. ఎస్సార్‌స్టీల్‌కు ఇచ్చిన 15,431 కోట్లను తక్షణమే రికవరీకి యత్నిస్తోంది. ఈనెల 30వ తేదీలోపు రుణాలను అసెట్ కంపెనీలకు విక్రయిస్తామని ప్రకటించింది. ఇందుకోసం కొన్ని హాంకాంగ్ కేంద్రంగ ఆఉన్న రుణసంస్థలు, బాండ్ల ట్రేడింగ్ సంస్థ ఎస్‌సి లోవీ సంస్థలను సంప్రదించింది. ఈ సంస్థ ఇప్పటికే ఎస్సార్‌స్టీల్‌కు రుణం ఇచ్చింది. హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకులు సూచించిన మేరకు లోవీ సంస్థ రూ.900 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఇపుడు ఈ సంస్థను కొనుగోలుచేసేందుకు సంస్థకు ఇచ్చిన రుణాలను కొనుగోలు చేయడం ద్వారా వారు కంపెనీల్లో వాటాదార్లుగా మారతారు. ఇతర సంస్థలుసైతం ఇవేలం వేస్తే పాలు పంచుకునేందుకు సిద్ధం అవుతున్నారు. బ్యాంకులు, అసెట్ కంపెనీలు, ఎన్‌బిఎఫ్‌సిలు, ఆర్థిక సంస్థల నుంచి ఆసక్తికోరుతూ బిడ్లను ఆహ్వానించింది. బిడ్లు రిజర్వుధర 9588కోట్ల బేస్‌ధర వద్ద వచ్చాయి. 15శాతం కోత విధించి 11,308 కోట్లవరకూ ఆసక్తి చూపుతున్న బిడ్లు అందాయి. ఆర్సిలర్ మిట్టల్‌ప్రతిపాదనను ఆమోదించిన పక్షంలో ఎస్సార్ రుణం మొత్తం కంపెనీ భరిస్తుంది. ఎన్‌సిఎల్‌టికి నివేదించిన నాటినుండి 530 రోజులు గడువు కోరుతున్న ఎస్సార్‌స్టీల్‌ను ఎట్టిపరిస్థితుల్లో అయినా రికవరీ చేసేందుకు ఎస్‌బిఐ యోచిస్తోంది. 30వ తేదీ ఎస్‌బిఐ వేలం నిర్వహిస్తుండగా ట్రిబ్యునల్ జనవరి 31వ తేదీ తన ఉత్తర్వులు జారీచేస్తుందని అంచనా. రూయాస్‌కు చెందిన ఎస్సార్‌స్టీల్‌పై ప్రమోటర్ల పరిష్కార ఒప్పందం కూడా ఓ కొలిక్కి వస్తుందని అంచనా. ఎస్సార్ స్టీల్ వంటి పెద్దపెద్ద సైజు రుణాలు కేటాయింపులను తక్షణమే పరిష్కరించుకునేందుకు బ్యాంకర్లు ఇపుడు ప్రయత్నిస్తున్నాయి. ఎన్‌సిఎల్‌ఎటికి సైతం అప్పీలుచేస్తున్నాయి. అప్పీళ్ల కారణంగా రూ.17 కోట్లు వడ్డీనష్టం కూడా భారం అవుతున్నదని బ్యాంకర్లు చెపుతున్నారు. మొత్తం ఎస్సార్‌స్టీల్‌కు రూ.49వేల కోట్లకుపైబడి రుణాలను రికవరీ చేసేందుకు ఎస్‌బిఐ ముందునుంచే కసరత్తులు షురూ చేసింది.

దేశంలో నంబర్‌వన్ జిరోధా!

రోజుకు 30 లక్షల మంది ట్రేడింగ్

న్యూఢిల్లీ, జనవరి 19: దేశీయ మార్కెట్లలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కంపెనీల్లో ఆన్‌లైన్ డిస్కౌంట్ బ్రోకరేజ్ సంస్థ అయిన జిరోధా నంబర్ 1గా నిలిచింది. వ్యాపార నిర్వాహణలో అడ్డంకులను దాటేసి సేవలను అందించే ఈ జిరోదా ప్రస్థానం 2010లో ప్రారంభమైంది. బెంగళూరుకు చెందిన నితిన్ కామత్, నిఖిల్ కామత్‌ల ఆధ్వర్యంలో కేవలం ఐదుగురు ఉద్యోగులతో ప్రారంభించిన ఈ కంపెనీ కాలక్రమంలో ఎదుగుతూ, 1300మంది ఉద్యోగులతో, 8.47లక్షల యాక్టివ్ క్లైంట్లతో దినదిన ప్రవర్థమానమైంది. దేశంలో అతిపెద్ద బ్రోకరేజ్ సంస్థ అయిన ఐసిఐసిఐ సెక్యూరిటీస్‌ను తోసిరాజని దేశంలోనే అతిపెద్ద బ్రోకరేజ్ సంస్థగా అవతరించింది. జిరోధా వేదికగా ప్రతి రోజూ 30 లక్షల మంది ట్రేడింగ్ జరుపుతున్నారు. ప్రతి నెలా సగటున 50వేల నుంచి 75వేల ఎకౌంట్లు జిరోధా బ్రోకరేజ్ సంస్థలో చేరుతున్నాయి. 2010లో మొదలుపెట్టిన ఈ జిరోధా బ్రోకరేజ్ సంస్థ దేశంలోని తొలి డిస్కౌంట్ బ్రోకరేజ్ సంస్థగా ప్రారంభమైంది. మిగతా బ్రోకరేజ్ సంస్థలతో పోలిస్తే, డిస్కౌంట్ బ్రోకరేజ్ సంస్థలు వినియోగదారులకు కేవలం ట్రేడింగ్‌ను మాత్రమే చేసిపెడతాయి. డిస్కౌంట్ బ్రోకరేజ్ సంస్థలు వినియోగదారులకు రీసెర్చ్ సర్వీసులు, సలహాలు, కొనుగోలు, అమ్మకాల వంటివి ఇవ్వవు. కస్టమర్ల ట్రేడింగ్ ముగిసాక, స్వల్ప మొత్తంలోనే ఛార్జీలు వసూలు చేస్తాయి. ఫుల్ సర్వీస్ బ్రోకరేజ్ సంస్థలు మాత్రం తమ కస్టమర్లకు మార్కెట్ల స్థితిగతులపై సలహాలు, రికమండేషన్స్‌ను ఇస్తాయి. లో బ్రోకరేజ్ సుంకాలతో తొందరగా కస్టమర్లను ఆకట్టుకున్న కంపెనీ జిరోధా మత్రమే అని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. విశ్వసనీయత, పారదర్శకత వంటివి ఏ ఆర్థిక సేవల వ్యాపారానికైనా కీలకమని జిరోధా వ్యవస్థాపకుడు నితిన్ కామత్ అంటున్నారు. సరళీకృత విధానాలు, అతి తక్కువ సర్ ఛార్జీలు, అదనపు సేవల వంటి ఫీచర్లతో అతి తక్కువ కాలంలోనే ఇన్వెస్టర్లను ఆకట్టుకుంది జెరోధా. 2016 ఆర్థిక సంవత్సరంలో జెరోధాకు 61,970మంది వినియోగదారులు ఉండగా, 2019 ఆర్థిక సంవత్సరానికి ఆ సంఖ్య 84,7,016కు చేరింది.



మిగతా బ్రోకరేజ్ సంస్థల్లా కాకుండా జిరోధా తన వినియోగదారులకు ఫ్లాట్ రుసుము కేవలం రూ.20మాత్రమే వసూలు చేస్తుంది. మిగతా కంపెనీలు ట్రేడింగ్ విలువ, స్టాక్ ధరలకనుగుణంగా ఛార్జీలు వసూలు చేస్తాయి. గతంలో జిరోధా కంపెనీ రిటైల్ ఇన్వెస్టర్లకు సలహాలు, సూచనలు ఇవ్వకపోవడం ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ సమస్యకు పరిష్కారంగా కామత్ సోదరులు ట్రేడింగ్ కశ్చన్ అండ్ ఆన్సర్స్ పేరిట ఒక మాడ్యూల్‌ను ప్రారంభించారు. ఇది ఇన్వెస్టర్లు ఎంతగానో ఆకట్టుకుంది. జడ్ కనెక్ట్ పేరిట ఇంటారక్టివ్ బ్లాగ్‌ను కూడా వారు ప్రారంభించడంతో ఇన్వెస్టర్లు జిరోధా వైపు మొగ్గు చూపడం ప్రారంభించారు. దీంతో దేశంలోనే అతిపెద్ద బ్రోకరేజ్ సంస్థగా జిరోధా నిలిచింది. జిరోధా పేరు కూడా జీరో, రోధా సంస్కృత పదం నుంచి తీసుకున్నారు కామత్ బ్రదర్స్. రోధా అంటే అవరోధాలని, అవి జీరో స్థాయికి తీసుకురావడమే తమ వ్యాపారలక్ష్యం కాబట్టి, జిరోధా అన్న పేరును ఖరారు చేసామని కామత్ బ్రదర్స్ పేర్కొన్నారు. క్రమంగా తమ వ్యాపారాన్ని ట్రేడింగ్‌లో కొత్త ఆశలు తొక్కే విధంగా విస్తరించనున్నామని, ఇప్పటికే 10శాతం రుసుముతో అనేక సేవలను అందుబాటులోకి తెచ్చామని నిఖిల్ కామత్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా కాయిన్ అనే సేవలను ప్రారంభించింది. దీని ద్వారా నేరుగా వినియోగదారులు మ్యూచువల్ ఫండ్స్‌ను కొనుగోలు చేయొచ్చు. రానున్న రోజుల్లో మరో 5నుంచి 10 లక్షల కస్టమర్లను సంపాదించడమే లక్ష్యంగా పెట్టుకుంది ఈ కంపెనీ.

ఐడిఎఫ్‌సి మరో హెచ్‌డిఎఫ్‌సి అవుతోందా?

ముంబై, జనవరి 19: ఒకప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయిన ఐడిఎఫ్‌సి బ్యాంకు రానున్న రోజుల్లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తరహాలో ఫ్రంట్ లైన్ షేరుగా మారనుందా అంటే అవుననే అంటున్నారు ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్ మార్కెట్స్ అండ్ కార్పొరేట్ ఎఫైర్స్ ఈవిపి సంజీవ్ భాసిన్. ఐడిఎఫ్‌సి ఇటీవలే కేపిటల్ ఫస్ట్ సంస్థను విలీనం చేసుకున్న తర్వాత ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకుగా పేరు మార్చుకుంది. ఈ విలీనంపై సంజీవ్ భాసిన్ స్పందించారు. ఐడిఎఫ్‌సి, కేపిటల్ ఫస్ట్ విలీనం బ్యాంకింగ్ రంగంలో ఒక మంచి పరిణామ ంగా తెలిపారు. అంతేకాకుండా ఎంఎస్‌ఎంఇ అలాగే రిటైల్ లోన్స్ విభాగంలో రాణించేందుకు ఉపయోగపడుతుందని, అలాగే రెండు సంస్థలు పారదర్శకంగా ఉన్నట్లు తెలిపారు. కేపిటల్ ఫస్ట్ బుక్‌పరంగా అతిపెద్ద మార్కెట్ షేరు కలిగి ఉందని తెలిపారు. అంతేకాకుండా ఇరు సంస్థల మార్కెట్ క్యాప్ కూడా రానున్న రెండు సంవత్సరాల్లో రెండింతలు అవుతుందని, ఈ నేపథ్యంలోనే ఐడిఎఫ్‌సి బ్యాంకునకు కొనుగోలు రేటింగ్ ఇస్తున్నామని తెలిపారు. రానున్న రెండు సంవత్సరాల్లో ఈ ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు వ్యాపారం మరింత విస్తరించే అవకాశం ఉందని తెలిపింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకుల్లో కూడా మేనేజ్‌మెంట్ మార్పులను మార్కెట్ స్వాగతించిందని, ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ కూడా మేనేజ్‌మెంట్ కూర్పుతో ముందుకు వచ్చిందని బ్యాంకు ఎండి, సిఇఒ వైద్యనాథన్ అనుభవం ఉన్న స్కిల్డ్ వ్యక్తని తెలిపారు. అంతేకాకుండా రానున్న ఐదేళ్ల కాలవ్యవధిలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ మరో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుగా మారినా ఆశ్చర్యపోనవసరం లేదని తెలిపారు.



ఇద్దరు పిఎన్‌బి ఇడిల తొలగింపు!

న్యూఢిల్లీ, జనవరి 19: పంజాబ్‌నేషనల్ బ్యాంకుకు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను తొలగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. నీరవ్ మోడీ, మెహుల్‌చోక్సీలకు సంబంధించిన 13వేల కోట్ల కుంభకోణంతో ప్రమేయం ఉందన్న ఆరోపణలపైజరిపిన అంతర్గత విచారణమేరకు కేంద్రం ఈనిర్ణయం తీసుకుంది. సంజీవ్ షారన్, కె.వీరబ్రహ్మాజీరావులను ఈకుంభకోణంలో ప్రమేయం ఉందన్న ఆర్పోణలపై తొలగించింది. ఈ తొలగింపులను పిఎన్‌బి స్టాక్‌ఎక్ఛేంజీలకు సైతం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం కార్యాచరణపై ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. ఈ తొలగింపును బ్యాంకు ఉద్యోగులసంఘం ప్రధాన కార్యదర్శి వెంకటాచలం స్వాగతించారు. 1970లో అమలు కు వచ్చిన జాతీయ బ్యాంకుల నిర్వహణ, అనామతు కేటాయింపుల పథకం పరిధిలో వచ్చిన చట్టం మేరకు మొట్ట మొదటిసారి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు ఇడిస్థాయి అధికారులపై చర్యలు తీసుకున్నది.



2018 జులై 3 కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం షారన్, రావులకు సంజాయిసీనోటీసు జారీచేసామని, స్విఫ్ట్ వ్యవస్థను దుర్వినియోగం చేయడం ద్వారా బ్యాంకింగ్ కార్యకలాపాల్లో అధికార దుర్వినియోగంపై ఎందుకు చర్యలు తీసుకోరాదో వివరించాలని కోరారు. షారన్, రావులు వీటిపై సమాధానాలు ఇచ్చారు. బ్యాంకు బోర్డు ఇచ్చిన నివేదికను అనుసరించి వారిని విధులనుంచి తొలగిస్తున్నట్లు కేంద్రం తాజాగా వెల్లడించింది. అయితే రావు తొలగింపు మాత్రం ఢిల్లీ హైకోర్టులో ఉన్న పిటిషన్ పై విచారణ పూర్తయినతర్వాత అమలుకు వస్తుందని వెల్లడించింది. గతంలో దిగువస్థాయి సిబ్బందిని మాత్రమే ఈ కుంభకోణాల్లో బాధ్యులను చేసేవారని, ఇపుడు టాప్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం వల్ల ప్రభుత్వరంగ బ్యాంకింగ్ వ్యవస్థలో ఉన్నతాధి కారులు కూడా బాధ్యులేనన్న భావన ఏర్పడిందని వెంకటాచలం పేర్కొ న్నారు. అధికారులు చేసిన తప్పులు, అవినీతికి ఇకపై దిగువస్థాయి సిబ్బంది బలవడాన్ని ఎంతమాత్రం సహించబోమని వెంకటాచలం పేర్కొన్నారు.

ఆర్థికాభివృద్ధికి తగు చర్యలు ఆర్‌బిఐ గవర్నర్ హామీ

ముంబై, జనవరి 19: అన్ని రంగాలలో ఆర్థికాభివృద్ధి ఒక క్రమ పద్ధతిలో సాగేలా చేయడానికి అవసరమైన అన్ని చర్యలు గైకొంటామని ద్రవ్యోల్బణం, అభివృద్ధి రెండూ సమతూకంలో ఉండేలా చేస్తామని రిజర్వుబ్యాంక్ గవర్నర్ శక్తికాంతాదాస్ శుక్రవారం నాడు ప్రకటించారు. ఫిబ్రవరిలో జరగబోయే పరపతి విధానం సమావేశం ముందుగా డాటాను జాగ్రత్తగా పరిశీలించి విశ్లేషిస్తామని ఆయన అన్నారు. ఆర్థిక స్థిరత్వం సమకూరేలాగా అన్ని చర్యలు గైకొంటామని అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలను చేపడుతామని ఆయన అన్నారు. 25వ ఆర్‌బిఐ గవర్నరుగా పదవీబాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా అయన మాట్లాడారు. కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ అంతకముందురోజు మాట్లాడుతూ ప్రపంచంలోనే మంచి ఆర్థిక రేటు, వడ్డీరేటు కలిగిన దేశాలలో భారతదేశం ఒకటి అని అవి కొనసాగేలాగ చేస్తామని ఆన్నారు. ఇపుడు ఆర్‌బిఐ గవర్నర్ తదనుగుణమైన ప్రకటన చేశారు. ముడిచమురు వోడిదుడుకుల్లో వున్న సమయంలో వాటిని సక్రమంగా పర్యవేక్షించి సరియైన నిర్ణయాలు గైకోనవలసి వుంటుందని, అందకే ఆర్‌బిఐ ఆర్థిక పరిస్థితిపై ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నదని అని అన్నారు. బ్రిగ్జిట్ వ్యవహారంలో కూడా భారతీయ కంపెనీలు



ఆచీతూచి వ్యవహారించాలని ఆయన చెప్పారు. బ్యాంకుల విషయం గురించి మాట్లాడుతూ వాటి ఆస్తుల విషయంలో ఒక స్థిరత్వం వచ్చేలాగ నిరర్థక ఆస్తులు తగ్గేలాగ చర్యలు గైకోని వాటిలో కార్పొరేట్ గవర్నేన్స్ సక్రమంగా జరిగేలాగ చర్యలు చెపట్టాలని అన్నారు. ఇక నాన్‌బా ్యంకింగ్ ఫైనాన్షియల్ బ్యాంకింగ్ కంపెనీస్ విషయంలో కూడా తగిన చర్యలు గైకోనవలసి వుందని అన్నారు. లిక్విడిటీ సమస్య తీరేందుకు చర్యలు గైకొంటున్నట్టు చెప్పారు. దేశ ఆర్థిక పరిస్థితి స్థిరత్వానికి మార్కెట్ నుంచి 60వేలకోట్ల రూపాయలు సేకరించవలసి ఉన్నదని భవిష్యత్తులో అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్‌బిఐ గవర్నర్ తోలిసారి ప్రసంగంలో ద్రవ్యోల్బణం, పరపతి విధానం, లిక్విడిటీ సమస్యలను ప్రస్తావించి తగిన చర్యలు గైకోంటున్నట్లు చెప్పారు.

పట్టుదలే పెట్టుబడిగా రిలయన్స్ అంబానీ!

అంచలంచెలుగా ఎదిగిన అపర కుబేరుడు

న్యూఢిల్లీ, జనవరి 19: ప్రపంచంలోనే అపర కుబేరులలో ఒకరు అయిన రిలయన్స్ అధినేత ధీరుబాయ్ అంబానీ. దేశం కానీ దేశంలో ధీరుబాయి అంబానీ పెట్రోల్ బంక్‌లో కార్మికుడిగా విధులు నిర్వహించారు. అక్కడ నుంచి స్వదేశానికి వచ్చేసరికి ఆయనవద్ద రూ.500 మాత్రమే ఉన్నాయి. అదే ఆయన పెట్టుబడి. కేవలం అంతచిన్న పెట్టుబడి పెట్టి సరిపెట్టుకొంటే ఇలా ఈ రోజు మనం ఈయన గురించి తెలుసుకొనే వాళ్లం కాదు. కానీ ఏ చిన్న పెట్టుబడికి పట్టుదల ఉండాలి. ఆ పట్టుదలనే ధీరుబాయిని పాలిస్టర్ ప్రిన్స్‌గా నిలిపింది. ప్రపంచంలోనే అపర కుబేరులలో ఒకరిగా గద్దెనెక్కించింది. మనం అందరం అనుకున్నట్లు ధీరుబాయి పుట్టుకతోనే ధనవంతుడు కాదు. అతడు సాధారణ బడిపతులు కొడుకు. ధీరుబాయి అసలు పేరు ధ్రిజలాల్ హీరాచంద్ అంబానీ, గుజరాత్ రాష్ట్రంలో జన్మించాడు. తండ్రి బడి పంతులు ఐనా ధీరుబాయికి చదువు పెద్దగా అబ్బలేదు. ఎలాగోలా హైస్కూల్ వరకు పూర్తిచేసి ఇంకా చదువు మానేసాడు. చదువు మానేసాక అతని దృష్టి సంపాదన వైపు మళ్లింది. సంపాదన కోసం చిన్నాచితర పనులు కూడా చేశాడు. ఈ లోగా అదృష్టం కలిసి రావడంతో యెమెన్‌కి పెట్రోల్ బంక్‌లో పనిచేయడానికి వెళ్లాడు. ఎంత కష్టపడి చేసిన అంతగా ఫలితం ఉండేది కాదు. ఇలా లాభం లేదు అనుకోని 1957లో ముంబై వచ్చేశాడు. ముంబై చేరుకొనే నాటికి ఆయన చేతిలో రూ.500మాత్రమే ఉంది. ఆ స్వల్ప మొత్తంనే పెట్టుబడిగా దగ్గర బంధువు అయిన చంపక్ లాల్ దామినితో భాగాస్వామ్య వ్యాపారం ప్రారంభించాడు. విదేశాల నుంచి పాలిస్టర్ దారం ఎగుమతి, సుగంధ ద్రవ్యాలని ఎగుమతి చేసేవాడు. ముంబైలో బంధర్ ప్రాంతంలో చిన్న కార్యాలయం పెట్టుకున్నాడు. కార్యాలయంలో మూడు కుర్చీలు, ఒక టేబుల్ ఉండేవి. మొదట్లో ఇద్దరు అసిస్టెంట్స్‌ని పెట్టుకున్నాడు. వ్యాపారం త్వరగా వేగం పుంజుకుంది. సొంతంగా ఏదన్నా చేయాలి అనే ఆలోచన ఉన్న అంబానీ 1965లో దామనితో భాగస్వామ్య నుంచి బయటకు వచ్చేశాడు. రిస్క్ తీసుకోవడానికి ఏ మాత్రం వెనకడుగు వేయలేదు. దామనితో భాగస్వామ్యం నుంచి బయటకి వచ్చేసిన తర్వాత కూడా పాలిస్టర్ దరమును దిగుమతి చేస్తూ 1966లో రిలయన్స్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించాడు. గుజరాత్‌లోని నరోధలో కృత్రిమ మిల్‌ను నెలకొల్పాడు. 1975 విమల్ చీరలు, సూటింగ్స్, షర్ట్స్ ప్రారంభించాడు. విమల్ బ్రాండ్ విజయంతో ధీరుబాయి విస్తరణ వైపు దృష్టిసారించాడు. 1985రిలయన్స్ టెక్స్‌టైల్స్ ఇండస్ట్రీస్‌ను రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా మార్చారు. కొన్ని యేండ్లు గడచిన తర్వాత పెట్రోలియం రంగంలోకి అడుగుపెట్టారు. రెండు నెలలకి టెలిఫోన్ రంగంలోకి తర్వాత రిలయన్స్ గ్యాస్ ప్రారంభించారు. అదే కాలంలో గుజరాత్‌లో అతిపెద్ద పెట్రోల్ కాంప్లెక్స్ నిర్మించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, రిలయన్స్ పెట్రోలియం లిమిటెడ్ 2001 నాటికి భారత్‌లోనే అగ్రగామి కంపెనీస్‌గా నిలతొక్కుకున్నాయి. రిలయన్స్ వేగం పెంచుకుంటున్న సమయంలోనే 1986లో ధీరుబాయి తొలిసారిగా బ్రెయిన్‌స్ట్రోక్‌కి గురయ్యారు. దాంతో చాలా వరకు బాధ్యతలను కొడులు అయిన ముఖేష్ అంబానీ, అనిల్ అంబానీకి అప్పగించాడు. రిలయన్స్ విజయం సాధిస్తున్న సమయంలోనే 2002లో మరోసారి బ్రెయిన్ స్ట్రోక్‌కి గురయ్యారు. ముంబైలోని బీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ 2002 జులై 6న తుదిశ్వాస విడిచారు. ధీరుబాయి మరణం తర్వాత ముఖేష్, అనిల్ మధ్య గొడవలు తలెత్తడంతో రిలయన్స్ సామ్రాజ్యం రెండుగా వీడిపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ముఖేష్ అంబానీ చూసుకోగా, రిలయన్స్ ఎడిఎ గ్రూప్ అనిల్ అంబానీ చూసుకుంటున్నారు.



పేరుకే చిన్న ఫండ్..

లాభాలు మాత్రం 21.25% అప్!!

న్యూఢిల్లీ, జనవరి 19: క్వాంట్ మనీ మేనేజర్స్ అనే సంస్థ నుంచి వచ్చని క్వాంట్ టాక్స్ ప్లాన్ గత మూడేళ్ల కాలానికి దాదాపు 17శాతం లాభాలను అందించింది. మిగతా టాక్స్ సేవింగ్ మ్యూచువల్ ఫండ్స్ కంటే ఇది అత్యంత ఎక్కువ లాభార్జనను ఇచ్చింది. ప్రస్తుతం టాక్స్ లాభాలుఎండింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఇన్వెస్టర్లు టాక్స్ సేవింగ్ కోసం మ్యూచువల్ ఫండ్స్‌ను వెదుకుతారు. లాస్ట్ మినిట్ ఇన్వెస్ట్‌మెంట్స్ కొరకు మార్కెట్‌ను జల్లెడ పడతారు. మార్చి ఎండింగ్ నాటికల్లా లాభాలు దాఖలు చేయాల్సి రావడమే ఇందుకు కారణం. గత 5 ఏళ్లుగా ఈ క్వాంట్ టాక్స్ ప్లాన్ అద్వితీయమైన ఫలితాలను వెల్లడించడంతో ఇప్పుడు ఇన్వెస్టర్లు ఇటు వైపు ఆసక్తిగా చూస్తున్నారు. ఎస్కార్ట్స్ గ్రూప్‌కు చెందిన ఈక్విటీ సంస్థ: ఢిల్లీకి చెందిన క్వాంట్ మనీ మేనేజర్స్ దేశంలో ఈక్విటీ రుణ పథకాలను నిర్వహిస్తున్న కంపెనీగా పేరు గాంచింది. ఈ కంపెనీ ట్రాక్టర్లు, మోటార్ వాహనాల తయారీ సంస్థ ఎస్కార్ట్ లిమిటెడ్‌కు చెందినదే. గతంలో ఎస్కార్ట్ అసెట్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌గా పిలవబడేది. 1995లో ఎస్కార్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ ద్వారా ఈ కంపెనీని స్థాపించారు. అయితే దేశంలో మొత్తం మ్యూచువల్ ఫండ్ సంస్థలన్నీ ముంబై ప్రధాన కేంద్రంగా పనిచేసేది. ఈ కంపెనీ ఒక్కటే ఢిల్లీ కేంద్రంగా పనిచేసేది. మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ కార్పస్ విలువ రూ.23.61ట్రిలియన్లు ఉంటే, ఎస్కార్ట్ ఫండ్ కంపెనీ కార్పస్ ఫండ్ ఇండస్ట్రీ మాత్రం కేవలం రూ.200కోట్లుగా ఉండేది. దేశంలోనే అత్యంత చిన్న ఫండ్ మేనేజర్‌గా ఈ సంస్థ తన కార్యకలాపాలను నడిపేది. 2015లో ఎస్కార్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో క్వాంట్ గ్రూప్‌కు చెందిన సందీప్ టాండస్ 9శాతం వాటాలను కొనుగోలు చేశారుఎ. 2017లో ఎస్కార్ట్ గ్రూప్ ఫండ్ మేనేజ్‌మెంట్ వ్యాపారంలో నుండి బయటకు రావడంతో అప్పటి నుంచి టాండన్ గ్రూప్ ఈ కంపెనీని టేకోవర్ చేసింది. 2018 మార్చి నుంచి క్వాంట్ మనీ మేనేజర్స్‌గా పేరు మార్చుకున్న ఈ సంస్థ శరవేగంగా వృద్ధి చెందింది. ఫండమెంటల్స్, వార్షిక నివేదికలు వంటి వాటిని శోధించడం, విశ్లేషించడం కోసం ఏకంగా మల్టిపుల్ డేటా పాయింట్లను అభివృద్ధి చేసింది. ఈ డేటా విశ్లేషణ ఆధారంగా గత 2018 డిసెంబరులో తన వద్ద ఉన్న హెచ్‌డిఎఫ్‌సి హోల్డింగ్స్‌ను పూర్తిగా వదిలించుకుంది. ఇదే సమయంలో ఇతర ఈక్విటీ ఫండ్స్ మాత్రం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు షేరును అట్టేపెట్టుకున్నాయి. 2018 చివరి నాటికి హెచ్‌డిఎఫ్‌సి షేరు క్షీణించడం మిగతా మ్యూచువల్ ఫండ్ కంపెనీలు నష్టపోయినా, క్వాంట్ మనీ మేనేజర్స్ మాత్రం లాభాల్లో కనబడింది. అక్టోబర్ 2018లో మాత్రం తన కార్పస్‌లో 2.98శాతం మొత్తం హిందుస్థాన్ యూనిలీవర్‌లో పెట్టుబడి పెట్టింది. నవంబరు 2018లో హిందుస్థాన్ షేర్లను విక్రయించి, తిరిగి డిసెంబరులో కార్పస్ ఫండ్ నుంచి 5.16శాతం మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టింది. మా డేలా పాయింట్ల విశ్లేషణకు అనుగుణంగానే తాము షేర్లు కొనడం కానీ, అమ్మకా కానీ చేస్తామని, అదే మా ప్రాఫిట్ రహస్యమని టాండన్ పేర్కొన్నారు. ఒక షేరు మీద పెట్టుబడి పెట్టడానికి గానీ, కొనుగోలు చేయడానికి, అమ్మకానికి అంశాలను పట్టించుకోమని, తమ ఇన్వెస్టర్లకు లాభాలను పంచాలన్న దానిపైనే మేము దృష్టిపెడతామని సందీప్ టాండన్ అన్నారు.





అమెరికాలో భారత సంతతి వ్యక్తికి కీలక పదవి!




వాషింగ్టన్, జనవరి 19: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ యంత్రాంగంలో మరో భారత సంతతి అమెరికన్‌కు కీలక పదవి లభించనుంది. ప్రముఖ ఆర్థికరంగ నిపుణుడు ప్రేమ్ పరమేశ్వరన్(50) 'ఏషియన్-అమెరికన్స్, పసిఫిక్ ఐలాం డర్స్ అడ్వైజరీ కమిషన్'లో సభ్యుడిగా నియమించేందుకు ట్రంప్ అంగీకరిం చినట్లు అధ్యక్ష భవనం వైట్ హౌస్ తెలిపింది. న్యూయార్క్‌లో స్థిరపడ్డ పరమేశ్వరన్ ప్రస్తుతం ఈరోస్ ఇంటర్‌నేషనల్ సంస్థ ఉత్తర అమెరికా విభాగం అధ్యక్షుడిగా, గ్రూప్ సీఎఫ్‌వోగా పని చేస్తున్నారు. ఇండో-అమెరికన్లతో పాటు అగ్రరాజ్యంలో స్థిరపడ్డ పసిఫిక్ ద్వీనవాసుల ఆరోగ్యం, విద్య, ఆర్థిక వృద్ధిని మెరుగుపర్చేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఈ సలహా కమీషన్‌ను తొలుత ఏర్పాటు చేశారు. ఇందులో వాణిజ్యం, ఆరోగ్యం, విశ్వ విద్యాలయాల, ఎన్జీవోలు సహా వేర్వేరు రంగాలకు చెందిన నిపుణులు సభ్య లుగా ఉంటారు.

మైనింగ్ కేసులో ఈడీ సమన్లు!

న్యూఢిల్లీ, జనవరి 19: యూపి అక్రమ మైనింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణకు ముమ్మరం చేసింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ఐఎఎస్ అధికారిణి బి. చంద్రకళ, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), ఎమ్మెల్సీ రమేశ్ కుమార్ మిశ్రాతో పాటు మరో ఇద్దరికి సమన్లు జారీ చేసింది. ఈడీ విచారాణధికారి ఎదుట జనవరి 24, 28న హాజరుకావాలని చంద్రకళ, రమేశ్ మిశ్రాలను ఆదేశించారు. మిగిలిన ఇద్దరు అదికారులకు వచ్చేవారం సమన్లు జారీ చేస్తామని పేర్కొంది. 2012-16 మధ్యకాలంలో యూపీలోని హామీర్పూర్ జిల్లాలో అక్రమ మైనింగ్ జరిగినట్లు సీబీఐ కేసు నమోదు చేసింది అప్పట్లో యూపీ సీఎంగా ఎన్న అఖిలేష్ యాదవ్ తన వద్ద గనుల శాఖను అ ట్టిపెట్టుకున్నారనీ, అనుమతుల జారీలో నిబంధనలు ఉల్లంఘించారని సీబీఐ ఆరోపించింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా అక్రమ నగదు చెలామణి చట్టం(పీఎంఎల్‌ఏ) కింద ఈడీ క్రిమినల్ కేసు నమోదు చేసింది. మైనింగ్ అనుమతుల జారీకి నిందితులు అందుకున్న సొమ్ము హవాలా మార్గాల ద్వారా వచ్చిందా? అనే కోణంలో ఈడీ దర్యాప్తు చేస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి. విచారనలో భాగంగా నిందితుల స్థిర, చరాస్తులను జప్తు చేసి విషయాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.


బర్గర్‌కోసం క్యూలో ప్రపంచ కుబేరుడు బిల్‌గేట్స్



వాషింగ్టన్: బిల్‌గేట్స్.. సాఫ్ట్ వేర్ ప్రపంచం లో ఈ పేరు చిర పరిచితం. మైక్రోసాఫ్ట్ అధినేత అయిన గేట్స్ ప్రపంచ కుబేరుల్లో ఒకరు. ఆయన ఏదైనా కావాలను కుంటే చిటికెలో ఆయన ముందు ప్రత్యక్షమవుతుంది. శాసించే స్థాయిలో ఉన్న అటువంటి వ్యక్తి ఓ బర్గర్ షాపు ముందు క్యూలో నిల్చుం టే.. వినడా నికే ఆశ్చర్యంగా ఉంది కదా! అయినా ఇది నిజం.ఓ బర్గర్ దుకాణం వద్ద ఆయన ఓ సాధారణ వ్యక్తిలా క్యూలో నిల్చున్న ఫొటో ఇప్పు డు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఏమాత్రం దర్పం లేకుండా, ఓపిగ్గా తన వంతు కోసం ఎదురుచూస్తున్న ఆయన నిరాడంబరతకు నెటిజన్లు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే దానికి ఆయన పర్యాయపదమంటూ ప్రశంసిస్తున్నారు.

నేను ఢిల్లీలో స్థిరపడాలనుకోవడం లేదు!:

నగర వాయు కాలుష్యంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి!



ఢిల్లీ, జనవరి 19: ఢిల్లీ గ్యాస్ చాంబర్‌లా తయారైందని, ఇక్కడ ఉండక పోవడమే బెటరని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్ర అన్నారు. తానైతే ఢిల్లీలో ఉండాలనుకోవడం లేదని పేర్కొన్నారు. రోజు రోజుకు ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోతోందని, సాయంత్రం వేళ ఇది మరింత ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశా రు. వాయు కాలుష్యం, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, నివారణకు తీసుకోవాల్సి న చర్యలు అమలుకాకపోవడం పై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఢిల్లీలో వాయు కాలుష్యానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా ఆయనీ వా ్యఖ్యలు చేశారు.తన వరకు వస్తే ఇక్కడ స్థిర పడాలనుకోవడం లేదని జస్టిస్ అరుణ్ మిశ్ర తెలిపారు. ఢిల్లీలో జీవించడం కష్టంతో కూడుకున్న పని అని వ్యాఖ్యా నించారు. ఇక్కడి కాలుష్యం జీవించే హక్కును తీవ్రంగా దెబ్బతీస్తోందని జస్టిస్ అరుణ్ మిశ్ర, జస్టిస్ దీపక్ గుప్తాలతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. శుక్రవారం ఉదయం కూడా తను ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినట్లు జస్టిస్ అరుణ్ మిశ్ర పేర్కొన్నారు.

మంచు చరియలు పడి ఐదుగురు మృతి!

శ్రీనగర్, జనవరి 19: కశ్మీర్‌లోని లడఖ్ పరిధిలో ఖర్దంగ్‌లో శుక్రవారం మంచు చరియలు విరిగిపడి ఐదుగురు మృతి చెందగా మరో ఐదుగురు గల్లంతయ్యారు. ఉదయం ఏడు గంటల ప్రాంతంలో 10 మందితో ప్రయాణిస్తున్న ఓ ట్రక్కు ఖర్దంగ్‌లాకు చేరుకుంది. ఈదే సమయంలో ఆ ట్రక్కు మీదుగా ఒక్కసారిగా మంచుతో కూడుకున్న కొండ చరియలు విరిగి పడటంతో ట్రక్కులో ప్రయాణిస్తున్న ఐదుగురు మరణించారు. మరో ఐదుగురి జాడ తెలియలేదు. శిథిలాల్లో కూరుకుపోయిన మృతదేహాలను వెలికి తీశారు. కనిపించకుండా పోయిన వారికోసం సహాయక చర్యలు చేపట్టినట్లు బోర్డర్ రోడ్ల ఆర్గనైజేషన్ అధికారులు మీడియాకు వెల్లడించారు.

పెళ్లి పత్రికపై 'ఓటు వేయండి'

న్యూఢిల్లీ,జనవరి 19: రాజకీయ పార్టీల మీద అభిమానం కొన్ని సార్లు హద్దులు దాటుతుందని చెప్పడానికి ఉదాహరణే ఈ పెళ్లి పత్రిక. త్వరలో వివాహ బంధం ద్వారా ఒక్కటి కాబోతున్న హరియాణాకు చెందిన ఓ జంట ఆహ్వాన పత్రిక పై వచ్చే లోక్ సభ,విధాన సభ ఎన్నికలలో ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటు వేయండి. అదే మీరు మా పెళ్లికిచ్చే కానుక' అంటూ ముద్రించింది. ఈ విషయాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ సామాజిక మాధ్యమ విభాగానికి చెందిన వ్యూహకర్త అంకిత్ లాల్ ట్విటర్ ద్వారా వెల్లడించారు. వధూవరులిద్దరూ జశ్వీందర్ సింగ్, ఇంద్రజిత్ కౌర్‌లని ఆయన పేర్కొన్నారు. ఇదే తరహాలో ఆమ్ ఆద్మీ పార్టీ అధికార ప్రతినిధి కుల్దీప్ కద్యాన్ మరో ఆహ్వాన పత్రికను ట్విటర్‌లో పంచుకున్నారు. ఆ పత్రికలో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్,ఆప్ నాయకులు గోపాల్ రాయ్, నవీన్ జైహింద్‌ల చిత్రాలు ముద్రించారు. హరియాణాలో చాలా చోట్ల పరిస్థితి ఇలాగే ఉందని కద్యాన్ ఆ పత్రికను పోస్ట్ చేస్తూ వ్యాఖ్యానించారు. గత ఏడాది నవంబర్‌లో ప్రధాని మోడికి ఓటు వేయండి' అనే అక్షరాలు ముద్రించిన వివాహ ఆహ్వాన పత్రికలు సామాజిక మాధ్యమంలో చక్కర్లు కొట్టాయి. స్వచ్ఛ భారత్ లోగో,మోడీ చిత్రాలు ముద్రించిన ఆహ్వాన పత్రికలు కొన్నింటిని గతంలో ప్రధాని నరేంద్రమోడీ రీట్వీట్ చేసిన సందర్భాలున్నాయి.

2025లోపు రామమందిరం: భయ్యాజీ!

ప్రయాగ్‌రాజ్, జనవరి 19: అయోధ్యలో రామమందిర నిర్మాణం 2025లోపు పూర్తి అవుతుందని భావిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) జనరల్ సెక్రటరీ భయ్యాజీ జోషీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మందిర నిర్మాణం ప్రారంభించాలన్నారు. ట్రిపుల్ తలాక్ అంశంపై ఆర్డినెన్స్ తీసుకొచ్చినట్లుగానే మందిర నిర్మాణం కోసం ప్రభుత్వ ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు తర్వాత రామమందిర నిర్మాణంపై ప్రభుత్వం చర్యలు ప్రారంభిస్తుందని ప్రధాని మోడీ ఓ టీవీ ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించాకా భయ్యాజీ పైవిధంగా స్పందించారు.

సమైక్యభారత్ ర్యాలీతో బిజెపిలో కలవరం

మమత ర్యాలీలో యశ్వంత్ సిన్హా, అరుణ్ శౌరీ, శతృఘ్న సిన్హాల ధ్వజం



కోల్‌కతా జనవరి 19: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో కలవరం మొదలైంది. శనివారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి కోల్ కతాలో చేపట్టిన ర్యాలీకి బెజెపి వ్యతిరేక పార్టీల నాయ కులతో పాటు...బిజెపి సీనియర్ నేతలు అరుణ్ శౌరీ, యశ్వంత్ సిన్హా ,శతృఘ్న సిన్హా హాజరవడం. బెజెపి, మోడీ విధానాలను తప్పుబట్టడం, బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యమని చెప్పడంతో ఇప్పుడు చర్చనీ యాంశమైంది. తమ సత్తా చూపేందుకు ఏకమైన ప్రతి పక్షాలు మోడీ సర్కార్‌కు తమ సత్తా చూపించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమయ్యాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బిజెపియేతర పార్టీలను ఏకతాటిపైకి తెచ్చేందుకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేపట్టిన భారీ బహిరంగసభ విజయవంతమైంది.కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న యునైటెడ్ ఇండియా ర్యాలీకి అనేక రాష్ట్రాల నుంచి బిజెపిని వ్యతిరేకించే నాయ కులందరూ హాజరయ్యారు. దాదాపు 40లక్షల మంది కార్యకర్తలు ఈ మీటింగ్‌కు వచ్చినట్లు తృణమూల్ వర్గాలు తెలిపాయి. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగు తున్న ఈసభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహు ల్ గాంధీ మద్దతు తెలపగా వివిధ ప్రాంతీయ పార్టీలకు చెం దిన నేతలు హాజరయ్యారు. యూపి మాజీ సిఎం అఖిలేశ్ యాదవ్ (ఎస్‌పి), డిఎంకె చీఫ్ స్టాలిన్, బిజెపి మాజీ మంత్రి అరుణ్ శౌరి, బిజెపి మాజీ నేత యశ్వంత్ సిన్హా, బిజెపి రెబల్ నేత శతృఘ్న సిన్హా, లోక్‌తంత్ర జనతాదళ్ చీఫ్ శరద్‌యాదవ్, ఎన్‌సిపి అధినేత శరద్ పవార్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి, ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు, ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్, ఎన్సీ నేత ఒమర్ అబ్దుల్లా, ఫరూఖ్ అబ్దుల్లా తదితరులు 'యూనైటెడ్ ఇండియా బ్రిగేడ్' ర్యాలీలో భాగస్వాములయ్యారు. వీరితో పాటుగా పటేల్ హక్కుల నేత హార్ధిక్ పటేల్, జిగ్నేష్ మేవానీ వంటి యువ నేతలు కూడా పాల్గొన్నారు.

ర్యాలీకి హాజరైన బిజెపి నేతలు: అయితే బిజెపి సీనియర్ నేతలు, మాజీ కేంద్రమంత్రులు యశ్వంత్ సిన్హా, అరుణ్ శౌరీలు కూడా ప్రతిపక్షాల ర్యాలీకి హాజరవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. త్వరలో వీరిద్దరూ బిజెపికి గుడ్ బై చెప్పే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ర్యాలీలో బిజెపి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మాజీ కేంద్రమంత్రి అరుణ్ శౌరి. వేరే ఏ ప్రభు త్వం కూడా మోడీ ప్రభుత్వం చెప్పినన్ని అబద్దాలు ప్రజలకు చెప్పలేదన్నారు. మోడీ హయాంలో వ్యవస్థలు నాశనమయ్యాయని, కర్ణాటకలో ప్రస్తుతం జరుగుతు న్నదే... మధ్య ప్రదేశ్‌లో కూడ జరుగు తోందన్నారు. ఈ ర్యాలీ కేవలం ఒక వ్యక్తిని గద్దెదించేందుకు కాదని, మొత్తం బిజెపి విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయ న తెలిపారు. బజెపి అనుసరిస్తున్న ఐడియాలజీని ఓడించేందుకు తామం తా ముందుకు వచ్చినట్లు యశ్వంత్ సి టన్హా తెలి పారు. గత 56నెలలుగా భారత ప్రజాస్వామ్యం తీవ్ర ప్రభావానికి లోనైందన్నారు. మోదీ వికాశాన్ని తేలేదని, నాశనం తీసుకువచ్చారన్నారు. తనకు కోరికలు ఏమి లేవని, కేవలం బెజెపి ప్రభుత్వాన్ని నేలకూల్చడమే తన లక్ష్య మన్నారు. సబ్‌కా సాత్ సబ్ కా వికాస్ అన్నారు. కానీ ఆ నినాదంలో వికాశం లేదని కేవలం వినాశనమే ఉందన్నా రు.ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతిన్నదన్నారు. గణాంకాలతో ప్రభుత్వం ఆటలాడుతోంద న్నారు. శతృఘ్న సిన్హా మాట్లాడుతూ బిజెపి ఎంపిగా ఇక్కడకు రాలేదని చెప్పారు. యశ్వంత్ సిన్హా నాయకత్వంలో ఏర్పాటైన రాష్ట్ర మంచ్ తరుపున ర్యాలీకి హాజరైనట్టు వెల్లడించారు.

కాగ్ నివేదిక వచ్చేదాకా ఆగండి

రఫేల్ వ్యవహారంలో ఆరోపణల్ని తిరస్కరించిన ప్రభుత్వం


న్యూఢిల్లీ,జనవరి 19: రఫేల్ ఒప్పందంపై వివాదం చల్లారకపోవడంతో రక్షణ మంత్రిత్వశాఖ స్పందించింది. ఒప్పందానికి సంబంధించిన అన్ని దస్త్రాలను కాగ్‌కు అందుబాటులో ఉంచామని, జాతీయ ఆడిటర్ నివేదిక వచ్చేదాకా వేచి చూడటం మంచిదని పేర్కొంది. 126కు బదులుగా 36 రఫేల్ యుద్ధ విమానాలకే ఒప్పందం చేసుకున్నారని, ప్రతి విమానాన్ని



41శాతం అధిక ధరకు కొనుగోలు చేశారంటూ ఓ వార్తాపత్రికలో వచ్చిన కథనం వాస్తవాల పరంగా తప్పని పేర్కొంది. ఆ కథనంలో కొత్త అంశాలేమి లేవని, ఇప్పటికే అన్ని విషయాలపైన ప్రభుత్వం భిన్న వేదికలపై సమగ్రంగా సమాధానం ఇచ్చిందని, ఇటీవల పార్లమెంటులో రక్షణ మంత్రి బహిరంగ చర్చలోనే వివరించారని రక్షణశాఖ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ధరలు, వాణిజ్య ప్రయోజనాల వివరాల్ని సు ప్రీంకోర్టు కూడా పరిశీలించిందని, ఒప్పందంలో ఎలాంటి ప్రతికూల అంశాలని గుర్తించలేదని, దర్యాప్తునకు ఆదేశించేందుకు తిరస్కరించిందని వివరించారు. పత్రిక కథనంలో 2007 నాటి ధరల్ని 2016తో పోల్చి చూశారని,పెరుగుదల అంశాలను గుర్తించలేదని,దర్యాప్తునకు ఆదేశించేందుకు తిరస్కరించిందని వివరించారు. గతంలోని ఒప్పందాన్ని 2016లో 36 యుద్ధ విమానాల వ్యయంతో పోల్చడం సరికాదని వివరించారు.

ఒప్పందం విషయంలో అందరి అభిప్రాయాలు రికార్డు అయ్యాయని,సమ్మిళిత నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అంతర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల అనంతరమే ఒప్పందపై నిర్ణయాలు జరిగా యన్నారు. ఐరోపాకు చెందిన ఈఏడీఎస్ సంస్థ 20శాతం రాయితీలు ఇచ్చేందుకు ముందుకొచ్చిందన్న అంశంపై స్పందిస్తూ ... 2012 లో యూపీయే ప్రభుత ్వం కూడా ఆ సంస్థ తిరస్కరించిందన్నారు. దేశ ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకోని ఈ వివాదానికి స్వస్తి పలకడం మంచిదన్నారు.

దావోస్ సదస్సుకు అమెరికా దూరం!



వాషింగ్టన్, జనవరి 19: ప్రపంచం ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వార్షిక సదస్సుకు తాను హాజరు కావడంలేదని ఇప్పటికే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ... తాజాగా తన బృందం పర్యటననూ రద్దు చేశారు. ప్రభుత్వం పాక్షి కంగా మూతపడినందున ఈ నిర్ణయం తీసుకు న్నట్లు శ్వేతసౌధం మీడియా కార్యదర్శి సారా శాండర్స్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్విట్జర్లాండ్ టలోని దావోస్‌లో ఈనెల 21 నుంచి ఐదు రోజుల పాటు డబ్ల్యూఈఎఫ్ సమావేశాలు జరగనున్నాయి. మరోవైపు-ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ పెలోసీ విదేశీ పర్యటననూ ట్రంప్ రద్దు చేశారు.

కన్హయ్య చార్జ్‌షీట్‌పై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ జనవరి 19: జవహర్‌లాల్ నెహ్రూ స్టూడెంట్స్ యూనియన్ మాజీ నాయకుడు కన్హయ్యకుమార్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయడంపై ఢిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ న్యాయశాఖ అనుమతి లేకుండా చార్జ్‌షీట్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. కన్హయ్య కేసులు ఢిల్లీ హైకోర్టు శనివారం విచారించింది. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ క్యాంపస్‌లో 2016లో ఫిబ్రవరిలో చోటు చేసుకున్న పరిణామాలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు 1200పేజీల అభియోగపత్రాన్ని పాటియాలా హౌస్ కోర్టులో ఈనెల 14న దాఖలు చేశారు. పది రోజుల్లోగా న్యాయ విభాగం నుంచి అనుమతులు తీసుకరానున్నట్లు ఢిల్లీ పోలీసులు కోర్టుకు తెలిపారు. కన్హయ్య కుమార్‌పై పోలీసులు దేశద్రోహం నేరం కింద చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కన్హయ్యతో పాటు అప్పటి అతని సహచరులు ఉమర్ ఖలీద్, అనిర్బన్ భట్టాచార్యపై కూడా అభియోగాలు మోపారు. సిపిఐ నాయకుడు డి.రాజా కుమార్తె అపరాజితతో పాటు ఎఫ్ఐఆర్‌లో ఉన్న మరో 36మంది నేరం



చేశారనడానికి రుజువులు దొరకలేదని పోలీసులు పేర్కొన్నారు. పార్లమెంట్‌పై దాడి కేసులో అఫ్జల్ గురును ఉరి తీయడాన్ని నిరసిస్తూ మూడేళ్ల క్రితం జెఎన్‌యూ క్యాంపస్‌లో కన్హయ్య కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. అక్కడ భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారన్నది పోలీసుల అభియోగం.

మిలటరీ పోలీసు విభాగంలో మహిళలకు అరుదైన అవకాశం


రక్షణమంత్రి చరితాత్మక నిర్ణమయం: నిర్మలాసీతారామన్

న్యూఢిల్లీ, జనవరి 19: కేంద్ర రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మిలటరీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మహిళలకు కూడా ప్రవేశం కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. మిలటరీ పోలీసు విభాగంలో మహిళల శాతాన్ని 20కి పెరిగేలా అంచెలంచెలుగా ప్రయత్నిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ మేరకు రక్షణ మంత్రి ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ఆర్మీలో లైంగిక దాడులు, వేదింపులు వంటి కేసులను పరిష్కరిం చేందుకు వారి సేవలు ఉపయోగపడతాయని భావిస్తున్నామన్నారు. సేవారంగం లోకి ఎక్కువ మంది మహిళలను తీసుకురావాలనే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిర్ణయంలో భాగంగా రక్షణ దళాలలో మహిళా శక్తిని పెంచాలని రక్షణ శాఖ నిర్ణయించింది. ఏడాదికి సుమారు 52 మంది చొప్పున 800 మందిని మిలటరీ పోలీస విభాగంలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని రక్షణ శాఖ భావిస్తోంది. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ప్రజలను, ముఖ్యంగా మహిళలను ఎదుర్కొనేం



దుకు ఆర్మీలో మహిళా జవానుల అవసరం చాలా కనపడుతోందని, ఈ నేపథ్యంలో మహిళలకు కూడా అవకాశం ఇవ్వలని భావిస్తున్నట్టు గత ఏడాది ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆర్మీలో మహిళలు కొన్ని సేవలకు మాత్రమే పరిమితమవుతున్నారు. విద్య, వైద్య, న్యాయసేవలు, సిగ్నల్స్, ఇంజినీరింగ్ విభాగాల్లో సేవలు అందిస్తున్నారు.

లాలూ ప్రసాద్ యాదవ్‌కు బెయిల్ మంజూరు



న్యూఢిల్లీ జనవరి 19: ఐఆర్‌సిటిసి కేసులో రైల్వే మాజీ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు బెయిల్ మంజూరైంది. ఈకేసులో లాలూ ప్రసాద్ యాదవ్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ఢిల్లీ పటియాలా హౌస్ కోర్టు ప్రకటన చేసింది. రూ.లక్ష బెయిల్ బాండ్, ఒకరి పూచీకత్తుతో బెయిల్ మంజూరైంది. తన ఆరోగ్యం సరిగా లేనందున ఐఆర్‌సిటిసి రెండు కేసుల్లోనూ తనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాల్సిందిగా గతేడాది డిసెంబర్‌లో న్యాయమూర్తిని లాలూ ప్రసాద్ యాదవ్ అభ్యర్థించారు. దీనికి జనవరి 19లోగా సమాధానమివ్వాల్సిందిగా ఈడీ, సిబిఐలను ఆదేశించిన న్యాయమూర్తి...అంతవరకు లాలూకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిందితు లుగా ఉన్న లాలూ భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్‌లకు న్యాయస్థానం ఇప్పటికే సిబిఐ కేసులో రెగ్యులర్ బెయిల్‌ను, ఈడి కేసులో మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. రెండు ఐఆర్‌సి టిసి హోటళ్ల కాంట్రాక్టును ఓ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టడం వెనుక అక్రమాలు జరిగాయంటూ ఈడి, సిబిఐ వేర్వేరుగా కేసులను నమోదు చేశాయి. ఈకేసుల్లో అప్పటి రైల్వే మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌తో పాటు ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు తేజస్వీ యాదవ్, మరికొందరు నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే.

సాహస బాలలపై ఐసిసిడబ్ల్యూ కసరత్తు

న్యూఢిల్లీ,జనవరి 19: సాహస బాలల అవార్డుల అంశం గందరగోళంలో పడింది. ఇప్పటివరకూ అనుసరిస్తున్న విధానానికి భిన్నంగ కొత్త ప్రక్రియను తెచ్చింది. 1957 నుంచి జాతీయ సాహస బాలలను ఎంపికను చేపడుతున్న భారత బాలల సంక్షేమ మండలి (ఐసీసీడబ్ల్యూ)ను పక్కన పెట్టేసింది. ఈ స్వచ్ఛంద సంస్థ 'ఆర్థిక నిబద్ధత ను' ప్రశ్ని స్తూ ఢిల్లీ హైకోర్టు లో పిటిషన్ దాఖలు కావడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. విభిన్న అంశాల్లో అవిష్కరణలు, క్రీడలు,కళలు, సంస్కృతి,సంగీతం,సామాజిక సేవ విభా గాల్లో ప్రతిభ చూపిన బాలలకు ఏటా ఇచ్చే అవార్డుల్లోనే కొత్తగా సాహస విభాగాన్ని చేర్చి అందరికీ 'ప్రధా నమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' పేరిట అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపింది. దీని కింద అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 26 మంది చిన్నారు లను ఎంపిక చేసింది. వీరికి ఈ నెల 22న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా అవార్డులు అందజేయనున్నారు. ఐసీసీ డబ్ల్యూ కూడా ఈ ఏడాదికి సం బందించి 21 మంది సాహస బాలలను ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం వారిని మీడియాకు పరిచ యం చేసింది. ఈ ఏడాది అవార్డులకు సంబంధించి తమకు కేంద్ర ప్రభు త్వం నుంచి ఎటువంటి సమాచారం అందలేదని ఐసీసీ డబ్ల్యూ ప్రతినిదులు తెలిపారు.

మొదటి రెండేళ్లుఏం చేశారు? శివసేన



ముంబై,జనవరి 19: లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం మొదటి రెండేళ్లలోనే ఈ పనులన్నీ ఎందుకు చేయలేదని శివసేన పార్టీకి చెందిన పత్రిక సామ్నాలో సంపాదకీయంలో ప్రశ్నించింది. ఇటీవలి కాలంలో పలు విషయాల్లో భాజపాకు వ్యతిరేకంగా గళం విప్పుతున్న శివసేన..ఆ దిశగా మరో అడుగు ముందుకు వేస్తూ కేంద్రంలోని, రాష్ట్రంలోని భాజపా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల్ని ప్రశ్నించింది. ఎన్నికల కోడ్ రాబోతుందని తెలిసే పరిపాలనలో కీలక మార్పులు చేస్తున్నారని, మొదటి యేడాదిగానీ, రెండో యేడాదిగానీ, అధికారంలోకి రాగానే ఈ పనులు ఎందుకు చేయలేదని ప్రశ్నించింది. ఇప్పుడు తీసుకుంటున్న నిర్ణయాలన్నింటిని పలు కులాలు, సామాజిక వర్గాలు నిశితంగా గమనిస్తున్నాయని, వాటి ద్వారా లాభం కంటే వచ్చే ఎన్నికల్లో నష్టమే ఎక్కువగా ఉండొచ్చని అభిప్రాయపడింది. మహారాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రివర్గం తాజాగా వివిధ సంక్షే మ పథకాలకు రూ. 736 కోట్లు కేటాయించడం పైనా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రక టించిన రిజర్వేషన్లు అధికారంలోకి రాగానే ఇచ్చి ఉంటే ఆయా వర్గాలు ఇది వరకే లబ్ధి పొందేవని వ్యాఖ్యానించింది.

మెక్సికోలో ఇంధన పైప్‌లైన్ పేలి 20మంది మృతి

మెక్సికో సిటీ,జనవరి 19: మెక్సికోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఇంధన పైప్‌లైన్ పేలి 20మంది దుర్మరణం పాలయ్యారు. మరో 54 మందికి పైగా గాయపడ్డారు. పైప్‌లైన్ లీకవడంతో ఇంధనాన్ని తెచ్చుకునేందుకు సమీపవాసులు అక్కడకు వెళ్లారు. అదే సమయంలో పేలుడు సంభవించి పలు వురు సజీవదహనమయ్యారు. మెక్సికో సిటీలోని త్లాహులిల్‌పాన్ ప్రాంతంలో ఘటన చోటుచేసుకుంది. అధికారులు కథనం ప్రకారం...ఈ ప్రాంతంలోని పెట్రో దొంగలు పైప్‌లైన్‌ను పగలగొట్టారు. పైప్‌లైన్ లీకవుతున్న సమాచారం తెలియగానే స్థానికులు ఇంధనాన్ని తెచ్చుకునేందుకు అక్కడకు వెళ్లారు. బకెట్లు, క్యాన్లలో ఇంధనాన్ని నింపుకున్నారు. అయితే దురదృష్టవశాత్తు అదే సమయంలో పైప్‌లైన్ పేలడంతో పెను ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో 20 మంది సజీవ దహనమయ్యారు. మరో 54 మంది కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు హిడాల్గో స్టేట్ గవర్నర్ ఒమర్ ఫయద్ తెలిపారు.



సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి మంటలను అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. మెక్సికోలో ఇంధన చోరీలు తరచూ జరుగుతుంటాయి. ఘటన జరిగిన ప్రాం తంలోనూ ఇంధన చోరీ కోసం దొంగలు పైప్‌లైన్ పగలగొట్టినట్లు అధికారులకు ముందుగానే తెలుసకుని కొన్ని మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే దాన్ని సరిచేయక పోవడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకొన్నట్లు తెలుస్తోంది.రోజులపాటు పర్యటించాలని భావించారు. స్పీకర్ బృందం మరో గంటలో బయల్దేరుతుండగా ఆమె పర్యటనను రద్దుచేస్తూ ట్రంప్ సమాచారం పంపారు.





Career
విద్య-ఉపాధి-వికాసం



అంతరిక్షం
అంతులేని అవకాశాల కక్ష్య

ఒక చిన్న ఉపగ్రహాన్ని స్పేస్‌లోకి ప్రవేశపెట్టగానే ఇంత పెద్ద దేశం పండగ చేసుకుంటుంది. శాస్త్రవేత్తలను ప్రధాని ప్రశంసలతో ముంచెత్తుతారు. వేల కోట్ల ఖర్చు క్షణం క్షణం నరాలు తెగే ఉత్కంఠ.. అంతరిక్ష విజయంతో అందరిక్ష విజయంతో అందరిలోనూ ఆనందం. అలా విశ్వవీధిలోకి చేరిన శాటిలెట్ల సహకారంతోనే మన టివిలు, రేడియోలు, ఫోన్లు, విమానాలు.. ఇలా ఎన్నో పనిచేస్తుంటాయి. వీటి వెనుక ఎందరో పరిశోధకులు, ఎన్నో రకాల నిపుణుల కృషి ఉంటుంది. వారిలో ఒకరి ఆ ఉత్స వాల్లో భాగస్వాములు కావాలంటే అంతరిక్షాన్ని అర్ధం చేసుకోవాలి, పాలపుంతల పై పరీక్షలు రాయాలి. అప్పుడే ఆనంత విశ్వంలోని ఆపార ఆవకాశాలను ఆందిపుచ్చుకోగలుగుతారు. అందుకోసం స్పేస్ సైన్స్ కోర్సులు చదవాలి. భవిష్యత్‌లో అంతరొక్ష మొదలవుతుంది. ఎలాంటి విపత్తులు ఎదురైనా మానవాళి మనుగడను కాపాడేందుకు ఇతర గ్రహాల్లో అన్వేషణలు, భూమికి ప్రత్యామ్నాయ గ్రహాన్ని కనుగొనడం చాలా కీలకం. ఇందుకనుగుణంగా సన్నాహాలు చేస్తున్నారు. వీట న్నింటి కారణంగా అంతరిక్షరంగ ప్రాధాన్యం పెరుగుతోంది. భారత ప్రభుత్వం ఈ రంగానికి బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయిస్తోంది. 2022లో చేపట్టే మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్‌కురూ.10వేల కోట్లకు అమోదం తెలిపిం ది. ఈ యాత్రవల్ల దీర్ఘకాలంలో అనేక ఉద్యోగాలను సృష్టించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఎక్కవశాతం ఉద్యోగాలు పరిశ్రమల్లోనూ, మిగతావి విద్యాసంస్థల్లో వస్తాయని అంచనా. 2020లో ఒక మానవరహిత యాత్రనూ భారత్ చేపట్టనుంది. ఈ ఏడాది సంక్లిష్టమైన చంద్రయాన్ -2 సహా 32 అంతరిక్ష ప్రయోగాలు చేపట్టనున్నట్లు భారత అంతరిక్షసంస్థ- ఇస్రో ప్రకటించింది. స్పేస్ సైన్సన అంటే విశ్వం గురించి చేసే శాస్త్రీయ ఆధ్యయనం. ప్రత్యేకించి దీని కదలిక, పొజిషన్స్, పరిమాణం, కంపోజిషన్‌తోపాటు ఖగోళ వస్తువుల ప్రవర్తన గురించి పరిశోధనలు చేయడం. టివి, రేడియో, ఫోన్ సిగ్నల్స్, కార్లు విమానాలలో వాడే శాటిలైట్ నావిగేషన్లు అంతరిక్షంలోని ఉపగ్రభాలు మనకు పంపించే సమాచారం ఆధారంగానే పనిచేస్తున్నాయి. కార్లు మోటారు బైక్‌ల నుంచి వెలువడే కాలుష్యం కారణంగా ఓజోన్ పొర ఎలా దెబ్బతింటోంది? వాతావరణం, మహాసముద్రాలు, అడవులు, ఎడారులు, వివిధ మారుమూల ప్రాంతాల గురించి మనం తెలుకునే సమాచారమంతా శాటిలైట్లు పంపించేదే, వాతావరణ పరిస్తితులను ముందుగానే తెలుసుకుని ప్రకృతి వైపరీత్యాలను అంచనా వేయడంలోనూ ఉపగ్రహాలు కీలకపాత్ర పోషిస్తున్నియి.

ఏ కోర్సులు చేయటం మేలు?

1) ఈ రంగంలో స్తిరపడాలంటే ఇంటర్‌లో తప్పనిసరిగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ మేటిక్స్ సబ్జెక్ట్సను తీసుకోవాలి. జెఇఇ అడ్వాన ్స్‌డ్, జెస్ట్, సిఎస్ఐఆర్ నెట్ లాంటి ప్రవేశపరీక్షల ఆధారంగా కోర్సుల్లో చేరొచ్చు.

2) ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కాలవ్యవధి అయిదేళ్లు, ఫిజిక్స్ ప్రధానాంశంగా డిగ్రీ చేసి ఎంఎస్సీ ఫిజిక్స్, ఇంటిగ్రేటెడ ఎంఎస్సీ (ఫిజిక్స్) చేయొచ్చు.

30 బిఇ-స్పూస్ టెక్నాలజీ వ్యవధి నాలుగేళ్లు. అస్ట్రానమీ, అస్ట్రోఫిజిక్స్, కాస్మాలజీ, స్టెల్లార్ సైన్స్, ప్లానెటరీ సైన్స్ గురించి చదువుతారు. ఎర్‌క్రాఫ్ట నిర్మాణం, రూపకల్పనలో అభిరుచి ఉన్నవారు ఈ కోర్సులో చేరొచ్చు.

4) బిటెక్ ఎవియానిక్స్ ఇంజినీరింగ వ్యవధి నాలుగేళ్లు. విశ్లేషణ సామర్థ్యం, లాజికల్, రీజనింగ్ స్కిల్స్, గణితంలో నైపుణ్యం ఉన్నవారు ఈ కోర్సును ఆధ్యయనం చేస్తే కెవియర్ బాగుంటుంది.

5) బిటెక్ స్పూస్ టెక్నాలజీ కోర్సు నాలుగేళ్లు, సోలార్ సిస్టమ్, భూమి, ఇతర గ్రహాలు, అంతరిక్షం మొదలైన విషయాలను గురించి తెలుసుకుంటారు.

6) ఎంటెక్ క్రయోజనిక్ ఇంజనీరింగ్ రెండేళ్ల కోర్సు, బిఇ/బిటెక్ తర్వాత ప్రవేశపరీక్ష ఆధారంగా చేరొచ్చు.ఇది మెకానికల్, కెమికల్ ఇంజినీరింగ్‌ల కలయిక. రాకెట్ ప్రొపెల్షన్‌లో క్రయోజనిక్‌ది కీలకపాత్ర.

7) డిప్లొమా ఇన్ స్పెస్ టెక్నాలజీ వ్యవధి మూడేళ్లు. పదో తరగతివ తర్వాత చేయాలి. విద్యార్థులు ముథమేటిక్షి, ఎలక్ట్రానిక్స్, థర్మోడైనమిక్స్ సంబంధిత సబ్జెక్టులు ఆధ్యయనం చేస్తారు. ఈ కోర్సు పూర్తి చేసినవారు మాస్టర్ డిగ్రీలో చేరొచ్చు తేరలేదా రిసెర్చ్‌వైపూ వెళొచ్చు.

8) సర్టిఫికెట కోర్సు ఇన్ ఎయిర్ పొల్యూషన్ మెజర్‌మెంట్ అండ కంట్రోల ఇంజినీరింగ్ కాలవ్యవధి సంవత్సరం. ఇంటర్ (ఎంపిసి) తర్వాత చేయొచ్చు. జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఉంది.

నిరంతర కృషి అవసరం..

ఖగోళశాస్త్రం విశ్వం గురించి చేసే ఆధ్యయనం. మానవుడు దీని అధ్యయనంలో ఎంత పరిశోధన చేసినా తెలుసుకోవాల్సింది ఇంకా ఎంతో ఉంది. ఈ ప్రక్రియలో ఎన్నో వైవిధ్యమైన కోర్సులతో ఖగోళఖశాస్త్రం ముందజలో ఉంది. పరిశోధనా రంగంలో యువ మేధస్సుకు అనేక అవకాశాలను కల్పిస్తోంది. అంతుచిక్కని ఎన్నోప్రశ్నలకు సమాధానాలను తెలుపుతూ ప్రజలలోని మూఢనమ్మకాలను పారదోలడానికి కృషి చేస్తోంది. ఒక విద్యార్థి ఈ రంగంలో స్థిరపడాలనుకుంటే నిరంతర కృషి పట్టుదల, దూరదృష్లి, సహనం కలిగి ఉండాలి. దీనికి సంబంధిఒచి ఎన్నో జీతీయ అంతర్జాతీయ ప్రాజెక్టులు(టిఎంటి-థర్టీ మీటర్ టెలిస్కోప్, జిఎంటి-జెయింట్ మెజెలెన్ టెలిస్కోప్, ఎల్ఐజిఒ- లేజర్ ఇంటర్ ఫెరోమీటర్ గ్రావిటేషనల్-వేవ్ అబ్జర్వేటరీ) రానున్నాయి. కాబట్టి యువతకు ఖగోళశాస్త్ర పరిశోధన రంగంలో ఎన్నో అవకాశాలు వచ్చే అస్కారం ఉంది. ఆసక్తి ఉన విద్యార్దులు ఈ రంగాన్ని నిస్సందేహంగా ఎంచుకోవచ్చు.

ఆస్ట్రోనాట్స్: ఆస్ట్రోనాట కావడానికి సంబవధిత విభాగానికి చెందిన సైన్స్ లేదా మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ చేసి, తప్పనిసరిగా అనుభవం పొందిన పైలట అయి ఉండాలి. ఫిట్‌నెస్ ప్రమాణాలనూ పాటించాలి. ఇందుకు కఠినమైన శిక్షణ ఉంటుంది. వీరు అంతరిక్ష అన్వేషణ కార్యక్రమంలో పాల్గొంటారు.

స్పేస్ ఇంజినీర్స్: స్పేస్ ఇంజినీర్లు తమ సాంకేతిక నైపుణ్యంతో అంతరిక్ష యాత్రను విజవంతం చేస్తారు. వీరు స్పేస్ క్రాఫ్ట్స్, స్పేస్ వెహికల్, స్పేస్ వెహికల్, స్పేస్ సేష్టషన్లను రూపొందిస్తారు. అలాగే ఒక ఉపగ్రహ వాహనానికా కావాల్సిన వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తారు. దాని ప్రసార, కమ్యూనికేషన్నుఉ సులభతరం చేస్తారు.

స్పేస్ సైంటిస్ట్: అనేక విభాగాల్లోని శాస్త్రవేత్తలు స్పేస్‌సైన్స్‌లో శాస్త్రవేత్తలుగా మారొచ్చు. ఉదాహరణకి ఫార్మాలజీ శాస్త్రవేత్త స్పేస్ యాత్రలో అభించిన ఉల్కల లాంటి పదార్ధాలతో మందులను తయారు చేయడం.

టెక్నాలజిస్టు, టెక్నిషియన్స్: స్పేస్ సైంటిస్టులు ఇంజినీర్లు, వివిధ స్పేస ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణల నిర్యాణం, అభివృద్ధి వాటికి సంబంధించి పరీక్షలను జరిపినపుడు టెక్నాలజిస్టు, టెక్నీషియన్స్ సహాయపడతారు. వీరే కమ్యూనికేషన్ టెక్నీషియన్లు, కంప్యూటర్ ఎయిడోడ డిజైన్(సిఎడి) ఆపరేటర్స్, డ్రాఫ్టర్స్, ఎలక్ట్రిషియన్లు, ఉపగ్రహ సాంకేతిక నిపుణులు ఈ విభాగంలోకి వస్తారు.

అంతరిక్ష శాస్త్రవేత్తలు విశ్వవిద్యాలయాల్లో ఫ్యాకల్టీగా పిహెచ్‌డి విద్యార్థులకు కగైడ్‌గా పేపర్ల పబ్లిషర్‌గా, ఆకడమిక్ కమిటీల్లో సభ్యుడిగా, ప్రతిపాదనలను రాయడం, పబ్లికేషన్స్‌కుపేపర్లను కరిఫర్ చేసేవారిగా పని చేయవచ్చు. ఇవే కాకుండా ఆబ్జర్వేటరీస్, సైన్స్ మ్యూజియం, అంతరిక్ష పరిశోధన సంస్థలు మొదలైనవాటిలో ఆస్ట్రానమర్లు ఆస్ట్రోఫిజిస్టులుగా పని చేయవచ్చు.

స్పేస్ సైన్స్ నిపుణులు సాఫ్ట్‌వేర్ లేదా టెక్నాలజీకి సంబంధించిన వ్యాసాలు రాయడం, టెలిస్కోప్ డిజైనింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ స్పేస్ ల్యాబొరేటరీల్లో పనిచుయవచ్చు. వీటితో పాటు ఆర్‌అండ్‌డి కేంద్రాలు, మిలటరీ ఆపరేషన్స్‌లో స్పేస్‌క్రాఫ్ట్ రూపకల్పన సాఫ్ట్‌వేర్ లేదా టెక్నాలజీకి సంబంధించిన వ్యాసాలు రాయడం, టెలిస్కోప్ డిజైనింగ్, మ్యానుఫాక్చరింగ్ స్పేస్ క్రాఫ ్ట రూపకల్పన, సాఫ్ట్‌వెర్ అభివృద్ధి చేయవచ్చు. అలాగే స్పేస్ టూరిజం ఆపరేటర్లుగానూ ఉండొచ్చు.

ఇస్రో శాటిలైట్ సెంటర్, ప్రొపల్షన్ సిస్టమ్స్ సెంటర్‌లు అంతరిక్ష శాస్త్రవేత్తలకు పరిశోధనలకు అవకాశాలు కల్పిస్తున్నాయి. సైంటిస్టులకు వారి విద్యార్హత పనా తీరు సంస్థను బట్టి బేతనం ఉంటుంది. నైపుణ్యం బాగుంటే వేతనాలూ అధికంగానే ఉంటాయి.



వివిధ శాస్త్రాల విలువలు

.జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహంచడం ఉద్దేశమయితే, ఆ దిశగా ఒక్కో మెట్టునూ దాటడం లక్ష్యం. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం ఉద్దేశమయితే ఒక్క మజీలీనీ దిటడం స్పష్టీకరణం. విద్యా విధానం విద్యా లక్ష్యాల వైపు పయనిస్తు న్నపుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్మూక్ష బిందువే బోధన లక్ష్యం లక్ష్యాలను ఎంపిక చేసుకోవడం, సాధించిన దానిని మూల్యాంకనం చేసుకోవడం, బోధన ప్రక్రియలో కీలమైన అంశాలు స్పష్టీకరణలు లక్ష్యాలు తక్షణం సాధించవలసిన గమ్యాలను గురించే తెలిపినా, అవి విద్యార్థులు కచ్చితంగా చేసే పనులను గానీ దానిని సాధించడం ద్వారా విద్యార్థుల పై ప్రయోగిస్తాడు.

వాటిని విద్యార్థులపై ప్రయోగించడం ద్వారా విద్యార్థి ప్రవర్త నలో మార్పులను ఆశిస్తాడు విద్యార్థి ప్రవర్తన మార్పులరు తెలిపేవే స్పష్టీకరణలు స్పష్టీకరణలు విద్యార్థి అభ్యసనాన్ని ప్రవర్తన మార్పుల ద్వారా వ్యక్తం చేస్తాయి.



వివిధ శాస్త్రాల విలువలు

1) బౌద్ధిక విలువ 2) ఉపయోగాత్మక విలువ
3) వృత్తిపరమైర విలువ 4) నైతిక విలువ
5) సౌందర్య విలువ 6) సాంస్కృతిక విలువ
7) క్రమశిక్షణ విలువ 8) సృజనాత్మక విలువ
9) విరామకాల సద్వినియోగం .

1) సామాన్యశాస్త్ర విలువలు: బౌద్ధిక విలువ ఇది ఆలోచనన శీలతకు సంబంధించింది. శాస్త్రాధ్యయనం వల్ల కలిగే హేతువాద భావాలు, పరిసరాల పట్ల అవగాహన మనిషి ఆలోచన పరిధిని విస్తృతపరుస్తుంది. మానవుడిని గురించి, విశ్వంలో అతని స్థానాన్ని గురించి తెలుసుకోవాలనుకునే 'జిజ్ఞాస' ఏర్పడి విజ్ఞాన విస్తృతమవుతుంది.

2) ఉపయోగాత్మక విలువ: శాస్త్రాధ్యయనం ఎంతో ప్రయోజన కారి. ఆదిమ కాలంలో ఆకులు ఆలములతో పొద్దు వెళ్లబుచ్చుకున్న మానవుడు నేడు అంతరిక్షంలో కాలూమోపడానికి దోహదం చేసింది శాస్త్రాధ్యయనమే , అంతేకాదు ఈ నాటి జీవితం సుఖమయం కావడా నికి, మానవాళిని అతలాకుతలం చేసిన మొండి వ్యా ధ్యులపై పైచేయి సాధించడానికి శాస్త్ర జ్ఞానచే కారణం

3) వృత్తిపరమైన విలువ: డాక్టర్లుగానో, ఇంజినీర్లు గానో, ఉపాధ్యాయులుగానో వృత్తిలో ప్రవేశించి కొనసాగే పుష్టిని కలిగించేది శాస్త్రజ్ఞానమే, బ్యాంకింగ్ నుండి వ్యవసాయం వరకు శాస్త్రాధ్యయనానికి ఉండే వృత్తి విలువ పరిమితులు లేనిది.

4) నేతిక విలువ: మానవ జీవితంలో ఆత్యున్నత ప్రమాణాలు, సత్యం శివం సందరం అనేవి ముఖ్య మైనన సార్వత్రికమైన ప్రమాణాలు, సత్యవ కాని ఏ పదానికీ శాస్త్రం అంగీకరించదు, శాస్త్రం ఉపయోగకారి కాబట్టి ఇందులో శివం, ఉంది అలాగే మానవాళి అందమైన భవిత శాస్త్రాధ్యయనం పైనే ఆధార పడి ఉన్నందున ఇది సందరమైంది కూడా.

5) సౌందర్య విలువ: శాస్త్రజ్ఞు డి అన్వేషణలో ప్రకృతి మరిం త రమణీయంగా దర్శనమి స్తుంది. మూలకాలు సం యోగ పదార్థాలుగా రూ పొందడం, విత్తనాలు ఎది గి వృక్షాలుగా మారి పుష్పిం చి ఫలించడం ఇవన్నీ సౌం దర్యాన్ని తమలో నింపు కొ న్నవే. శాస్త్రాధ్యయనం వీటి గుట్టును విప్పి చూపుతుంది.సృ ష్టి రహస్యాలను అభినందించని శా స్త్రవేత్త ఉండడు ఐనిస్టీన్ చెప్పినట్టు"ఈ ప్రకృతిలో ఉన్న సమతా స్థితిని సమన్వయా న్ని క్రమాన్ని చూసి శాస్త్రజ్ఞలు ఆశ్చర్యంపొందుతారు.

6) సాంస్కృతిక విలువ: ప్రకృతిలో సహజీవనం చేయడం సంస్కృతి పరమావధి, దీనిని సాధించేందుకు శాస్త్రజ్ఞులు ఆశ్చర్యపోతారు"

7) క్రమశిక్షణ విలువ: ప్రకృతిలో ఒక క్రమం ఉంది, ప్రతి దృగ్విషయం లోనూ ఒక క్రమం ఉంది. శాస్త్రం ప్రకృతిలోని దృగ్విషయాలను, అవి అనుసరించే సూత్రాలనూ తెలుపుతుంది. అందువల్ల శాస్త్రాధ్య యనం విద్యార్థిలో క్రశిక్షణను అలవరుస్తుంది.

8)సృజనాత్మక విలువ : కొత్త విషయాలను కనుగొన డం, ఉన్న విషయాలను సరికొత్త కొత్త ఆలోచనలను పురికొల్పుతుంది. శాస్త్రవేత్తలందరూ సృజనాత్మకతను కలిగి ఉన్న వారే కావడం శాస్త్రధ్యయనం సృజనా త్మకతను కలిగి ఉందనడానికి నిదర్శనం.

9) విరామకాల సద్వినియోగం: విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకొంటే నిగరికత తెలిసినట్టే, విరామ కాలాన్ని సోమరిలా గడపడం ఒక పాపం. సోమరి పోతుల మెదడు దయ్యాల కొంప' అనేది మనకు తె లసిన సామేతే !

పర్యావరణ శాస్త్రంలోని అంశాలు



ఈ మధ్యకాలంలో విఆర్ఓ నుంచి సివిల్స్ వరకు పరీక్షల్లో పర్యావరణ అంశాలకు ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణం, ఆవరణ వ్యవస్థ, జాగ్రఫీమిళితంగా ఉండే ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి.

ప్రధానంగా దృష్టిసారించాల్సిన అంశాలు:

ఎకోటోన్, కోరల్ బ్లీచింగ్, కార ్బన్ ఫుట్‌ప్రింట్, ఫ్యూయల్ పావర్టీ వంటి జీవావరణ,పర్యావరణ సంబంధిత పదజాలంపై దృష్టి సారించాలి.

జల, వాయు, ధ్వని, నేల తదితర కాలుష్యాలు-కారకాలు, ప్రభావం, ఆమ్లవర్షాలు, ఫొటోకెమికల్ స్మాగ్, గ్రీన్‌హౌస్ వాయువులు, ఓజోన్ పొరకు రంధ్రం, వ్యర్థాల నిర్వహణ. జీవవైవిధ్యానికి సంబంధించి ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన ్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్) రెడ్ డేటాబుక్ బయోడైవర్సిటీ హాట్ స్పాట్స్. సహజ వనరుల పరిరక్షణ, జాతీయ పార్కులు, వన్య ప్రాణి సంరక్షణా కేంద్రాలు చిత్తడినేలలు, బయోస్పియర్ రిజర్వ్‌లు. పునరుతా ్పదక ఇంధనవనరులు, జీవ ఇంధనాలు, జీవ క్రిమి సంహారకాలు తదితరఅంశాలు. జీవావరణం పరంగా సున్నిత మైన పశ్చిమకనుమలు, హిమాలయాలకు సంబంధించిని అంశాలు. వాతావరణమార్పులు, కారణాలు, ప్రభావాలు, ఎదుర్కొనే చర్యలు, అంతర్జాతీయ సదస్సులు, ఒప్పందాలు తదితర అంశాలు. పర్యావరణ పరిరక్షణ చట్టం, జీవవైవిధ్య చట్టం తదితర ప్రధాన చట్టాల్లోని అంశాలు తెలుసుకోవాలి. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రొగ్రాం, గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ ఫెసిలిటీ, ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్ తదితర అంతర్జాతీయ సంస్థలు, కార్యాచరణ విభాగాలను తెలుసుకోవాలి. ఎన్‌సిఇఆర్‌టి, సిబిఎస్ఇ ఆరు నుంచి 12 తరగతుల పుస్తకాలను పూర్తిగా అధ్యయనం చేయాలి.

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:

vaarthacareer@gmail.co

కలసి పనిచేయండిలా..



ఈ ప్రపంచంలో ఏపని చేయాలన్నా ఇంకొకరి సహాయ సహకారాలు అవసరం. మనిషి సంఘజీవి. దానికి అనుగుణంగానే నడుచుకోవాల్సిని బాధ్యత మనందరిపై ఉంది, ఉండాలికూడా. అది చదువులో అయితేనేమీ ,ఇంటినిర్మా ణంలో లో కాని, ఉద్యోగ విధులు నిర్వర్తించడంలో గాని, మీ వ్యాపార అభివృద్ధికి కాని ప్రతీ ఒక్కరి సహాయ సహకారాలు మీకు అవసరం అవుతాయి.ఇలా సహాయ సహకారాలు అందిపుచ్చుకోవడం చిన్నతనం నుండే అలవడితే వారికి,వారి భవిష్యత్తుకి ఉపయోగకరంగా ఉంటుంది.దీనికిగాను పెద్దలు తాముచేస్తూ ంటే చూసి పిల్లలు నేర్చుకొని అనుకరిస్తారు. అందుకే పెద్దలు దీనిని తప్పక అలవరుచుకోవాలి. ఈ సహకారం అనేది రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి -బలవంతపు సహకారం కాగా రెండోది వాళ్లంతట వాళ్లే సహకరించడం. ఉద్యోగస్తులు లేదా ఇతరులు మనకు వాళ్లంతటవాళ్లు ఇష్టా నుసారంగా సహకరించినప్పుడు మంచి ఫలితాలు పొందగలం. చదువుకునే విద్యర్థులు కూడా తమ అనుమానాలను అన్నింటినీ ఉపాధ్యాయులన అడిగి నివృత్తి చేసుకునే అవకాశం ఉండదు.అలాంటప్పుడు తోటి వారినో లేక మనముందు సీనియర్స్‌నో అడిగి తెలుసుకోవల్సి వస్తుంది. దీనికిగాను తోటివారితో కలిసి ఉంటే ఇది సులువవుతుంది. సలహాలు సూచనలు అడిగి తెలుసుకోవడం వల్ల వారి అభిమానాన్ని చూరగొంటాం. మనం ఏస్థాయిలో ఉన్నాకూడా అందరితో కలిసి ఉండటం వల్ల అందరి అభిమానాన్ని పొందేవీలుంటుంది. అంతే కాకుండా అందరూ తమ వంతు సహాయస హకారాలను పొందవచ్చు. దీనివల్ల పనిభారం తగ్గడమే కాకుండా ఉత్సాహంగా పనిచేయ గలుగుతాం. మీరు ఉదాహరణకు ఏ కంపెనీనైనా లేదా వ్యాపారాన్న యినా తీసుకోండి. ప్రతీ పెద్ద కంపెనీ లేదా బిజినెస్ వెంట సహాయాన్ని అందించే ఇక ఉన్నతమైన టీమ్ ఉంటుంది. కాబట్టి మీ టీమ్‌ని మీరు ఉత్సాహపరచండి. వారిని హీరోల్లా ఫీల్ అవ్వనీయండి. వారిని స్వంత నిర్ణయాలు తీసుకునేటట్లు చేయండి. ఏ ఉద్యో గిని ఇతరుల ముందు అవమానపర చకండి. వాళ్ల నిర్ణయాలకు వాళ్లనే బాధ్యులుగా చేయండి. అప్పుడు వారి టీమ్ స్పిరిట్ వల్ల విజయలక్ష్మి వరిస్తుంది.

'పశ్చిమ' కలెక్టర్‌గా డాక్టర్ కాటంనేని భాస్కర్ ఆల్‌టైమ్ రికార్డు

- 94 సంవత్సరాల జిల్లా చరిత్రలో 65 మంది కలెక్టర్లు
- నాలుగున్నరేళ్లకు పైగా పనిచేసి రికార్డు సృష్టించిన భాస్కర్

ప్రభాతవార్త-ఏలూరు జనవరి19 ప్రతినిధి:డాక్టర్ కాటంనేని భాస్కర్, యువ ఐఎఎస్ ఆఫీసర్. అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల అమలులో పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపిన కలెక్టర్. తొమ్మిదిన్నర దశాబ్దాల చరిత్ర కలిగిన పశ్చిమగోదావరి జిల్లాకు నాలుగున్నర సంవత్సరాలకు పైగా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారు. జిల్లా చరిత్రలో ఇంతవరకు ఇంత సుదీర్ఘకాలం పాటు పనిచేసిన కలెక్టర్ ఎవరూ లేరు. సుమారు ఐదున్నర దశాబ్దాల క్రితం కె.సుబ్రహ్మణ్యం జిల్లా కలెక్టర్‌గా 1965 డిసెంబర్ నుంచి 1970 మే వరకు 4 సంవత్సరాల 5 నెలలు కలెక్టర్‌గా పనిచేసారు. ఇంతవరకు అత్యధిక కాలం జిల్లా కలెక్టరుగా పనిచేసినవారిలో సుబ్రహ్మణ్యందే రికార్డు. అలాంటిది డాక్టర్ కాటంనేని భాస్కర్ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్‌గా 2014 జూలై నుండి 2019 జనవరి వరకు 4 సంవత్సరాల 6 నెలలకు పైగా పనిచేసి ఆ రికార్డును అధిగమించి జిల్లా కలెక్టర్‌గా ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారు. 1925 సంవత్సరంలో పశ్చిమగోదావరి జిల్లా ఆవిర్భవించింది. 94 సంవత్సరాల కాలంలో సుదీర్ఘంగా కలెక్టర్ బాధ్యతలను నిర్వర్తించిన ఘనత డాక్టర్ కాటంనేని భాస్కర్‌కే దక్కుతుంది. 94 సంవత్సరాల జిల్లా చరిత్రలో 65 మంది కలెక్టర్లుగా విధులు నిర్వర్తించినప్పటికీ పరిపాలనలో సుదీర్ఘకాలం కలెక్టర్‌గా కొనసాగిన ఘనత భాస్కర్‌కే దకు ్కతుంది. ఇప్పటివరకు 4 సంవత్సరాల 5 నెలలు పనిచేసిన కె.సుబ్రహ్మణ్యం రికార్డును డాక్టర్ కాటంనేని భాస్కర్ అధిగమించారు. ఈయన బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నూతన విధానాలతో అధికార యంత్రాంగంతో కష్టపడి పనిచేసేలా కృషి చేసారు. ఏడాది కాలంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి కృష్ణా డెల్టా ఎడారిగా మారకుండా గోదావరి జలాలను అందించారు. దీనికోసం రాత్రింబవళ్లు కాలువగట్లపై తిరుగుతూ పనులు పూర్తి చేయడానికి కలెక్టర్ భాస్కర్ ఎంతో శ్రమించారు. వారం వారం పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇతర నీటి పారుదల ప్రాజెక్టుల కోసం అవసరమైన భూసేకరణ, డిజైన్లకు అనుమతులు పొందడంలో ఈయన ఎంతో శ్రమించారు. ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టి సత్వర ఫైళ్ల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. కాగిత రహిత పాలనకు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారు. బయోమెట్రిక్ హాజరు



విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి అందరిలో జవాబుదారీతనాన్ని పెంపొందించారు. పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ఇంటింట చెత్త సేకరణ, అందరికీ ఆరోగ్యం, కాన్పు సమయంలో మాతా శిశు మరణాలను గణనీయంగా తగ్గించడంలో వైద్య ఆరోగ్య శాఖలో నూతన పని విధానాన్ని అమలు చేసారు. ఇంటింట మరుగుదొడ్ల నిర్మాణంలో గ్రామీణ ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ డ్రైనేజీ విధానాన్ని అమలు చేయడంలో ఎంతో కష్టపడి పనిచేసారు. ప్రతీ పాఠశాలలోను కాంపౌండ్ వాల్, క్రీడా ప్రాంగణాలతో పాటు మౌలిక వసతులు కల్పించడమే కాకుండా నిజమైన ఫలితాల సాధన కోసం నిరంతరం సమీక్షలు నిర్వహించారు. పలు శాఖలను సమన్వయపరుస్తూ ఉపాధి హామీ పథకం కింద పల్లెల్లో ఒకవైపు పేదలకు ఉపాధి కల్పించడం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి పెద్దఎత్తున నిధులు రాబట్టడంలో కలెక్టర్ భాస్కర్ కీలకపాత్ర పోషించారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయడంలో కూడా ఆయన పడ్డ శ్రమ ప్రశంసనీయం, హాస్టల్స్‌లో అవినీతికి తావు లేకుండా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలుచేసి, పేద విద్యార్థినీ, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇతర సౌకర్యాలు సక్రమంగా అందించడంలో కూడా కలెక్టర్ భాస్కర్ కృషి ఎంతో ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు.రెండు కాదు అన్నింటిలోనూ పశ్చిమ గోదావరి జిల్లాను సమగ్ర అభివృద్ధి పథం వైపు నడిపించడంలో కలెక్టర్ డాక్టర్ కాటంనేని భాస్కర్ తనదైన ముద్ర వేసారు. ప్రస్తుతం నవ్యాంధ్రలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ జిల్లాకు బదిలీ కావడంతో ఆ జిల్లా అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కడం ఖాయమని భాస్కర్ పరిపాలన విధానం గురించి తెలిసినవారంతా ముక్తకంఠంతో అంటున్నారు.

పర్యాటక హాబ్‌గా ములుగు జిల్లా

- రూ.150 కోట్లతో పర్యాటక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన

వరంగల్‌రూరల్ జిల్లా జనవరి 19 (ప్రభాతవార్త,ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం నిధులతో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికోసం అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యాటక ప్రాంతాల్లో హరిత హోటళ్లు, యాత్రికులు బస చేసేందుకు కాటేజీలు నిర్మిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు రూ.150కోట్లకుపైగా నిధులతో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నట్లు పర్యాటకశాఖాధికారి యం.శివాజీ తెలిపారు. శుక్రవారం ప్రభావార్త,ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అమలు అవుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఇతర జిల్లాలతో పోల్చిచూస్తే వరంగల్ రూరల్ జిల్లాకు నిధులు తక్కువగా ఉన్నాయి. వరంగల్ రూరల్ జిల్లాలో పాకాల ప్రాంతం పర్యాటకులను ఎంతగానో అకట్టుకుంటుందన్నారు. అత్యధికంగా ట్రైబల్ టూరిజం ప్రాజెక్టు కింద ఒక్క జయశంకర్(భూపాలపల్లి) జిల్లాలో రూ.94కోట్లుపైచిలుకు నిధులతో



పనులు వేగవంతంగా సాగుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని వాజేడు మండలంలోని బొగతా జలపాతం వద్ద పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కొత్తగా రెస్టారెంట్ నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. హైదరాబాద్ తర్వాత రెండవ పెద్దనగరమైన వరంగల్‌లో కాళోజీ కళా క్షేత్రం కోసం రూ.50కోట్లు మంజూరు అయ్యాయని ఈపనులు సాగుతున్నట్లు చెప్పారు. ఖిల్లా వరంగల్ ఫోర్టులో రూ.3.30లక్షల నిధులతో పురావస్తు ప్రదర్శనశాల నిర్మానం తుదిదశకు చేరుకుందన్నారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వద్ద రూ.2కోట్లతో నిర్మాణం జరుగుతుందని, ఐనోలు వద్ద ,ధర్మసాగర్ వద్ద కొత్తగా హరిత హోటళ్లు నిర్మాణానికి స్థల సేకరణ జరిగిందని,ఇటీవలే ధర్మసాగర్ వద్ద అధికారులు సర్వే కూడా నిర్వహించినట్లు పర్యాటక శాఖ అధికారి పేర్కొన్నారు. వరంగల్ నగరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రకాళి దేవాలయం వద్ద బండ్ వర్క్ చురుగ్గా సాగుతున్నట్లు తెలిపార. రూ.50కోట్లతో వరంగల్ నగరంలో కాళోజీ కళాక్షేత్రం నిర్మాణం జరుగుతుందని,ఇందులో రెండు సమావేశాలు మందిరాలు, కాళోజీ ఫౌండేషన్‌కు ప్రత్యేకంగా గదిని నిర్మాణం జరుపుతున్నట్లు చెప్పారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యార్ లేక్ వద్ద ,పాలక వద్ద కొత్తగా హరిత హోటళ్లు నిర్మాణానికి ఇటీవలే అధికారులు పరిశీలించినట్లు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రూరల్ ప్రాంతాల్లో పర్యాటక ప్రాంతాలు దేశ,విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కాటేజీలు నిర్మాణం, ఇదేతరహాలో లక్షల సంఖ్యలో పాల్గొనే మేడారం సమ్మక్క,సారలమ్మ జాతర ప్రాంగణ వద్ద, ములుగు సమీపంలోని గట్టుమ్మవ వద్ద కొత్తగా పర్యాటకులకు కాటేజీలు నిర్మాణదశలో ఉన్నాయి. ఎంతో చారిత్రిక నేపథ్యం కలిగిదన రామప్ప దేవాలయ ం వద్ద రూ.3.26కోట్లతో కాటేజీలు నిర్మాణం అవుతున్నాయి. మరో పర్యాటక ప్రాంతమైన లక్నవరం వద్ద రూ.5కోట్లతో కొత్తగా ఉయ్యాల వంతెన పూర్తి చేశారు. ఇటీవలే ఈప్రాంతాన్ని పర్యాటకశాఖ యం.డి. మనోహర్ పర్యటించి వెళ్లారు. ఇలావుంటే కొత్తగా ఏర్పడే ములుగు జిల్లాలో అత్యధికంగా పర్యాటక ప్రాంతాలు ఉన్న జిల్లా కానుంది. ములుగు టూరిజం హబ్‌గా పేర్కొనవచ్చు. ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగిన రామప్ప దేవాలయం, తాడ్వాయి అభయారణ్యం, లక్నవరం చెరువు,ఆసియా లోని అతిపెద్ద జాతరలో ఒకటైన మేడారం కూడా ములుగు జిల్లా పరిధిలోకి రానుంది. మొత్తానికి కొత్తగా ఏర్పడే ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా విరాజిల్లానుంది. మల్లూరు దేవాలయం, గతంలో ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ గిరిజన,పర్యాటకశాఖ మంత్రి ఆజ్మీరా చందూలాల్ హయాంలో పర్యాటరంగంపై ప్రత్యేక దృష్టిసారించారు. వరంగల్ నగరం వారసత్వ నగరంగా గుర్తించారు. వరంగల్ రానున్న రోజుల్లో పర్యాటక రంగంలో మరింత పురోగతిని సాధిస్తుందని ఆశిద్దాం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో
మైదానాలుగా మారిన దట్టమైన అటవీ ప్రాంతాలు

- అధికారుల మధ్య సమన్వయ లోపం
- రైతులకు శాపంగా మారింది?

వరంగల్,రూరల్‌జిల్లా ప్రభాతవార్త,ప్రతినిధి: ఎంతో విలువైన అడవులు అదృశ్యమవుతున్నాయి. ఉమ్మడి వరంగల్ జిలాలో వేలాది అటవీ భూములు అన్యాక్రాంతమయ్యాయి. సకాలంలో చర్యలు తీసుకోవాలిల్సిన అధికారులు మీనమీషాలు లెక్కించడంతో ఈసమస్య అటవీ ప్రాంతంలో జఠిలంగా మారింది. ఒక నాడు విలువైన టేకు కలపకు ఏటూరునాగారం కేంద్రంగా,తాడ్వాయి రేంజ్ పరిధిలో లభించేవి. జీడివాగు సమీపంలో దట్టమైన అడవులు జంతువులు సంతరించేవి. సంబత అధికారుల ఉదాసీన వైఖరితో వందల అటవీశాఖ భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఇలావుంటే ప్రభుత్వం రైతుల వ్యవసాయానికి పెట్టుబడి కోసం అమలు చేస్తున్న 'రైతుబంధు' పథకం కూడా అర్హులైన వారికి అందడంలేదు. దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములు రెవెన్యూ,అటవీశాఖల మధ్య రికార్డులు సరిగా లేనందున కేంద్ర రాష్ట్రప్ర భుత్వాలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఖర్చుచేస్తున్నా, అధికారుల అలసత్వం వల్ల ప్రతిఏటా ఎంతో విలువైన అటవీ సంపద అంతరించిపోతోంది. ఒక నాడు దట్టమైన అటవీ ప్రాంతాలు మైదాన ప్రాంతాలుగా మారాయి. మరోవైపు కొందరు స్వార్థపరులు గుట్టలను సైతం మింగేస్తున్నారు. పోడు వ్యవసాయం పేరుతో వందలాది ఎకరాలు ఆక్రమణకు గురైంది. ఇలావుంటే పాకాల ఏరియాలోనే దాదాపు 1200 ఎరాలు అటవీ భూమి అక్రమణకు గురైనట్లు అధికారిక గణాంకాలే పేర్కొంటున్నాయి. ఇదే తరహాలో మహబూ బాబాద్ జిల్లాలో కూడా ఎంతో విలువైన అటవీ భూములు అన్యాక్రాం తమయ్యాయి. అటవు లను రక్షించాల్సిన అధికా రులు నిమ్మకు నీరె త్తినట్లుగా వ్యవహారించడంవల్లే ఈదుస్థితికి ప్రధాన కారణంగా పర్యావరణ నిపుణులు ఆవేదణ వ్యక్తం చేస్తున్నారు. నిబంధలకు విరుద్ధంగా అటవీ ప్రాంతాల్లో క్రషర్లు, ఇటుకబట్టీలు ఇతర యూనిట్లు ఏర్పాటు వల్ల కూడా పర్యావరణానికి ముప్పుగా తయారైంది. ఇలావుంటే 2006లో అమల్లోకి వచ్చిన అటవీ హాకునకల చట్ట తర్వాత విస్తృతంగా అడవులు



నాశనం అయ్యాఇ. 2010 సంవతసరం నుంచి రెండు సంవత్సరాలు వ్యవధిలో అత్యధికంగా అటవీభూములు, అతివేగంగా ఆక్రమణకు గురైనట్లు అనధికారిక సమాచరం తేటతెల్లం చేస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతమైన గంగారం గుట్టలు సైతం. అదృశ్యమయ్యే దుస్థితికి చేరుకోవడం ఎంతైనా శోచనీయమే. ప్రభుత్వ అనాలోచిత విధానాలవల్ల కూడా అటవీ భూములు అదృశ్యమవుతున్నట్లు ప్రభాతవార్త ప్రతినిధి సర్వేలో వెల్లడైంది. ఇలావుంటే అటవీ ప్రాంతంలో కొందరు ప్రజాప్రతినిధులు సైతం తమ స్వలాభాలకోసం అటవీ ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. రెవెన్యూ,అటవీశాఖ అధికారుల మధ్య సమ న్వయ లోపం వల్ల అనేక అనర్థాలు నెలకొంటున్నాయి. ఏజెన్సీ ఏరియాలో రెవెన్యూ అటవీ భూములపై ఒక స్పష్టత లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్ప న్నమవుతున్నాయి. బాధ్యత కలిగిన అధికారులు ప్రేక్షక పాత్రను పోషించడంతోనే తదితర కారణాల వల్ల ఎంతో విలువైన అడవులు అదృశ్యం అయ్యాయి. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల భూముల రికార్డులు రూపొందించలేదు. వరంగల్ ఉమ్మడి జిల్లాలతోపాటు,తెలంగాణ జిల్లాలో విలువైన గుట్టలు అదృశ్యం అవు తున్నాయి. అనుమతులు లేకుండానే గుట్టలు విధ్వంసం చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని విలువైన జాతి సంపదను పరిరిక్షించాల్సిన పర్యావరణ శాస్త్ర వేత్తలు డిమా ండ్ చేస్తున్నారు. ఏజెన్సీ ఏరియాలో పని చేసే కొందరు అటవీశాఖ అధికారుల చిత్తశ ుద్ధిలోపం పర్యావరణంకు తీరని నష్టం వాటి ల్లిందనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవు తున్నాయి. సకాలంలో చర్యలు తీసుకోనందుకే అనేక దుష్పరిణామాలు ఎదుర్కొంటున్నారు. అటవీ శాఖ,రెవెన్యూశాఖలు సంయుక్తంగా సర్వేలు నిర్వహి ంచి ఎవరి భూమి? ఎంత అనే హద్దులు స్పష్టం చేయాల్సిఉంది. రెండు శాఖల మధ్య అవగాహనలోపం వల్ల అనేక సమ స్యలు ఉత్ప న్నమవుతున్నాయి. చేతులు కాలిన తరా ్వత ఆకులు పట్టుకున్న చందాన.దట్టమైన అడవులు మైదానంగా మారిన తర్వాత ఇప్పుడు చర్యలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి?అని పర్యావరణ నిపుణులు ప్రశ్ని స్తున్నారు. ఎంతో విలువైన అటవీ సంప ద తరిగిపోయింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తెలంగాణకు హరితహారం పథకం అమలు చేయడం అభినందనీయమే. సీ.యం. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హరిత హారంకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఈపథకం కూడా కొందరు అధికారులు చిత్తశుద్ధిలోపం వల్ల ఆశించిన ఫలితాలు ఇవ్వడంలేదని క్షేత్రస్థాయిలో ఈపథకం అమలును గమనిస్తే స్పష్టం అవుతోంది. రోజురోజుకు కనుమరుగవుతున్న సహజ వనరులను పరిరక్షించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాల్సిన అత్యంతావశ్యకం ఎంతైనావుంది. అయితే వందల సంవత్సరాలుగా ఉన్న సహజ వనరులను కొల్లగొట్టకుండా ఉన్నతాధికారులు యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

టిటిడి విశ్రాంత
ఉద్యోగుల ఆవేదన

- చాలీచాలని పిలిగ్రిమ్ అలవెన్స్!

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:దాదాపు30,35 ఏళ్ళ పాటు దేవదేవుని చెంత పలువిధాలుగా సేవలుచేసి పదవీవిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు చాలీ చాలని పిలిగ్రిమ్ అలవెన్సు ఇస్తు న్నట్లు విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఎప్పుడో సర్వీసులో వున్నసమయంలో ఇస్తున్న పిలిగ్రిమ్ అలవెన్సునే ఇప్పటికీ కొనసాగి స్తుండటంపై విశ్రాంత ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. సర్వీసులో వున్నసమయంలో సేవాభావంతో పనిచేసిన తమకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని పెదవివిరుస్తున్నారు. ఇటీవల టిటిడి విశ్రాంత ఉద్యోగులకు ఈ పిలిగ్రిమ్ అలవెన్సు పెంపువిషయంగా టిటిడి ధర్మ కర్తలమండలికి వినతిపత్రం అందినా ససేమిరా అంటూ నిరాకరించింది. టిటిడిలో పనిచే సినంతకాలం తమకు ఇచ్చిన పిలిగ్రిమ్ అలవెన్సుతోనే సర్దుకున్నామని కనీసం రిటైర్డ్ అయినా తమకునెలకు 500రూపాయలు మాత్రమే అదే అలవెన్సు ఇస్తుండటంపై అసంతృప్తి చెందు తున్నారు. తిరుమల యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం కావడంతో టిటిడిలో పనిచేసే ఉద్యోగులకు 1984వసంవత్సరం నుంచి పిలిగ్రిమ్ అలవెన్సు చెల్లిస్తున్నారు. 2015 ఆగస్టునెల నుంచి నెలకు సర్వీసులో వున్న ఉద్యోగులకు 2,500 రూపాయలు అలవెన్సు ఇస్తున్నారు. ఈ అలవెన్సును రిటైర్డ్ ఉద్యోగులకు వర్తింప జేయాలని 2013లో కోరారు. వారి కోరికను అప్పటి ధర్మకర్తలమండలి ఆమోదించి కొంతవరకు సమంజసమేనంటూ రిటైర్డు ఉద్యోగులకు నెలకు 500రూపాయలు పిలిగ్రిమ్ అలవెన్సును చెల్లించేందుకు అనుమతినిచ్చింది. ఈ ప్రతి పాదనలు ఆమోదంఅయినపుడు 2013లో టిటిడి సర్వీసులో వున్న ఉద్యోగులకు 1,500 రూపాయలు అలవెన్సు ఇచ్చేవారు. ఆ తరువాత ప్రస్తుతం 2,500రూపాయలుకు పెరిగింది. అయితే విశ్రాంత ఉద్యోగులకు మాత్రం 500 రూపాయలు చెల్లిస్తు న్నారు. టిటిడిలో 5,500మందివరకు రిటైర్డు ఉద్యోగులు వున్నారు. వీరందరికీ పిలిగ్రిమ్ అలవెన్సు పెంపు జరిగితే టిటిడిపై మరికొన్ని లక్షలురూపాయలు భారం పడుతుందని నిరా కరించారు. అయితే తమకు కనీసం మానవతాదృక్పథంతోఅయినా పిలిగ్రిమ్ అలవె న్సుపెంచాలని విశ్రాంత ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకపోలేదని విశ్రాంత ఉద్యోగులు అంటున్నారు. తమకునెలకు 500రూపాయలు మాత్రమే అదే అలవెన్సు ఇస్తుండటంపై అసంతృప్తి చెందు తున్నారు. తిరుమల యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం కావడంతో టిటిడిలో పనిచేసే ఉద్యోగులకు 1984వసంవత్సరం నుంచి పిలిగ్రిమ్ అలవెన్సు చెల్లిస్తున్నారు. 2015 ఆగస్టునెల నుంచి నెలకు సర్వీసులో వున్న ఉద్యోగులకు 2,500 రూపాయలు అలవెన్సు ఇస్తున్నారు. ఈ అలవెన్సును రిటైర్డ్ ఉద్యోగులకు వర్తింప జేయాలని 2013లో కోరారు. వారి కోరికను అప్పటి ధర్మకర్తలమండలి ఆమోదించి కొంతవరకు సమంజసమేనంటూ రిటైర్డు ఉద్యోగులకు నెలకు 500రూపాయలు పిలిగ్రిమ్ అలవెన్సును చెల్లించేందుకు అనుమతినిచ్చింది. ఈ ప్రతి పాదనలు ఆమోదంఅయినపుడు 2013లో టిటిడి సర్వీసులో వున్న ఉద్యోగులకు 1,500 రూపాయలు అలవెన్సుఇచ్చేవారు. ఆ తరువాత ప్రస్తుతం 2,500రూపాయలుకు పెరిగింది. అయితే విశ్రాంత ఉద్యోగులకు మాత్రం 500రూపాయలు చెల్లిస్తున్నారు. టిటిడిలో 5,500మందివరకు రిటైర్డు ఉద్యోగులు వున్నారు. వీరందరికీ పిలిగ్రిమ్ అలవెన్సు పెంపు జరిగితే టిటిడిపై మరికొన్ని లక్షలురూపాయలు భారం పడుతుందని నిరాకరించారు. అయితే తమకు కనీసం మానవతాదృక్పథంతోఅయినా పిలిగ్రిమ్ అలవెన్సుపెంచాలని విశ్రాంత ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకపోలేదని విశ్రాంత ఉద్యోగులు అంటున్నారు.



ఆసుపత్రులకువెళ్తే అడుగడుగునా అవమానం

- హెచ్ఐవి పేషెంట్ల పట్ల నిర్లక్ష్యం
- నెవర్‌పిన్ డ్రాప్స్‌కు మామూళ్లు..?

భీమవరం -జనవరి 19 ప్రభాతవార్త: మానవాళిని కబళించే మహమ్మారి ఎయిడ్స్. ఈ వ్యాధి సోకిన వారికి మందుల ద్వారా నయం చేయడం ఒకెత్తైతే, వారిలో మానసిక ధైర్యాన్ని పెంచి పౌష్టికాహారం అందించి జాగ్రత్తలు పాటించమని సూచనలు చేసి వారి జీవన ప్రమాణాన్ని పెంచడం, పూర్తిగా నయం చేయించడం వైద్య ఆరోగ్యశాఖ కర్తవ్యం. ముఖ్యంగా హెచ్ఐవి పేషెంట్లను సానుభూతితో చూడకుండా అందరి పేషెంట్ల మాదిరిగానే భావించి వారికి కౌని ్సలింగ్ ఇచ్చే కౌన్సిలర్ల ది కీలకమైన బాధ్యత. అయితే వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే కొందరు కౌన్సిలర్లు పేషెంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని అవమానాలకు గురి చేస్తున్నారు. కొందరు కౌన్సిలర్లు ముఖ్యంగా భీమవరం ఏరియా ఆసుపత్రిలో ఇలాంటి సంఘటనలు ఎన్నో తమ రోగ మేమిటో బయటకు చెప్పలేని నిస్సహాయ స్థితి, హెచ్ఐవి అన్న అనుమానంతో రోగం నిర్ధారణకాక ముందే సగం చచ్చి బ్రతకడం, బ్రతకాలనే ఆశ పెరగడం,ఆరోగ్యంగా జీవించాలనే ఆరాటంతో ఉన్న వీరు భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు వచ్చి కౌనిసలర్ వేధింపులకు మానసికంగా పూర్తిగా చచ్చిపోతున్నారు. పై అధికారులకు ఫిర్యాదు చేస్తే అల్లరవుతుందని, తమ రోగం బయట పడుతుందని, సిగ్గుతో ఫిర్యాదు చేయలేక పోతున్నారు. రోగుల ఇలాంటి బలహీనతను ఆసరాగా తీసుకుని భీమవరం కౌన్సిలర్ పేషెంట్లతో ఆటలాడుతున్నారు. హెచ్ఐవి వ్యాధిని సమూలంగా నిర్మూలించే ముందు వ్యాధి తీవ్రతను తగ్గించడానికి, వ్యాధి గ్రస్తులతె మానసిక ధైర్యం నింపడానికి ప్రభుత్వం వివిధ రకాల పథకాలను ప్రవేశపెట్టి అందరిలోనూ చైతన్యం తెచ్చే కార్యక్రమాలకు కోట్లు ఖర్చు చేసి శ్రీకారం చూడితే తూట్లు పొడిచే కౌన్సిలర్ల వల్ల ప్రభుత్వ పథకాలు నీరు గారిపోతున్నాయి. హెచ్ఐవి సోకిందని అనుమానం వచ్చిన వ్యక్తులు నిజమా...! కాదా..! అని తెలుసుకోవడానికి ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలోన, అర్బన్ హెల్త్ సెంటర్లలోనూ, పిహెచ్‌సీలలోనూ ఐసీటీసీ సెంటర్లను ఏర్పాటు చేయించింది. బాదితుల రక్త నమూనాలను ఐటీసీటీ సెంటర్‌లోని కౌన్సిలర్ సేకరించి హెచ్ఐవి ఉన్నది లేనిది నిర్ధారిస్తారు. ఈ సమయంలోనే బాదితులకు హెచ్ఐవీ ఎయిడ్స్ ఏ విధంగా



సోకుతుంది..? దీనిని ఎలా ఎదుర్కోవాలి..? ఈ వ్యాధి ఇతరులకు సోకకుండా ఉండాలంటే ఎలా జాగ్రత్త పడాలి. వ్యాధికి గురైన ఎలా జీవించవచ్చు అనే విషయాలపై కౌన్సిలర్ పేషెంట్లకు వివరించి వారిలో ధైర్యానింపుతాడు. కౌన్సిలర్‌కు ఇద గురుతర బాధ్యత. ఓర్పు నేర్పుతో నిర్వహించాల్సిన విధి. వీరి ప్రవర్తన ద్వారా రోగులు దైశంగా భావించే స్థితి కౌన్సిలర్‌కు రావాలి. ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే పేషెంట్లకు న్యాయం జరగదు సరికాదా వ్యాధి తీవ్ర స్థితికి చేరి వారిని బలి తీసుకొనక ముందే దిక్కు తోచక చనిపోతారు. హెచ్ఐవి ఎయిడ్స్ అనుమానంతో వచ్చిన బాదితుడుకి ఐసీటీసీ సెంటరు రక్త పరీక్షతో హెచ్ఐవి పాజిటివ్ రిపోర్టు వస్తే కౌన్సిలర్ ఎఆర్‌టీ సెంటర్‌కు రిఫర్ చేయాలి. ఐసీటీసీ సెంటర్ల బాధ్యత నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనేజేషన్ చూస్తుంది. నేకో పేషెంట్ల సౌలభ్యం కోసం వారి సంక్షేమం కోసం అనేక వెసులుబాట్లు కూడా కల్పించింది. అన్ని కార్యక్రమాలోనూ ఆధార్ తప్పని సరైన్పటికి ఎయిడ్స్ హెచ్ఐవి. వైద్యం విషయంలో ఆధార్ వెసులుబాటు నిచ్చింది. హచ్ఐవి పేషెంట్లు తమ రోగం విషం గోప్యంగా ఉంచుకోవడానికి ఏ ప్రాంతం లోనైనా వైద్య పరీక్షలు చేయించు కోవడానికి అవకాశం కల్పించింది. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో 15వ నెంబర్ రూమ్‌లో ఐసీటీసీ సెంటర్ ఉంది. బీమవరం ప్రాంతం నుంచి కాకుండా సుదూర ప్రాంతాల నుంచి వైద్య పరీక్షలకు వస్తున్నారు. ఇక్కడి కౌన్సిలర్ బాదితులను రాయడానికి వీలు లేని భాషలో యక్ష ప్రశ్నలు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదు లొస్తున్నాయి. ఆధార్ కార్డు లేకపోతే వైద్య పరీక్షలు చేయిలేమని తిప్పి పంపేస్తూ బాదితులను చులకనగా చూస్తున్నట్లు సమాచారం. వైద పరీక్ష నిమిత్తం వచ్చిన సిహెచ్. లక్ష్మి అనే మహిళకు రక్తపరీక్ష చేయడ –నికి ఆధార్‌కార్డు తప్పనిసరి అని కౌన్సిలర్ అభ్యంతరం తెలిపారు. ఆధార్ నెంబరు చెప్పినా నిరాకరించి దూరంగా ఉండు నోటిక గుడ్డకట్టుకో నీరోగం మాకు అంటిస్తారు అంటూ హీనంగా మాట్లాడారు. ఈ విషయాన్ని ఆమె ప్రతికల ముందు రోధిస్తూ చెప్పింది. వెంపకు చెందిన చిన్నం రాజారావు రక్ష పరీక్షకు వెళ్తే ఆయనపట్ల కూడా చిరాకు పడి పంపే సిన్నట్లు బాదితుడు రాజారావు విలేకరులకు తెలిపాడు. ఇలాంటి సంఘటనలు ఇక్కడ సర్వ సాధారణమ ంటు న్నారు ఐసీటీసీ సెంటర్‌కు వస్తున్న పేషెంట్లు.

నెవర్ డ్రాప్స్‌కు మామూళ్లు..?హెచ్ఐవి సోకిన గర్భిణీ ఎఆర్‌టీ సెంటర్ ద్వారా మందులు వాడకుంటారు. పుట్టే బిడ్డకు హెచ్ఐవి సోకుండా ఉండాలంటే పుట్టిన వెంటనే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా ఉండాలంటే పుట్టిన వెంటనే బిడ్డకు నెవర్‌పిన్ డ్రాప్స్ వేయాలి. ఈ మందు ఒక్కొక్క ప్రాంత ఐసీటీసీ సెంటర్లతో అందుబాటు లేకపోతే భీమవరంకు పురిటికందుతో హెచ్ఐవి బాలింతలు వస్తుంటారు. ఇలాంటి వారు కూడా కౌన్సిలర్ నిరాధరణకు గురువుతున్నట్లు ఫిర్యాదులున్నాయి. నెవర్‌పిన్ డ్రాప్స్ వేయడానికి భీమవరంకు చెందిన పెసెంట్ నుంచి 300 తీసుకుని మందు వేసిన్నట్లు సమాచారం. ఈ పేషెంట్‌కు హెచ్ఐవి ఉందని భీమవరంలో పురుడు పోయిన పరిస్థితిలో పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో డిలివరీ అయ్యింది. పుట్టిన బిడ్డకు అక్కడ డ్రాప్స్ అందుబాటులో లేకపోవడం వల్ల భీమవరం ఐసీటీసీ సెంటర్‌కు వచ్చి బ్రతిబాలితే మామూళ్లు తీసుకుని డ్రాప్స్ వేసిన సంగతిని స్వయంగా బిడ్డ తండ్రి చెప్పారు. హెచ్ఐవి పేషెంట్లకు వివరాలు ప్రతికలకు వెళ్లడించకూడదనే నియమాలపట్ల ఇలాంటి విషాద కధనాలు రాయలేని పరిస్థితులు. ఇలాంటి విషయాలపై ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్‌ను వివరణ అడిగితే నిజాలు తన ఎదురుగా బయట్ట పెట్టాలని, తాను నీతి, నిజాయితీతో విధులు నిర్వహించడం వల్ల గిట్టని వాళ్లు ఆలాగే చెబుతారన్నారు. తాను పద్దతిగా ఉద్యోగం చేస్తానన్నారు. అయితే కౌన్సిలర్ తనను ప్రశ్నించినందుకు సహనం లేని రీతిలో సమ ఆధానలిచ్చారు. ఆయనతో మాట్లాడితే ఆయన పేషెంట్ల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తారో ఇట్టే అర్థమవుతంది. ఇదిలా ఉంటే ఐసీటీసీ సెంటర్‌లో రక్త పరీక్షలకు ఆధార్ తప్పనిసరి అంటున్నారు. ఆధార్ లేకపోతే వచ్చిన పేషెంట్లే మళ్ళీ మళ్లీ వస్తున్నారంటున్నారు. రోగం ఉంటే పెషెంట్లే మళ్లీ మళ్లీ వస్తున్నారంటున్నారు. రోగం ఉందేమోనని అనుమానం ఉన్న బాదితులు సెకండ్ ఒపీనియన్‌కు వెళ్లడం సర్వసాధారణం. ఈ విషయం సాకుగా తీసుకని పేషెంట్లను తిప్పి పంపడం బాదితులను ఇబ్బంది పెట్టడమే అవుతుంది. భీమవరం ఐసీటీసీ సెంటర్‌లో రెండు పర్యాయాలు రక్త పరీక్షకు వచ్చిన పేషెంట్‌కు ఒక పర్యాయం పాజిటివ్ రిపోర్టు మరో పర్యాయం నెగిటివ్ రిపోర్టు ఇచ్చిన సందర్భాలున్నాయని విషయం తెలిసిన ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. అధికారులు భీమవరం ఐసీటీసీ సెంటర్‌లో లోపాలను సరిదిద్ది రోగులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వారం - వర్జ్యం

20-1-2019 ఆదివారం
శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం,
పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ
చతుర్దశి మ. 2.19
ఆర్ద్రా ఉ. 8.08
పునర్వసు తె. 5.23
వ. సా. 6.45-8.10వ
రా. సా. 4.30-6.00
యమ మ. 12.00-1.30

వార్తాఫలం

మేషం: ధనలాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభాలు కలుగుతాయి.

వృషభం: వ్యాపారపరమైన ధనలాభాలు పొందుతారు. సమయస్ఫూర్తి, మెలకువ అత్యవసరం.

మిథునం: వ్యాధులు అధికం. దూర దేశ సంచారములు. జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

కర్కాటకం: ధన లాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభం కలుగుతాయి.

సింహం: రాజకీయ నాయకులకు నిందలు. వృత్తులందు అధిక ధనలాభాలు కలుగుతాయి.

కన్య: ధనలాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభాలు కలుగుతాయి.

తుల: మాట విలువకు గౌరవం తగ్గును. జీవితంలో ఒక అడుగు ముందుకు వేస్తారు.

వృశ్చిక: ధన లాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభాలు కలుగుతాయి.

ధనస్సు: మీ మాట విలువకు గౌరవం తగ్గును. మీ జీవితంలో ఒక అడుగు ముందుకు వేస్తారు.

మకరం: ధన లాభం. కులాచారములయందు శ్రద్ధయు, గృహ లాభాలు కలుగుతాయి.

కుంభం: వ్యాపారపరమైన ధనలాభాన్ని పొందుతారు. క్రయ విక్రయాలు రెండూ కలిసొస్తాయి.

మీనం: దేవాలయాల సందర్శనములు చేస్తారు. సంతోషాలు అనుభవిస్తారు. ధనలాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



శనివారం కోల్‌కతాలో జరిగిన సమైక్యభారత్ మహార్యాలీ సభకు హాజరైన అశేష ప్రజానీకం

గద్దె దించేద్దాం

>> ధ్వజమెత్తారు. తన పార్టీకి చెందిన సీనియర్ నాయకులను సైతం బిజెపి గౌరవించడంలేదని, రాజ్‌నాథ్‌సింగ్, సుష్మస్వరాజ్, నితిన్‌గడ్కరీలను కాషాయం పార్టీ విస్మరించిందని పేర్కొన్నారు. మోడీ ఆయన భజనబృందాలు ఇపుడు సమిష్టినాయకత్వం గురించి మాట్లాడుతున్నారని, లోక్‌సభ ఎన్నికల్లో కనుక గెలిస్తే మళ్లీ ఈ నాయకులందరినీ బిజెపి విస్మరిస్తుందని జోస్యం చెప్పారు. దేశంలో ఇపుడు మహా అత్యవసర పరిస్థితి నడుస్తున్నదని, ఇందిరాగాంధీ హయాంలో విధించిన అత్యవసరపరిస్థితికంటే విషమంగా ఉందని అందువల్లనే ఢిల్లీలో సర్కారును మార్చేయాలని పదేపదే పిలుపునిచ్చారు. మొత్తంప్రతిపక్షం ఐక్యంగా ఉందని, మమతాబెనర్జీకి తన మద్దతును ప్రకటిసు_్తన్నానని రాహుల్‌గాంధీ సందేశం పంపించారు. నిజాలు మాట్లాడితే వారికి నచ్చవని, తిరుగుబాటు నేతలుగా ముద్రలువేస్తా రని, అయినా తాను భయపడనని తాను తిరుగుబాటు నాయకుణ్ణేని శత్రుఘ్నసిన్హా పేర్కొన్నారు. బిజెపి ఎంపి శత్రుఘ్నసిన్హా మాట్లాడు తూ రాఫెల్ డీల్‌పై నిజాలు చెప్పాలని, లేదా చౌకీదారు చోర్ అని అంగీకరించాలని పేర్కొన్నారు. బిజెపి మనిషినేనని అయితే తాను దేశ ప్రజలతో కలిసి నడుస్తానని అన్నారు. వ్యక్తులకంటే పార్టీ పెద్దదని, పార్టీకంటే దేశం పెద్దదని సిన్హా వెల్లడించారు. ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ఆనాటి అటల్‌బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంతో పోల్చిన శత్రుఘ్నసిన్హా నియంత, ఏకపక్ష పోకడలతో వెళుతున్నారని వెల్లడించారు. దేశ చరిత్రలో ఎన్నడూలేని విధంగా సుమారు పదిలక్షలమందికిపైగా హాజరైన ఈ మెగార్యాలీలో పలువురు సీనియర్ నాయకులు సైతం మోడీప్రభుత్వంపై ధ్వజమెత్తారు. తెలుగుదేశం అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్‌ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రధాని మోడీ మాటలమనిషేకానీ చేతలమనిషి కానేకాదని, ఈ ప్రధాన మంత్రి పబ్లిసిటీ ప్రధాన మంత్రి అని ఎద్దేవాచేసారు. అయితే దేశప్రజలకు పనిచేసే ప్రధాని అవసరమని పేర్కొన్నారు. జన్‌ధన్, ముద్రాలోన్, సుపరిపాలన, స్మార్ట్ సిటీస్, రెండుకోట్ల ఉద్యోగాలు,అచ్ఛేదిన్ వంటి నినాదాలుచేసిందని, వాటిలో ఏ ఒక్కటి కూడా అమలుకు రాలేదని చంద్రబాబుధ్వజమెత్తారు. ఆమ్ ఆద్మీపార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ పాకిస్తాన్ 70 ఏళ్లలో చేయలేనిది నరేంద్రమోడీప్రభుత్వం ఐదేళ్లలోనే చేసిందని, అదే సమాజాన్ని విభజించడం, మతపరమైన రాజకీయాలను రెచ్చగొట్టడం ఒకరిపై ఒకరిని దాడులకు పురిగొల్పడం వంటి వాటిలో మంచి ప్రగతినిసాధించిందని ఎద్దేవాచేసారు. పెద్దనోట్ల రద్దు, వ్యవసాయ బీమా వంటి వాటితో మొత్తం దేశంలో సంక్షోభాన్ని సృష్టించిందని పేర్కొన్నారు.

సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ నిరాశా నిస్పృహలకు లోనయిన అనేక గ్రూపులనుంచి మహాకూటమి ఏర్పడిందన్న బిజెపి వాదనను కొట్టిపారేసారు. దేశ ప్రజలే ఎవరు ఉండాలన్నది నిర్ణయిస్తారని, మీకు సైతం కూటమిలో అనేక గ్రూపులున్నాయని, వాటిలో సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లు కూడా ఉన్నాయని, అయితే మేం ప్రజలతో సంబంధాలు కలిగి ఉన్నామని అన్నారు. అధికార పార్టీప్రజల్లో విషాన్ని చిమ్ముతోందని పేర్కొన్నారు. డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ మోడీ హామీ ఇచ్చిన 15 లక్షల రూపాయలు ప్రతి ఒక్కరి ఖాతాకు వచ్చాయా అని ప్రశ్నించారు. ప్రపంచం మొత్తం చుట్టివచ్చారని, అయితే పెట్రోలుడీజిల్ ధరలు మాత్రం తగ్గించలేకపోయారని, కిరాణాసరుకులు ధరలు చుక్కలనంటుతున్నాయని అన్నారు. మోడీప్రభుత్వం కార్పొరేట్‌ప్రభుత్వమని ఒక ప్రైవేటు సంస్థ తరహాలో పనిచేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ నేత మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ ప్రతి ఏటా రెండుకోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఉన్న ఉపాధి అవకాశాలనే మోడీ దెబ్బతీసారని ఆరోపించారు. నేను తినను, ఎవ్వరినీ తిననీయను అని చెపుతున్న మోడీ మొత్తం కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని అన్నారు. లౌకిక విలువలు పరిరక్షించేందుకు ప్రతిపక్షాలన్నీ సమైక్యంగా కొనసాగాలని, సమిష్టిగా ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌మాట్లాడుతూ ప్రధాని మోడీ ఒక ఫ్యాక్టరీతో సమానమని, హోల్‌సేల్ వ్యాపారి అని పంపిణీదారుడు అంతాఅబద్దాలకోరు అనిపేర్కొన్నారు. సెక్యూరిటీ ఏర్పాట్లపరంగా మొత్తం వేదిక ప్రాంగణాన్ని 22 జోన్లుగా విడదీశారు. డిప్యూటి కమిషనర్ హోదాకు తగ్గని పోలీస్ అధికారులతోపాటు ప్రతిజోన్‌కు మూడువేల మందిపార్టీవలంటీర్లు పనిచేసారు. పదిలక్షలకుపైబడిన ప్రజలు హాజరయ్యారని అంచనాలు వెలువడ్డాయి. అలాగే ఈశాన్యరాష్ట్రాల్లో ఇపుడు సిటిజన్‌షిప్ బిల్ తీవ్ర కలకలం రేకెత్తిస్తుండటంతో సిక్కిం, మిజోరం, త్రిపుర, అరుణాచల్‌ప్రదేశ్‌లకు చెందిన మాజీ సీఎంలు, నాయకులు మొత్తంగా పాల్గొని బిజెపి ప్రభుత్వం ప్రజావ్యతిరేకంగా పనిచేస్తోందని విమర్శలుచేసారు.

తల్లితో 30 నిమిషాలు గడిపిన ప్రధాని మోడీ

గాంధీనగర్,(గుజరాత్),జనవరి 19: స్వరాష్ట్రంలో పర్యటనను ముగించుకుని ఎయిర్‌పోర్టుకు వెళుతూ మార్గమధ్యంలో గుజరాత్‌లో ఉంటున్న తన తల్లిని కలిసి ప్రధాని నరేంద్రమోడీయోగక్షేమాలు విచారించారు. గాంధీనగర్‌కు సమీపంలోనే ఉన్నరైసాన్ గ్రామంలో మోడీ కుటుంబసభ్యులు నివసిస్తున్నారు. ప్రధానిమోడీ తల్లి హీరాబెన్‌ను అక్కడి ప్రజలు హీరాబాగా పిలుచుకుంటారు. ఆమె చిన్న కుమారుడు పంకజ్‌మోడీతో కలిసి ఆమె అక్కడే నివసిస్తున్నారు. మోడీ ఢిల్లీకి తిరిగివెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వస్తూ మధ్యలో 30 నిమిషాల పాటు తల్లితో గడిపారు. 2017 సెప్టెంబరునెలలోనే ప్రధాని మోడీ తన తల్లిని పుట్టినరోజుసందర్భంగా కలిసి ఆశీస్సులు పొందారు. గుజరాత్ సిఎంగా ఉన్న కాలంలో ప్రతి పుట్టినరోజునాడు తల్లిని కలిసి ఆశీస్సులు తీసుకునేవారు. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా ఆయన అదే సాంప్రదాయాన్ని కొనసాగించారు.



శనివారం తల్లితో ప్రధాని మోడీ

పంచాయతీ ప్రచారం

>> జరగనున్నాయి. ఉదయం 7గంటల నుంచి 1 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనుంది. 3701 సర్పంచ్ స్థానాల్లో 12, 202 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 39822 వార్డు సభ్యులకు నోటిఫికేషన్ జారీ చేయగా 192 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు. 10654 వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 28976 వార్డు సభ్యుల పదవులకు పోలింగ్ జరగనుంది. తొలి విడతలో వార్డు సభ్యుల పదవుల కోసం 70094మంది బరిలో ఉన్నారు.

కొందరికి ఆగ్రహం

>> వారంతా ఇపుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ప్రవచనాలు వల్లెవేస్తున్నారని అన్నారు. గుజరాత్‌లోని వైబ్రంట్‌గుజరాత్ సదస్సులో పాల్గొన్న తర్వాత మోడీ కొన్ని ప్రాజెక్టులను శనివారం ప్రారంబించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలనున అవినీతిపక్షాలుగా అభివర్ణిఇంచారు. అవకాశవాద రాజకీయాలకు అభివృద్ధికి జరుగుతున్న పోటీ అని మోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా మహాకూటమికి ప్రజలకు మధ్యజరుగుతున్న పోటీ అని దుయ్యబట్టారు.

ఫేస్‌బుక్‌కు భారీ షాక్!

16వేల కోట్ల జరిమానా పడే అవకాశం

వాషింగ్టన్: సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజ సంస్థ ఫేస్‌బుక్‌కు ఇది షాకింగ్ వార్తే. ఇప్పటికే యూజర్ల వ్యక్తిగత వివరాలను వారి అనుమతి లేకుండా విక్రయించిందనే విషయంపై ఫేస్‌బుక్ విచారణ ఎదుర్కొంటూ అందరిచే విమర్శలు పాలవుతుంది. వినియోగదారుల అనుమతి లేకుండానే వారికి సంబంధించిన వివరాలను ప్రైవేటు సంస్థలకు విక్రయించినందుకు ఫేస్‌బుక్ కష్టాలను కొని తెచ్చుకుంది. ఈ క్రమంలో ఆసంస్థకు ఒక ఝలక్ తగలనున్నట్లు తెలుస్తోంది. ఈ డాటా లీకేజీ అంశంపై అమెరికాకు చెందిన వినియోగదారుల వ్యవహారాల సంస్థ ఫెడరల్ ట్రేడ్ కమీషన్ (ఎఫ్‌టిసి)ముమ్మర విచారణ చేపట్టింది. ఫేస్‌బుక్ సంస్థ కూడా డాటా లీకేజీకి పాల్పడినట్లు ఒప్పుకో వడంతో ఆసంస్థకు భారీ మొత్తంలో జరిమానా విధించడానికి ఎఫ్‌టిసి సిద్ధమైనట్లు సమాచారం.గతంలో 2012లో ఇలాగే వినియోగదారులకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేసిన గూగుల్ సంస్థకు ఎఫ్‌టిసి రికార్డు స్థాయిలో 16వేల కోట్ల రూపాయల ఫెనాల్టీ విధించింది. తాజాగా ఫేస్‌బుక్ కూడా అలాంటి గోప్యతా ఉల్లంఘనలకే పాల్పడినందుకు ఇదే తరహాలో జరిమానా విధించేందుకు ఈ వినియోగదారుల సంస్థ యోచిస్తున్నట్లు పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెలువరిస్తున్న కథనాల తెలుపుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను కలిగిఉన్న సోషల్ మీడియా సంస్థ ఫేస్‌బుక్‌పై డాటా లీకేజీకి సంబందించి తీవ్ర ఆరోపణలు వెలువడ్డాయి. ఇలా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 8.7కోట్ల మంది ఫేస్‌బుక్ వినియోగదారుల డేటాను ఫేస్‌బుక్ ఇతర సంస్థలతో పంచుకున్నట్లు వచ్చిన వార్తలు తీవ్ర దుమారం రేపాయి. ఈ విషయంలో నిజంగానే తప్పు జరిగినట్లు ఒప్పుకున్న ఫేస్‌బుక్...విచారణ సందర్భంగా అమెరికా పార్లమెంటరీ కమిటీముందు కూడా ఒప్పుకుంది. ఫేస్‌బుక్ సిఈఓ జుకన్ బర్గ్ కూడా ఈ తప్పిదంపై బహిరంగ క్షమాపణలు కూడా చెప్పారు. అమెరికన్ పార్లమెంటరీ కమిటీ ముందు జుకన్‌బర్గ్ హాజరై డేటా లీక్ విషయంపై వివరణ ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తానని తెలిపారు.

భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందివ్వండి

-సిఎం కెసిఆర్ ఆదేశం

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కాల్వల నిర్మాణం సందర్భంగా భూమిని కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందివ్వాలని సిఎం కేసిఆర్ అధికారులను ఆదేశించారు. ముదోల్ నియోజకవర్గ పరిధిలోని రైతులకు పరిహారం ఇప్పించాలిన ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి సిఎం స్పందించి, ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చిన్న సుద్ద వాగు ప్రాజెక్టునిర్మాణంవల్ల ముంపునకు గురైన ప్రజలకు భూపరిహారం,ఆర్‌ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ముథోల్ కమ్యూనిటీ హాల్‌ను అప్ గ్రేడ్ చేయాలని కోరారు.

పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లపై సిఎస్‌తో సిఇఓ సమావేశం

22న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: ఈ నెల 22న కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ఉంటుందని చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ రజత్‌కుమార్ తెలిపారు. త్వరలో రాబోయే పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణపై సచివాలయంలో శనివారం సిఎస్ ఎస్‌కే జోషితో ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగారజత్‌కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రక్రియ నమోదు జరుగుతోందన్నారు. కేంద్రఎన్నికల కమిషన్‌ఓటరు జాబితాపై ఈనెల 25 వరకు గడువు ఇచ్చిందన్నారు. తాము ఫిబ్రవరి 4వరకు గడువు కోరామన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర బిఎల్‌వోలు అందుబాటులో ఉంటారన్నారు.పోలింగ్ కేంద్రాలదగ్గరకువెళ్లిటు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. ఎన్నికల్లోఓటరు నమోదుపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించామన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల షెడ్యూల్ ఇంకా రాలేదని, దానికి సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నామని రజత్‌కుమార్ వెల్లడించారు.

ఫలితాల విడుదల

>> సమన్‌గుప్తా (ఉత్తరప్రదేశ్), హిమాన్షు గౌరవ్ సింగ్ (ఉత్తరప్రదేశ్), జయేశ్‌సింగ్లా (పంజాబ్), కెవిన్ మార్టిన్ (కర్ణాటక), ధ్రువ్ అరోరా (మధ్యప్ర దేశ్). కాగా జేఈఈ మెయన్-2 ఏప్రిల్‌లో నిర్వ హిస్తామని, ఈ పరీక్షకు ఫిబ్రవరి 8 నుంచి మార్చి 7 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ ఫలితాలువచ్చాక ర్యాంకులు ఇస్తామని కేంద్రమంత్రి జవదేకర్ ప్రకటించారు.ఈ ఫలితాల కోసం జేఈఈ మేయిన్.ఎన్ఐసి.ఇన్ వెబ్‌సూట్‌లో చూడవచ్చు.

సంక్షేమం ధ్యేయం



శనివారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న గవర్నర్ నరసింహన్. చిత్రంలో స్పీకర్ పోచారం, మండలి చైర్మన్ స్వామిగౌడ్

>> ప్రారంభించిందన్నారు. అన్ని రంగాల్లో పునర్మిణా ప్రక్రియను ప్రారంభించిందన్నారు. జఠిలంగా మారిన విద్యుత్ సంక్షోభాన్ని విజయవంతంగా పరిష్కరించిందని, ప్రతిపాదిత కోటి ఎకరాలకు సాగునీటి అందించడం కోసం ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యత ప్రాతిపదికన చేపట్టిందన్నారు. పరిశ్రమలు, ఐటి రంగం విస్తరణకు చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ, అవినీతి రాహితమైన పరిపాలనను అందించడంలో నా ప్రభుత్వం గొప్ప విజయం సాధించిందని గవర్నర్ పేర్కొన్నారు. తత్ఫలితంగా సొంత ఆదాయ వనరులు గణనీయంగా అభివృద్ధి చెందాయన్నారు. భారతదేశంలోని 29 రాష్ట్రాలలో మరే రాష్ట్రానికి సాధ్యం కాని స్థాయిలో ఆర్థికాభివృద్ధి సాధించిందన్నారు. 2014 నుంచి 2018 వరకు నాలుగు సంవత్సరాలలో 17.17 శాతం సగటు వార్షిక ఆదాయ వృద్ధి రేటు నమోదు అయిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబరు నెల నాటికి 29.93శాతం ఆదాయాభివృద్ధి రేటు సాధించిందన్నారు. జిఎస్‌టి వసూల్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. తెలంగాణ ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిస్సాయకులైన ప్రజలకు జీవన భద్రతను కల్పిస్తుందన్నారు. పింఛన్ మొత్తాన్ని పెంచిందన్నారు. కనీస అవసరాలకు తీర్చడానికి వీలుగా రూ.1000నుంచి రూ.1500 వరకు అందిస్తున్నామని, పేదపిల్లల వివాహానికి లక్షా నూటపదహార్లు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ ఫలాలు అందుకున్న ప్రజల దీవెనలతో టిఆర్‌ఎస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చిందన్నారు.

ఇంటింటికి నల్లా కనెక్షన్‌తో తాగునీటిని అందించే మిషన్ భగీరథ పనులు వేగంగా సాగుతున్నాయని, మార్చి 2019 నాటికి వంద శాతం పూర్తికానుందన్నారు. రాష్ట్రంలోని 66 మున్సిపాలిటీలు 23968 జనావాసాలకు సురక్షిత నీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 18612 జానావాలలో ప్రతి ఇంటికి నల్లాలు బిగించి, మంచినీటిని అందిస్తున్నట్లు తెలిపారు. కోటి ఎకరాలకు సాగునీటిని అందించాలన్న లక్ష్యంతో భారీ నీటి పారుదల ప్రాజెక్టులను చేపడుతుందన్నారు. అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టుకు అటవీ, పర్యావరణ అనుమతులు ఇటీవలనే సాధించుకున్నామని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులకు ప్రభుత్వం తీవ్రకృషి చేస్తుందన్నారు.తెలంగాణ వరదాయని కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జరుగుతున్న తీరును స్వయంగా పర్యవేక్షించిన కేంద్ర జలసంఘం ప్రభుత్వ కృషిని ఎంతో కొనియాడిందన్నారు. ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ప్రాజెక్టును పరిశీలించి నిర్దేశించిన సమయంలో పూర్తిచేయాలని ఆదేశించారన్నారు.రాష్టంలోని అన్నిప్రాజెక్టులను ఈ ఐదేళ్లలో పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సమైక్య రాష్ట్రంలో ద్వంసం చేసిన చెరువుల పునరుద్దరనకు చేపట్టిన మిషన్ కాకతీయ పనులు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, ఇప్పటి నాలుగు దశల్లో 20,171 చెరువుల పునరుద్దరణ పూర్తయిందన్నారు. చెరువుల్లో సామర్థ్యం పెరిగిందన్నారు. మిషన్ కాకతీయ పథకం దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని, వ్యాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా పేరొందిన రాజేందర్ సింగ్ మిషన్ కాకతీయ ద్వారా బాగుపడిన వరంగల్ జిల్లా నెక్కొండ చెరువు వద్ద పుట్టిన రోజు జరుపుకుని ప్రశంసించారన్నారు. నీటి పారుదల రంగానికి నాలుగున్న సంవత్సరాలలో రూ.77,777కోట్లు ఖర్చు చేసిందని, రాబోయే కాలంలో రూ.1,17,000కోట్లు అంచనా వ్యయంతో పనులు చేస్తుందన్నారు.

తొలగిన విద్యుత్ రంగ సంక్షోభం

తెలంగాణ ఏర్పడే నాటికి విద్యుత్ రంగం సంక్షోభంలో ఉందన్నారు. రైతుల బలవన్మరణాలు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, కాలిపోయే మోటార్లు, వ్యవసాయం దారుణంగా దెబ్బతిన్నందన్నారు. పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించడం, విపతీరమైన కోతల వల్ల పరిశ్రమలు మూతపడే దుస్థితి ఉందన్నారు. విద్యుత్ సరఫరా కోసం పారి శ్రామిక వేత్తలు ఇందిరా పార్కు వద్ద ధర్నాలకు దిగేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షోభాన్ని తక్కువ సమయంలో అధిగమించిందన్నారు. మిగులు విద్యుత్‌గా మార్చేందుకు 28వేల మెగా వాట్ల స్థాపిక విద్యుత్ సామర్థ్యంతో చేపట్టిన కొత్త ప్లాంట్లు శరవేగంతో నిర్మాణం సాగుతున్నాయన్నారు. 800 మెగావాట్ల కెటిపిఎస్ ఏడవ దశ నిర్మాణాన్ని కేవలం 43 నెలల రికార్డు సమయంలో పూర్తిచేసి విద్యుత్‌ను ప్రారంభించిందన్నారు. 1080 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్ ఈ యేడాదినుంచి ఉత్పత్తి ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం ఐదు వేల కోట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో కర్ణాటక తరువాత తెలంగాణ రెండవ స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వం చేసిన కృషి వల్ల నాలుగున్నర సంవత్సరాలలో 16503 మెగావాట్ల స్థాపిక విద్యుత్ అందుబాటులోకి వచ్చిందన్నారు. వ్యసాయానికి 24గంటల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. సమైక్య రాష్ట్రంలో నిర్లక్ష్యానికి, విధ్వంసానికి గురైన వ్యవసాయ రంగం నిలబెట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు మంచి ఫలితాలు అందిస్తున్నాయన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌తో కరెంటు కష్టాలు తీరాయన్నారు. ఎరువులు, క్రిమిసంహారక, విత్తనాలు అందుతున్నాయన్నారు. కల్తీ విత్తనాలు, ఎరువుల అమ్మకానికి పాల్పడే వారిపై పిడియాక్టు నమోదు చేయడానికి ప్రభుత్వం చట్టాన్ని సవరించిందన్నారు. అప్పులు చేయాల్సిన అగత్యం ఉండకూడదనే ఉద్దేశ్యంతో నా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు పథకం ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు పొందించదన్నారు. రైతులకు పెట్టుబడి కోసం ఎకరానికి రూ.4000ల చొప్పున రెండు పంటలకు రూ.8000 ఇస్తుందన్నారు. రైతుబంధు పథకం ఇప్పుడు ఓ ఆదర్శవంతమైన పథకంగా మారిందన్నారు. చాలా రాష్ట్రాలు అమలు చేస్తున్నాయన్నారు. ఆశోక్‌గులాటి వంటి అనేక మంది ప్రముఖ వ్యవసాయార్థిక నిపుణులు రైతు నిస్సాహాయతకు రైతుబంధు తరహా పథకం మాత్రమే పరిష్కారం అవుతుందన్నారు. రైతు బంధు నేడు జాతీయ ఎజెండాగా మారిందన్నారు. దురదుష్టవత శాత్తు రైతు మరణిస్తే అతని కుటుంబం వీధిన పడవద్దనే మానవీయమైన ఆలోచనతో నా ప్రభుత్వం రైతు భీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా రైతు మరణిస్తే ఆ రైతు కుటుంబానికి రూ.5లక్షల రూపాయలను పది రోజుల వ్యవధిలో ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇప్పటి వరకు 5675 మంది రైతుల కుటుంబాలకు రూ.283కోట్ల రూపాయలను రైతు భీమా పథకం కింద అందించడమైందన్నారు. వ్యవసాయ శాఖను బలోపేతం చేసేందుకు ప్రతి ఐదు ఎకరాలకు ఒకరు చొప్పున వ్యవసాయ విస్తరణాధికారులను ప్రభుత్వం నియమించిందన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన పూర్తిచేసిందన్నారు. ప్రభుత్వం చేసిన కృషితో 94 శాతం భూముల యాజమాన్యాలు హక్కుల విషయంలో స్పష్టత వచ్చిందన్నారు. సాదాబైనామాల ద్వారాజరిగిన బూములక్రయవిక్రయాలకు చట్ట బద్దత కల్పించడం కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పించడమైందన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుత్తేజం

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునరుత్తేజం కల్పించాలన్న లక్ష్యంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. యాదవ, కురులకు పెద్ద ఎత్తున గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇప్పటికే 75లక్షల గొర్రెలను పంపిణీ చేసిందన్నారు. పశు సంపద పెరిగి గొల్ల, కురుమలకు ఇప్పటికే రూ1200 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. గొర్రెలకు కావాల్సిన దాణాను ప్రభుత్వం ఉచితంగా అందిసుత ందన్నారు. మత్స్య పరిశ్రమ అభివృద్ధి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుని పెద్ద ఎత్తున చేపపిల్లలు, రొయ్య పిల్లల పెంపకాన్ని ప్రోత్సహించిందన్నారు. చేనేత విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకున్నామని, చేనేత కళకు తెలంగాణ పెట్టింది పేరు. గద్వాల, నారాయణపేట, పోచంపల్లి,సిద్దిపేట, సిరిసిల్లా ఉత్పత్తుల ప్రాచూర్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యర్థులకు, పోలీసు సిబ్బందికి, ఇతర సంస్థల ఉద్యోగులకు యూనిఫారాలు, బతుకమ్మ, క్రిస్‌మస్ పండగల సందర్భంగా పంపిణీ చేసే చీరల కోసం చేనేత,మరమగ్గాల ఉత్పత్తులను స్థానికంగా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్‌లో మెగాటెక్స్‌టైల్ పార్కు, సిరిసిల్లా, గద్వాలలో టెక్స్‌టైల్ హబ్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రమాదశాత్తు గీత కార్మికులు మరణిస్తే రూ.5లక్ష పరిహారాన్ని ఇస్తుందని, అత్యంత వెనుబడిన తరగతుల వారికి రూ.1000కోట్లతో ఎంబిసి కార్పోరేషన్ ఏర్పాటు చేసిందన్నారు.



శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్, ఇతర సభ్యులు

విద్యారంగంలో ముందడుగు

విద్యారంగంలో తెలంగాణ ముందడుగు వేస్తుందన్నారు. కెజి టూ పిజి విద్యా విధానంలో పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలకు గతంలో 296 నైవాసిక పాఠశాలలు ఉండేవని, తెలంగాణ ప్రభుత్వం 542 కొతగా నైవాసిక పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. నైవాసిక డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్కో విద్యార్థిపై సగటను రూ.1.20 లక్షలు వెచ్చిస్తుందన్నారు. విదేశీ విద్య కోసం డా.బి.ఆర్.అంబేడ్కర్ మహాత్మజ్యోతిభాపూలే పేరుతో రూ.20లక్షలఆర్థిక సహాయాన్ని నా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందన్నారు. మందులను కొనుగోలు చేసేందుకు బడ్జెట్‌ను మూడింతలు పెంచిందని, ఉచితంగా అందిస్తుందన్నారు. 40 ప్రభుత్వ ఆసుపత్రులలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బస్తీ దవాఖాలను ఏర్పాటు చేసి వైద్య అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలను విస్తరించేందుకు కొత్తగా నాలు వైద్య కళాశాలను ఏర్పాటు చేసిందన్నారు సిద్దిపేట, మహబుబ్‌నగర్ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయన్నారు. ఒక్కో వైద్య కళాశాలకు అనుబంధంగా 750 పడకల ఆసుపత్రులను ప్రారంభిస్తున్నామన్నారు. మరణించిన వారి మృత దేహాలను ఉచితంగా తరలించడానికి చర్యలు తీసుకుంట్లు తెలిపారు. కెసిఆర్‌కిట్స్, కంటి వెలుగు కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

పరిపాలన సంస్కరణలు

పరిపాలన సంస్కరణల కోసం జిల్లాలు, మండలాలను ప్రభుత్వం పెంచిందన్నారు. 10 జిల్లాలను 3 జిల్లాలుగా పెంచడంతోపాటు కొత్తగా మరో రెండు నారాయణపేట, ములుగు జిల్లాలను ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. 43 రెవెన్యూ డివిజన్లను 69కి పెంచడం, 459 మండలాలను 584 మండలాలకు పెచడం అయిందన్నారు. 68 మున్సిపాలిటీలకు తోడు 68 మున్సిపాలిటీలు అన్ని కలిసి ప్రస్తుతం 138 మున్సిపాలిటీలు, ఆరు కార్పోరేషన్లు అయ్యాయి. 8690 పంచాయతీలకు తోడు కొత్తగా 4383 గ్రామపంచాయతీలకు కలుపుకుని మొత్తం 12751 పంచాయతీలు ఏర్పాడ్డాయి. మా పంచాయతీలో మా పాలన నినాదంతో తండాలను, గూడాలను కొత్తగా పంచాయతీలు ఏర్పాటు చేశారు. కొత్తగా 1326 ఎస్టీ పంచాయతీలు ఏర్పాటు అయ్యాయి. శాంతి భద్రతనను పర్యవేక్షించడం కోసం కొత్తగా పోలీసు కమిషనరేట్లను ఏర్పాటు చేసింది. తెలంగాణ వచ్చే నాటికి రెండు మాత్రమే కమిషనరేట్లు ఉండగా, ప్రస్తుతం ఏడు ఏర్పాటు చేయడంతో రాష్ట్రంతో తొమ్మిది కమిషనరేట్లుగా మారాయి. పోలీస్ సబ్ డివిజన్ల సంఖ్యను 139 నుంచి 163కి, సర్కిళ్ల సంఖ్యను 688 నుంచి 717కు, పోలీసు స్టేషన్ సంఖ్య 712 నుంచి 814కి ప్రభుత్వం పెంచింది. లోకల్ కేడర్ ఉద్యోగాలలో 95శాతం అవకాశాలు స్థానికులుకే దక్కాలన్న ఆలోచనతో కొత్త జోఒనల్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. రాష్ట్రంతో పరిశ్రమల స్థాపకు ప్రత్యేక శ్రద్ద తీసుకుంది. సింగిల్ విండో వితవుట్ గ్రిల్ పేరుతో టిఎస్ఐపాస్ విధానాన్ని ముందుకు తీసుకుని వచ్చింది. 15 రోజుల్లో అనుమతులు అభిస్తున్నాయి. ఇప్పటి వరకు 8858 పరిశ్రమలకు అనుమతులు లభించగా 5570 పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించాయి. లక్షా ముప్పై వేల కోట్ల పెట్టుబడులు పెట్టగా 8.37లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయి. ఖాయిలా పడిన సిర్పూర్ కాగజ్ నగర్, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీలు పునరుద్దరణ దిశగా అడుగులు పడుతున్నాయి. ఐటి రంగం విస్తరిస్తుంది. ప్రపంచంలోనే ప్రముఖ ఐటి హబ్‌గా గుర్తింపు పొందింది. 2,72,763 డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరి చేసింది. పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల జీవన ప్రమాణాలలో మెరుగుదలను సాధించగలిగాయి. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు నేతృత్వంలోని ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన వల్లే రాష్ట్రం అన్ని రంగాలో ముందుకు వెళ్తుంది. ప్రభుత్వంపై విశ్వాసం ఉండడంతోటే మూడింట నాలుగువంతలు మెజారిటీ వచ్చింది. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఆసరా పింఛన్లు రూ.1000 నుంచి రూ.2016, దివ్యాంగులకు రూ1500 నుంచి రూ.3016కు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. వృద్దాప్య పింఛన్ వయస్సును 57 సంవత్సరాలకు చేసింది. అర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, సొంత స్థలం ఉన్న వారికి నిర్మాణం రూ.5 నుంచి 6లక్షల వరకు సహాయం, రైతులకు లక్ష వరకు ఉంట పంట రుణాల మాఫీ, రైతు బంధును రూ.8000 నుంచి రూ.10వేలకు పెంచడం చేస్తుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూని ట్లను నెలకొల్పడం చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందన్నారు. గత నాలుగున్నర సంవత స్రాలలో ప్రభుత్వం మానిఫెస్టోలో ప్రకటిచకుండానే ప్రజాపయోగ సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. అదేవిధంగా రానున్న ఐదు సంవత్సారలలో సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పు ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన లక్ష్యాలను, ప్రణాళికలను, పథకాలను నిర్దేశించుకుంటూ నా ప్రభుత్వం పురోగతమిస్తుందని గవర్నర్ అన్నారు.

నాకు దక్కిన అదృష్టం ఇది

సభను సజావుగా నడిపించే బాధ్యత నాపై ఉంది: స్పీకర్ పోచారం

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త : మహాత్మాగాంధీ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయులు..రాజ్యాంగాన్ని రచించిన మహానీయులు బిఆర్. అంబేద్కర్ వాళ్లిద్దరికి స్పీకర్ స్థానంలో ఉండి గౌరవించుకోవడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని నూతన స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శనివారం అసెంబ్లీ ఆవరణలోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోచారం మాట్లాడుతూ సభను హుందాగా..పక్షపాతం లేకుండా సజావుగా నడిపించే బాధ్యత తనపై ఉందన్నారు. సభ నియమ, నిబంధనల ప్రకారం ప్రతిపక్ష పార్టీలకు మాట్లాడే స్వేచ్ఛను ఇస్తానని, వారి సూచనలు స్వీకరించి సభా సంప్రదాయాలను పాటిస్తానని ఆయన వెల్లడించారు. కాగా తెలంగాణ రెండో శాసన సభ స్పీకర్‌గా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. స్పీకర్ పదవికి శ్రీనివాస్‌రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వాల్లో 1989లో గృహ నిర్మాణ, 1999లో భూగర్భ గనులు, 2000 సంవత్సరంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పోచారం నిర్వహించారు. అనంతం 2014 నుంచి 2018 వరకు కేబినెట్‌లో వ్యవసాయ శాఖ మంత్రిగా పోచారం పనిచేశారు.

వికటించిన చుక్కల మందు

చూపు కోల్పోయిన బాధితుడు



కంటి చూపు కోల్పోయిన రాములు ఇన్‌సెట్‌లో నకిలీ చుక్కల మందు బాటిల్

చిలకలగూడ, జనవరి 19, ప్రభాతవార్త : కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడినచందంగా కనుగుడ్డు ఎరుపెక్కితే అందుకు చుక్కల మందు వేస్తే ఓ వ్యక్తికి రక్తం కారుతున్న సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, బాధితుని భార్య కథనం ప్రకారం.. సీతాఫల్ మండి మేడిబావి నివాసి ఎ రాములు(48) తోపుడు బండిపై కూరగాయలు పెట్టుకుని వీధుల వెంట తిరుగుతూ వాటిని అమ్ముకుని భార్య పిల్లలను పోషించు కుంటున్నాడు. గత సంవత్సరం కంటి చూపులో లోపం ఏర్పడడంతో నగరంలోని పేరొందిన ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి వెళ్లి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఇటీవల కొద్ది రోజుల నుంచి కనుగుడ్డు కొద్దిగా నెప్పి చేయడంతో అదే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించగా చుక్కల మందు రాసిచ్చారు. అతని భార్య జ్యోతి ఎరి ఇంటి సమీపంలోనే ఒక మందుల షాపు అందుబాటులో ఉండడంతో రూపాయలు 116 చెల్లించి వారం క్రితం కొనుగోలు చేసి భర్త ఎడమ కంటిలో ఒక చుక్క వేసి రెండో చుక్క వేసే లోపే అమ్మో.. అయ్యో.. అంటూ రాములు బాధతో అరుసు్త మంచంపై మెలికలు తిరిగాడు. దీంతో ఆయన భార్య జ్యోతి రెండో చుక్క వేయకుండానే భర్తను లేవదీసి ఆ మందును గాంధీ ఆసుపత్రిలో ఇంకా ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రిలో వైద్యులకు చూపించగా ఇది నక్లిదని పోలీసులకు ఫిర్యాదు చేయాల్సిందిగా ఆ వైద్యులు సూచించారు. దీంతో ఆమె ఈ విషయాన్ని సికింద్రబాద్ శాసన సభ్యుడు టి పద్మారావు దృష్టికి తీసుకెళ్లగా పోలీసులకు ఫిర్యాదు చేయమని చెప్పగా బాధితురాలు ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేశారు. చిలకలగూడ సిఐ ఎసి బాలగంగిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌ఐ జె వీరబాబు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లోను దర్యాప్తు చేస్తున్నారు. రాములు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న ఓ కంటి చూపును కోల్పోవాల్సి వస్తుందని భార్య రోదిస్తూ ఆప్తులందరి వద్ద మొర పెట్టుకుంటుంది.

ఇబిసి రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ జాతీయ స్థాయి ఉద్యమం: జాజుల



బిసి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

కవాడిగూడ, జనవరి 19, ప్రభాతవార్త: పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల తగ్గింపు, అగ్రవర్ణాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. దీనిపై జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని బిసి సంఘాల నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసిల రిజర్వేషన్లు తగ్గించడం, అగ్రవర్ణాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని నిరసిస్తూ, రాజ్యాంగాన్ని రక్షించండి, సామాజిక న్యాయాన్ని కాపాడాలన్న నినాదంతో దేశంలోని 29 రాష్ట్రాల బిసి సంఘాల ప్రతినిధులతో ఈ నెల 22న ఢిల్లీలో అఖిల భాతర బిసి సంఘాల సమాఖ్య పేరుతో జాతీయ సమావేశం నిర్వహిస్తామని జాజుల వెల్లడించారు. ఇందిరాపార్కు చౌరస్తా సమీపంలోని బిసి భవన్‌లో శనివారం బిసి సంఘాలు, ఉద్యోగ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసిల జనాభా 56శాతం ఉన్నప్పటికీ ఏనాడు బిసిలను పట్టించుకోని ప్రభుత్వాలు అగ్రవర్ణ రిజర్వేషన్ల అంశాన్ని తెరపైకి తీసుకురాగానే అగ్రవర్ణాల చేతుల్లో ఉన్న పార్టీలన్నీ కేవలం 48 గంటల్లో 124వ రాజ్యాంగ సవరణకు మద్దతు పలకడం దారుణమన్నారు. కులాల జనగణన, సామాజిక, ఆర్థిక సర్వే, శాస్త్రీయత లేకుండా అగ్రవర్ణాల రిజర్వేషన్లు తీసుకువచ్చారని ఆరోపించారు. బిసిల ప్రయోజనాలను కాపాడకుండా దేశంలో కుట్రలు జరుగుతున్నాయని, అగ్రవర్ణ పార్టీలన్నీ బిసిలకు శనిలా దాపురించాయని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్రవర్ణ రాజకీయ అవకాశవాదాన్ని అడ్డుకోవడంతో పాటు వారి బండారాన్ని బయటపెట్టేందుకు జాతీయ స్థాయిలో బిసిలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ రిజర్వేషన్ల సిద్ధాంతాన్ని, లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని ఆరోపించారు. దీన్ని ఎదుర్కోవడానికి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా కలిసి రాజ్యాంగాన్ని రక్షించాలి, సామాజిక న్యాయాన్ని కాపాడాలన్న నినాదంతో 29 రాష్ట్రాల బిసి సంఘాల ప్రతినిధులతో ఈ నెల 22న ఢిల్లీలో అఖిల భారత బిసి సంఘాల సమాఖ్య జాతీయ సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లు ఎత్తేయడానికి జరుగతున్న కుట్రలను ఈ సమావేశంలో చర్చించి భవిష్యత్ కార్యచరణను ప్రకటిస్తామని చెప్పారు. పార్లమెంటు సమావేశాలు ఫిబ్రవరి మొదటి వారంలో ప్రారంభం కానున్నందున రిజర్వేషన్లలో బిసిలకు జరుగుతున్న అన్యాయాన్ని, అగ్రవర్ణాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ పార్లమెంటు ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు తగ్గించడంపై బిసి సంఘాల పక్షాన సుప్రీంకోర్టులో ఫిల్‌వేసి పోరాటం చేస్తామన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు తగ్గించి బిసిల నోటిపై కొడితే బిసి ప్రధానిగా చెప్పుకునే మోదీ అగ్రవర్ణాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించి బిసిల వీపుపై కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసిల రిజర్వేషన్లు కాపాడుకోవడంతో పాటు హక్కుల సాధన కోసం మండల్ కమిషన్ తరహాలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా బిసి సంఘాల నాయకులు ఉద్యమంలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో దిగజారిన విద్యా ప్రమాణాలు

- తరగతికి తగ్గట్టు బోధించడంలో విద్యాశాఖ విఫలం
- ప్రమాణాల పెంపుపై ఇచ్చిన హామీ విస్మరిస్తున్న పాలకులు
- విద్యార్థుల తల్లిదండ్రులకు హామీ ఇవ్వాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నానాటికి విద్యా ప్రమాణాలు దిగజారిపోతు భవిషత్తులో ఎదురయ్యే పరిణామాలపై విద్యావేత్తలు ఆందో ళనలు వ్యక్తం చేస్తున్నారు. విద్యా సామార్థ్యాలను అందించడం ప్రభుత్వాల చట్టబద్ధత బాధ్యతగా గుర్తించిన్నప్పుడే విశ్లేషన్మాతకమైన, గుణాత్మకమైన విద్యాభోదన జరుగుతుందని వారు సూచిస్తున్నారు. 2018 సం.రంలో పాఠశాలల విద్యార్థులపై జరిపిన సర్వేలు ఈ నిజాలు తేల్చి చెప్పాయి. ప్రతి సంవత్సరం చేస్తున్న సర్వేలో జాతీయ స్థాయిలో మానవ వనరుల అభివృద్ధి, మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే సర్వేలు వెలువరించడం ఒకటే కావడం ఆందోళన కల్గించే అంశమని విద్యాసామార్థ్యాల సాధన ఉద్యమ సమితి, బాలల హక్కుల పరిరక్షణ వేధిక సభ్యులు వెంకట్‌రావు, అనంత్రాంలు, వెంకటయ్య, రహీంలు ఆందోళన వ్యక్తం చేశారు. 2018 సం.రంలో నిర్వహించిన తాజా సర్వేలు 8వ తరగతి చదువుతున్న ప్రతి నలుగురిలో ఒకరికి రెంవడ తరగతి స్థాయికి సంబంధించిన పదాలు చదవడం రాదని ప్రతి ఇద్దరిలో ఒకరికి గణిత భాగహారాలు, కూడీకలు,తీసివేతలు చేయడం రాదని గత సంవత్సరంతో పాటు ఈ సంవత్సరం కుడా అసలు నివేధికను వెల్లడించడం విడ్డూరమన్నారు. 596 జిల్లాల్లోని గ్రామీన ప్రాంతాల్లో దాదాపు 16వేల బడులను సందర్శించి సుమారు 5లక్షల50 వేల మంది విద్యార్థులను మూడు సం,రాల నుండి 16 సంవత్సరాల వయస్సు గల బడికెల్లె పిల్లలపై చేసిన విశ్లేషనను లెక్క కట్టారు. ప్రభుత్వం విద్యా కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న పిల్లల విద్యాసామార్థ్యాలకు నిర్ధేశించిన తరగతి వారి సామార్థ్యాలకు పోంతన లేకుండా ఉన్నట్లు తేలింది. విద్యాశాఖలో జవాబుదారి తనం లేకుండా మొక్కుబడిగా నడుపడం విద్యాశాఖది బాధ్యతరహితమేనని వారు కితాబునిచ్చారు. ప్రభుత్వాలే నూతన సామాజిక అసమానతలకు తెర లేపి వ్యత్యాసాలను పెంచి పోషిస్తున్నట్లు తేలిపోతుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో పాఠశాలలకు పంపుతున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రభుత్వం ఈ సమస్య పట్ల స్పందించడం కోసం తెలంగాణ అసెంబ్లీలో ప్రత్యేక చర్చ జరిగేటట్లు ప్రజాప్రతి నిధులపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు వత్తిడి తెచ్చేందుకు ఏకం కావాలని వారు పిలుపునిచ్చారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



పర్యాటకులకు భారీ డిస్కౌంట్ మేళా

ఆర్‌వి టూర్స్ అండ్ ట్రావెల్స్ ఎండి

మూసాపేట, జనవరి 19, ప్రభాతవార్త: రానున్న వేసవి సెలవులు, మహాకుంభ మేళా, ఇతర పర్యాటక ప్రాంతాలను సందర్శించే వారి కోసం జనవరి 17 నుంచి జనవరి 31వ తేదీ వరకు బుక్ చేసుకునే వారికి భారీ డిస్కౌంట్ ఆఫర్‌లు ఇస్తున్నట్లు ఆర్.వి టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి రమణ తెలిపారు. పర్యాటకుల అభిరుచికి తగ్గట్లుగా ప్రత్యేక ప్యాకేజీలను కల్పిస్తూ ట్రావెల్ ఎక్స్‌పో 2019 ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రావెల్స్ ఎక్స్‌పో 2019ని ఏక కాలంలో హైదరాబాద్, విజయవాడ, విశాఖ పట్నం, నెల్లూర్, ప్రొద్దుటూర్ తదితర పట్టణాలలో ఉన్న మా సంస్థ ట్రావెల్స్ ఎక్స్‌పో ద్వారా ప్రజలకు బుక్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు, ఎక్స్‌పోను సందర్శించి బుక్ చేసుకున్న ప్రతి ఒక్కరికి లక్కీ కూపన్ ఇవ్వడం జరుగుతుందని లక్కీ కూపన్ ద్వారా ఎంపిక అయిన వారికి ఉచితంగా సింగపూర్, దుబాయ్‌లకు ప్యాకేజీ ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా 35 రకాల ప్యాకేజీలు, అంతర్జాతీయంగా 25 దేశాలకు సంబంధించిన ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయని పర్యాటక రంగంలో ఎన్నో మార్పులు వస్తున్న ప్రస్తుత తరుణంలో వారి ఇష్టానికి అనుగుణంగా తక్కువ ధరలో మంచి సౌకర్యాలు కల్పిస్తూ వారి మన్ననలను పొందుతున్నామని ఆర్.వి రమణ తెలిపారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఉప్పలపాడులో ఉద్రిక్తతే

- ఓ పార్టీ నేతల దిష్టిబొమ్మలు దహనం చేస్తే..

మరో పార్టీ నేత దిష్టిబొమ్మకు చెప్పులదండలతో ఊరేగింపు

ప్రభాతవార్తప్రతినిధి-మహబూబాబాద్: అది నక్సల్స్ ప్రభావిత ప్రాంతంకాదు కాని సమస్మాత్యక గ్రామంగా పోలీసులు గుర్తించారు అదే మమబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఉప్పలపాడు.ఈ గ్రామంలో భూముల పంచాయితీ ఉండదు ఒకరిని ఒకరు కొట్టుకున్న పంచాయితీలు ఉండవు, పొద్దునలేస్తే ఎవ్వరి పనివారిదే ఒకరి జోలికి ఒకరు పోరు. కాని అంతకంటే ప్రమాదమైన అదిపత్యపోరు మాత్రం బలంగా ఉంటుంది. గ్రామంలో తమ మాటే చెల్లాలనే పట్టుదల అ ప్రశాం తం పల్లెలో ఘర్షణ చిచ్చు ప్రతిసారి ఎన్నికలు వస్తే మండాల్సిందే, గతంలో కాంగ్రెస్ వర్సెస్ ఇతర పార్టీలకూటమి ఉండేది ఇప్పుడు టిఅర్ఎస్ వర్సస్ ఇతరపార్టీల మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటున్నది. అనేక సార్లు పోలీసులు గ్రామంలో కౌన్సిలింగ్ ఇవ్వడమే గాక కొందరిపై రౌడిషీట్ ఓపెన్ చేసినప్పట్టికి ఎన్నికల సమయంలో ఘర్షణ అనివార్యం అవుతున్నది. కొందరు గ్రామంలోతమ అదిపత్యం సాగాలని ప్రయత్నిస్తుంటే మరికొందరు గ్రామానికి అప్పుడప్పుడు చుట్టపుచూపుగా వచ్చేవారు కూడా తమఅదిపత్యం నడవాలని చూస్తున్నారు. దాదాపు ఇప్పటివరకు జరిగిన వివిధ ఎన్నికల్లో ఈ గ్రామంలో ప్రశాంతంగా జరిగిన దాఖలాలు లేవు. అనుకోకుండానే ఒక సారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంటుంది. ఇల్లందు నియోజకవర్గం 2009వరకు నక్సల్స్ గ్రూపుకు పెట్టని కోటగానే ఉన్నసమయంలో కూడా నక్సల్స్‌కూడా ఈ గ్రామంలో ఏలాంటి అలజడి సృష్టించిన దాఖలాలు లేవు. కాని అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలలో ఉన్న నాయకుల వల్లనే ఈ గ్రామం సమసాయ్తాత్మకంగా మారి పోలీస్‌లీస్టులో నమోదు అయ్యింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోలీసులు సమస్మాత్మకంగా గుర్తించిన చోట ముందస్తుగా గ్రామప్రజలతో నేరుగా మీటింగ్‌లు నిర్వహించి ప్రజలకు కౌన్సిలింగ్ఇచ్చారుఅదేవిదంగాఅల్లర్లు సృష్టించేవారి ప్రత్యేక కౌన్సిలింగ్ ఇవ్వడంతో ఎన్నికల సందర్ధంగా చిన్న సంఘటనలు చేటుచేసుకోని విషయం విదితమే. జిల్లా ఎస్పీకి ప్రజల నుండి ప్రశంసలు వచ్చిన విషయం కూడా విదితమే కాని ఈ స్థానిక ఎన్నికల సందర్భంలో పోలీసులు ముందస్తుచర్యలు చేపట్టినప్పట్టికి ఉప్పలపాడులో శనివారం ఇరువర్గాల మధ్య ఉద్రిక్త చోటుచేసుకొంది. ఈ పంచాయతీలో ఎన్నికలు మొదటి విడతలో అంటే21న పోలింగ్‌జరగ నుండటంతోటిఅర్ఎస్, మహాకూటమి నాయకులు గెలుపు కోసంపోటాపోటిగా ప్రచారం చేసుకుంటున్నారు. శుక్రవారం రాత్రి సమయంలో టిఅర్ఎస్‌నేతకు మహా కూటమిలోని వారికి ప్రచారానికి సంబందించి వివాదం రగిలి అది హత్యా యత్నప్రయత్నం దాక పోయిందనే ప్రచారం అదేరాత్రి పోలీసులు గ్రామానికి చేరుకొని విచారణ జరిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని బావించినప్పట్టికి శనివారం టిఅర్ఎస్ నాయకత్వంలో మహాకూటమి నేతలు తమ నాయకునిపై హత్యాప్రయత్నం చేశారని అరోపిస్తూ గ్రామంలోని మహాకూటమి నాయకుల పేర్లతో ఉన్న దిష్టిబొమ్మను గ్రామ నడిబొడ్డున దహనం చేసివారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏమి జరగకపోయినా కావాలని ఈ ఎన్నికల తమను ఇబ్బందులకు గురిచేయడానికే అధికార పార్టీనేత కావాలనే ఈ తతంగంచేశాడని అరోపించిన మహాకూటమి నాయకులు టిఅర్ఎస్ నాయకుని దిష్టి బొమ్మ,మెడలోచెప్పుల దండలు వేసి మహాకూటమి నాయకత్వంలో ఊరేగింపు చేశారు. దీంతో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తగా మారడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఎలాంటి సంఘటనలు సరగకండా గ్రామంలో బారి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కొందరిని అదుపు లోకి తీసుకున్నారు. అయితే ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఈ గ్రామంలో ఏదోఒక విదంగా ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరగడం అనవాయితీగా వస్తున్న ఈ తీరుకు పరిష్కారంచూపించాల్సి బాద్యత గ్రామప్రజలు. రాజకీయపార్టీలు. పోలీసులపైననే ఉంది.



మహాకూటమి నేతల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టిఅర్ఎస్ నాయకులు

గులాబీ గుప్పిట్లోనే పంచాయతీలు

ఏకగ్రీవం వైపే మొగ్గు.. అదే దారిలో తండాలు

మహబూబ్‌నగర్, జనవరి 19, ప్రభాతవార్త ప్రతినిధి: గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రసవత్తరంగా కొనసాగుతున్నాయి. మొదటి, రెండో విడతల్లో నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత చాలా చోట్ల ఏకగ్రీవం వైపే గ్రామ పంచాయతీలు సానుకూలంగా కనిపిస్తున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతోపాటు స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు కూడా టీఆర్ఎస్‌కు చెందిన వారే కావడంతో గ్రామాలు అభివృద్ధి సాధిం చాలంటే ఏకగ్రీవం చేయడమే ఏకైక మార్గమని భావిస్తున్నారు. ఆయా గ్రామాల్లోని పెద్దలు పార్టీలకు అతీతంగా జరగబోయే ఎన్నికల్లో ప్రభుత్వం ఇస్తున్న నజరాన రూ.10 లక్షలతోపాటు ఎమ్మెల్యేలు అదనంగా రూ.15 లక్షలు కేటాయిస్తామని హామీ ఇస్తుండడంతో రూ.25 లక్షలతో గ్రామాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు ప్రధాన సమస్యలు పరిష్కరించుకోగలమన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు. అయితే టీఆర్ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు అన్ని జిల్లాల్లో ప్రధాన గ్రామ పంచాయతీల్లో ఎన్నికల్లో తలపడుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల షాక్ నుంచి తేరు కోని కాంగ్రెస్ నేతలు జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలపై నిరాసక్తిని ప్రదర్శిస్తున్నారు. స్థానికంగా బలంగా అభ్యర్థులు ఉంటే స్వతహాగా బరిలోకి దిగుతున్నారు. కొన్నిచోట్ల మాత్రం తమ ప్రెస్టేజీగా భావించి కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు గట్టి పోటీని ఇచ్చేలా బలమైన అభ్యర్థులను పోటీ చేయిస్తున్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రోత్సహంతో గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంపైనే మొగ్గు చూపిస్తుండడంతో గ్రామాల మాదిరిగానే తండాలు కూడా అదే దారిలో పయనిస్తున్నాయి.

ముఖ్యంగా మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామ పంచాయతీలను ఎక్కువ స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటుకునే ప్రయత్నం చేస్తునారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, జోగులాంబ గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో మొత్తం 113 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఈ నాలుగు జిల్లాల్లో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో రికార్డు స్థాయిలో 58 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడం విశేషం. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో మొత్తం 4838 వార్డులు ఉండగా ఇందులో 1380 వార్డులు ఏకగ్రీవమయ్యాయి.

నష్టపరిహారం కోసం ఎదురుచూపులు

- అందని తమిళ సాయం, స్పందించని స్వరాష్ట్రం

మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి: అదో ఘోర ప్రమాదం స్వామి దర్శనానికి వెళ్ళిన వారిని విఘత జీవులుగా చేసిన రోడ్డు ప్రమాదం. ఈనెల 6న శబరిమల వెళ్లి తిరిగి వస్తున్న అయ్యప్ప స్వాముల వాహనాన్ని ట్రక్కు ఢీకొనడంతో జిల్లాలోని నర్సాపూర్ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 9 మందితో పాటు హైదరాబాద్‌కు చెందిన మరకరు మృత్యువాత పడగా 5గురు తీవ్ర గాయాల పాలైయ్యారు. ఈ సంఘటన జరిగి 15 రోజులు గడుస్తుది. ఆ ఒక్కరోజు ఎంతో విషాదాన్ని వ్యక్తం చేసిన ప్రతినిధిలు ఇప్పటి వరకు వారికి కనీస సాయం అందిచలేదు. ప్రమాదం జరిగిన తమిళనాడు ప్రభుత్వం ప్రకటించిన రూ.2లక్షల ఆర్థిక సాయం ఇంకా అందర పోగా ఇప్పటి వరకు సొంత రాష్ట్రం ప్రభుత్వం స్పందించనే లేదు. ఈ ప్రమాదంలో కొంత మంది గర్భశోకాన్ని మిగిలిస్తే మరికొంత మందికి కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడ్డాయి. పని చేస్తేనే కానీ పూట గడవని కుటుంబాలు పెద్ద దిక్కునుకోల్పోయి ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ రోడ్డు ప్రమాదం 10 కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చిన పెద్ద దిక్కును పోగొట్టుకున్న ఆరు కుటుంబాలను మాత్రం రోడ్డున పడేసింది. వారి దీన పరిస్థితి పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

మండలంలోని ఖాజీపేట గ్రామానికి చెందిన జె. మహేశ్ ట్రక్టర్ మెకానిక్ గా పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించేవాడు. ఇతని వృద్ద తల్లిదంద్రులు మల్లమ్మ, సాయిలుతో పాటు భార్య అనూష ఉన్నారు. తగ ఎనిమిది నెలల క్రితమే మహేశ్‌కు వివాహం అయ్యింది. కాగా ఈనెల 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో తమకు ఆధారం అనుకున్న ఒక్కగాను ఒక్క కోడుకు ప్రమాదంలో మరణించాడిన ఇక మాకు దిక్కు ఎవరంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మంతూర్ గ్రామానికి చెందిన శ్యాంసుందర్ గౌడ్ మెకానిక్ పనిచేసుకుంటూ తన తల్లిదంంద్రులను పోషిస్తున్నాడు. ఇటివల జరిగిన ప్రమాదంలో ఆయన మరణించడంతో వారికి పోషణ భారం భారం కావడమే కాకుండ వృద్యంలో ఎవరు లేక అనాదాలుగా మారారు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన ఆయన తండ్రి మంచంపట్టాడు. ఇక ఉన్నత చదువులు చదివి తమకు అండగా ఉంటాడని అప్పుడు చేసి చదివించిన కొడుకు తమ కళ్ళ ముందే మృతి చెందడంతో శివప్రసాద్ తల్లిదంద్రులు కమలమ్మమల్లేశ్‌లు కోలుకోలేక పోతున్నారు. బిటెక్ చివరి సంవత్సరం చదువుతున్న శివప్రసాద్ మరో సంవత్సరంలో చదువు పూరినత చేసుకుని తమకు అండగా ఉంటాడని భావించారు. కానీ ఈ ప్రమాదం తన కొడుకుని తీసుకు వెళ్ళిందని ఇక తమకు అండ ఎవరి వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపూర్‌లో వైండింగ్ మెకానిక్‌గా పని చేస్తు నక్క అంజనేయులుకు భార్య లావణ్య, కొడుకు సాయి రాఘవేందర్, కూతురు మాశ్రీ ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆమె పిల్లల చదువులు ఎల సాగుతాయని తమకు ఎవరు దిక్కు అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా స్కూల్ బస్సు నడుపుతూ కుటుంబాన్ని పోసించిన నాగరాజుకు భార్య లక్ష్మి, కూతురు లోహిత, కుమారుడు శివచరణ్‌లు ఉన్నారు. రెడ్డి పల్లి గ్రామానికి చెందిన అంబర్ పేట కృష్ణాగౌడ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేయిట్ కంపెనీలో పని చేస్తు కుటుంబాన్ని పోషించేవాడు. ఇతనికి భార్య లత, చిన్న వయసు కలిగిన ఇద్దరు కుమారులు అభినయ్, ఓంకార్‌లు ఉన్నారు. వీరితో పాటు వెళ్ళి ప్రమాదానికి గురైన 5గురులో ఒకరు ఇంటికి తిరిగి రాగా ముగ్గురు హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఒకరు తమిళనాడులోని తంజావూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.



సాయం కోసం ఎదురు చూస్తున్న కృష్ణ కుటుంబసభ్యులు

అందని తమిళ సాయం.. స్పందించని స్వరాష్ట్రం

ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మరణించిన వారి కుటుంబాల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ప్రభుత్వాలు ఇప్పుడు వారిని విస్మరించాయి. రోడ్డ ప్రమాద జరిగిన వెంటనే తమిళనాడు ప్రభుత్వం వెంటనే స్పందించి వారిని క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించడంతో పాటు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తక్షణ సాయంగా రూ. 2లక్షలు చెల్లిస్తామనిప్రకటించారు. కానీ ఇప్పటి వరకు బాధితులకు అందనేలేదు. ఇక వారి మృత దేహాలను వెంటనే రప్పించడంతో పాటు క్షతగాత్రులకు చికిత్సలు అందించాలని ఈ ఘటన జరగడం దుదృష్టకరం అని వారి పట్ల సానుభూతి తెలిపిన తెలంగాణ రాష్ట్రం వారికి కనీస సహాయాన్ని కూడా ప్రకటించలేదు.

పక్క రాష్ట్రంలో ఏదైన జరిగితే వెంటనే స్పందించే ముఖ్యమంత్రి ఇప్పటికి ఎలాంటి సాయం ప్రకటించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంతో తమ కటుంబాలు పూర్తిగా రోడ్డున పడ్డాయని ఇప్పటికైన ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కటుంబాల వారు కోరుతున్నారు.



ప్రమాదానికి గురైన వాహనం (ఫైల్)

30 నుంచి నిరాహార దీక్ష చేస్తా

యువశక్తి సరికొత్త దిశగా ప్రయాణించి అద్భుతాలు సృష్టించాలి : అన్నాహాజారే

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: ఈ నెల 30వ తేదీ నుంచి నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ప్రముఖ గాంధేయవాది అన్నా హాజారే ప్రకటించారు. తెలంగాణ జాగృతి అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సు హైదరాబాద్‌లో హెచ్ఐసిసిలో శనివారం ఎంపి, జాగృతి అధ్యక్షురాలు కవిత.. ముఖ్య అతిథిగా హాజరైన అన్నా హాజారే కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సదస్సుకు 135 దేశాల నుంచి 550 మంది ప్రతి నిధులు, 40 మంది వివిధ రంగాల ప్రముఖులు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. గాంధేయ మార్గంలో సుస్థిర అభివృద్ధి, ఆవిష్కరణలు అనే అంశంపై సదస్సు జరుగుతోంది. ముఖ్య అతిథులు గా అన్నా హాజారేతో పాటు.. ప్రత్యేక అతిథిగా శాప్ మాజీ ప్రధాన కార్యదర్శి అర్జున్ బహ దూర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నా హాజారే మాట్లాడుతూ లోకపాల్, లోక యుక్త 2013లో తయారైందని, 2014లో చట్టరూపం దాల్చిందని గుర్తుచేశారు. తాను అధికారం లోకి వచ్చిన వెంటనే లోక్‌పాల్‌ను నియమిస్తానని బిజెపి ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోదీ ప్రకటించారని పేర్కొన్నా రు. అదే ఏడాదిలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఎంతోకొంత దీనిపై ముందడుగు పడ నుందని ఆశించాను, కానీ గడిచిన ఐదు సంవత్సరాలు ఏమీ చేయలేదన్నారు. అధికారం చేపట్టి ఇంతవరకూ లోక్‌పాల్‌ను నియమించ లేదన్నారు. ఇందుకు నిరసనగా తాను ఈ నెల 30 నుంచి తన స్వగ్రామమైన రాలేగావ్ సిద్దిలో నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు అన్నా హాజారే పేర్కొన్నారు. ఏదిఏ.. ఐదేళ్ల ప్రాతిపదికగా లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆయన సూచించారు. యువశక్తి సరికొత్త దిశగా ప్రయాణించి అద్భుతాలు సృష్టించాలని అన్నా హాజారే హితవు పలికారు. జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలపై ముందే స్పష్టత ఉండాలన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా వెనుకడుగు వేయొద్దన్నారు. నిరంతరం నేర్చుకోవాలనే జిజ్ఞాస కూడా యువతలో ఉండాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు మనల్ని దేవు డు ఇక్కడికి పంపారన్నారు. భగవంతుడు పుణ్యక్షేత్రా ల్లోనే కాదు..అన్నిచోట్ల ఉంటాడని అని అన్నా హాజారే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంపై సామాజిక ఉద్యమ కారుడు అన్నా హాజారేప్రశంసల వర్షం కురిపించారు.



శనివారం హెచ్ఐసిసిలో నిర్వహించి అంతర్జాతీయ యువజన నాయకత్వ సదస్సులో పాల్గొన్న అన్నాహజారే, నిజామాబాద్ ఎంపి కవిత తదితరులు

సుస్థిర అభివృద్ధికి పనిచేయాలి: ఎంపి కవిత

ఈ సదస్సులో ఎంపీ కవిత మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలన్నీ మనకు మనం సృష్టించుకున్న వేన న్నారు. ప్రపంచంలో ఏటా 22 వేల మంది చిన్నారులు చనిపోతున్నారన్నారు. సుస్థిర అభివృద్ధికి ఉత్పాదంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. మన వల్ల ఉద్భవించిన కొన్ని సమస్యలకైనా ఈ సదస్సులో పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నానని ఆమె పేర్కొన్నారు. మనమంత కలిసికట్టుగా చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని కవిత వెల్లడించారు.

సమష్టిగా నేను ముందుకు వెళతా: భట్టి

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: అసెంబ్లీలో సీఎల్పీ ప్రజల గొంతుకై పనిచేస్తానని, సమిష్టిగా అందరితో కలిసి వెళ్లనున్నట్లు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎల్పీగా బాధ్యతలు తనకు అప్పగించినందుకు ఎఐసిసి రాహుల్‌గాంధీకి, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యేలా నిర్మాణాత్మకంగా పనిచేస్తామన్నారు. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదన్నారు. గతంలో చెప్పిన హామీలను ఇప్పుడు చెప్పారని, నిరుద్యోగుల గురించి వాస్తవాలు చెప్పిఉంటే సంతోషించే వాళ్లమన్నారు. పింఛన్, నిరుద్యోగ భృతిపై ఊసేలేదన్నారు. బహిరంగ సభలో ప్రసంగించినట్లు గవర్నర్ ప్రసంగం ఉందన్నారు. సభను హుందా, ప్రజాస్వామయుతంగా నడుపుతారని ఆశిస్తున్నామన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ శాసనసభ పక్షం నేతగా ఎన్నికైన మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్కను పిసిసి ఘనంగా సన్మానం చేసింది. శనివారం గాంధీ భవన్‌కు వచ్చిన భట్టి విక్రమార్కను టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో గజమాలతో సన్మానం చేశారు.

కెసిఆర్ స్పీచ్‌ను గవర్నర్ కాపి కొట్టారు : షబ్బీర్ అలీ

గవర్నర్ ప్రసంగం కాపీ పేస్ట్‌లా సాగిందని కౌన్సిల్ సభ్యులు షబ్బీర్ అలీ అన్నారు. ప్రచార సభలో కెసిఆర్ స్పీచ్‌ను గవర్నర్ కాపి కొట్టారన్నారు. రైతు రుణమాఫీ, పింఛన్, డబుల్ బెడ్ రూంలు ఎప్పుడిస్తారో గవర్నర్ చెప్పిఉంటే బాగుండేదన్నారు. నిరుద్యోగభృతి, ఉద్యోగాలు, రిటైర్‌మెంట్ స్పష్టత లేదన్నారు. ముస్లిం రిజర్వేషన్లపై గవర్నర్ ప్రసంగంలో మైనార్టీగా ప్రస్తావించారు. దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు.

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదు: శ్రీధర్‌బాబు

గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీలేదని, 2014లో రైతులకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో చెప్పినవే గవర్నర్ ప్రస్తావించారు. విద్యుత్ మిగులుపై గవర్నర్ అబద్ధాలు చదివారు. గత ప్రభుత్వాలు తప్పుచేసినట్లు అనడం సరైంది కాదన్నారు. దేశంలో మిగులు విద్యుత్ ఘనత కాంగ్రెస్ ఘనత అన్నారు.

రుణామాఫీపై క్లారిటీ లేదు: గండ్ర వెంకటరమణారెడ్డి

రుణామాఫీపై క్లారిటీ లేదని గండ్ర రమణారెడ్డి అన్నారు. ఏకకాలంలో చేస్తారో లేదో చెప్పాలన్నారు. రైతబంధు పథకంలో ఇంకా చాలామంది రైతులకు డబ్బులు అందలేదన్నారు. దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

ఎట్టకేలకు చిక్కిన అంతర్రాష్ట్ర సిమ్ స్వాప్ ముఠా

ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఫోర్జరీతో పలు కంపెనీల నుంచి రూ.2 కోట్లు స్వాహా

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: పేరుమోసిన కంపెనీల ఇంటర్నెట్ బ్యాంకు ఖాతాలను ఫోర్జరీ చేసి వాటి యజమానులకు తెలియకుండా డబ్బులను కాజేస్తున్న ఓ ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఫోర్జరీకి వాడే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా నాయకుడు నైజీరియన్ కాగా అతను అక్కడి నుంచే చక్రం తిప్పుతున్నట్లు తేలింది. దీనికి సంబంధించిన వివరాలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ విశ్వనాథ్ చెన్నప్ప సజ్జనార్ శనివారం మీడియాకు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఇబిగో ఇన్నోసెంట్ అలియాస్ జేమ్స్ భారత్‌లో అనేక ఫోర్జరీ కేసుల్లో నిందితుడు. ఇం టర్నెట్ బ్యాంకింగ్ విషయంలో మంచి పరిజ్ఞానం కలిగిన ఇతను తనకున్న తెలివితేటలతో బడా కంపెనీల ఇంటర్నెట్ ఖాతాల నుంచి వాటి యజమానులకు తె లియకుండా క్షణాల వ్యవధిలో లక్షలాది రూపాయలను కాజేస్తుంటాడు. ఇతని ముఠాలో నైజీరియాకు చెంది ప్రస్తుతం కోల్‌కతాలో వున్న ఒడఫా హెన్రీ (25), కో ల్‌కతాకే చెందిన సంతోష్ బెనర్జీ (52), అంకన్ సాహ (31), రజత్ కుండు (35), చందన్ వర్మ (42), సంజిబ్ దాస్ (38)లు సభ్యులుగా వున్నారు. ఈ ముఠా పక్కా ప్రణాళికతో వ్యవహరించి బడా కంపెనీల ఖాతాల నుంచి డబ్బులను కాజేస్తుంటుంది. ఇందులో భాగంగా మొదట ఆయా కంపెనీల ఇంటర్నెట్ బ్యాంకు ఖాతాల వివరాలను ఆన్‌లైన్‌ను, వెబ్‌సైట్‌లను పరిశీలిస్తూ తెలుసుకుంటుంది. దీని తరువాత వాటి యజమానుల వివరాలను తెలుసుకుంటుంది.

అనంతరం య జమానుల సెల్‌ఫోన్ నంబర్లను తెలుసుకుని, వారికి తెలియకుండానే సిం కార్డులు పడిపోయాయనో.. చోరీకి గురయ్యాయనో.. చెబుతూ తప్పుడు పత్రాలు సమ ర్పించి సెల్‌ఫోన్ కంపెనీల నుంచి అదే నంబర్‌తో డూప్లికేట్ సిం కార్డులు తీసుకుంటుంది. ఇదే సమయంలో ముఠా సభ్యులు సెల్‌ఫోన్ కంపెనీ నిర్వాహకులతో మాట్లాడి గంట లేదా రెండు గంటల పాటు కంపెనీ అధికార సెల్‌ఫోన్‌లను పని చేయకుండా చేస్తారు. ఈ విషయాలేవి కంపెనీల యజ మానులకు తెలియదు. అన ంతరం సెల్‌ఫోన్ నంబర్లు ఆన్ కాగానే రెప్పపాటులో ఇంట ర్నెట్ బ్యాంకు ఖాతాల నుంచి లక్షలాది రూపాయలు వేరే ఖాతాలకు బదిలీ అయిపోతాయి. కొన్ని సార్లు ఇంటర్నెట్ బ్యాంకు ఖాతాల నుంచి వేరే ఖాతాలకు డబ్బులు బదిలీ అయ్యే సమయంలో సిం కార్డులను వాడి స్వాపింగ్ చేసే విధానాన్ని ఈ ముఠా అ నుసరిస్తుంటుంది. ఇంకొన్నిసార్లు క్రెడిట్, డెబిట్ కార్డులను వాడి డబ్బులను డ్రా చేస్తుంటుంది. ఈ విషయాలు ఆయా కంపెనీల యజమానులకు తెలిసే సరికి జరగాల్సిన నష్టం జరిగి పోతుంటుంది. సైబరాబాద్‌లోని చింతల్‌కు చెందిన పంతం వెంకటకృష్ణ అనే ఓ వ్యాపారి ఖాతా నుంచి గత డిసెంబర్ 15వ తేదీన ఇదే విధంగా రెండు విడతలుగా తొమ్మిది లక్షల రూపాయలు మరో ఖాతాకు బదిలీ అయ్యింది. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సి ం స్వాప్ ము ఠా గోల్‌మాల్ బాగోతం వెలుగు చూసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు కేసును విచారించగా నైజీరియన్ జేమ్స్ ముఠా బాగోతం వెలుగు చూసింది. ఈ ముఠా హైదరాబాద్‌లోని సిలికాం సిస్టమ్స్ నుంచి 24 లక్షల రూపాయలను, చెన్నైలోని ఎస్‌కెఎస్ కంపెనీ నుంచి 25 లక్షల రూపాయలను, కోల్‌కతాలోని దవే ఇంప్లెక్స్ నుంచి 25 లక్షల రూపాయలను, అహ్మదాబాద్‌లోని నాప్చర్ అనే కంపెనీ నుంచి 13 లక్షల రూపాయలను, కోల్‌కతాలోని అబెల్ లాజిస్టిక్స్ నుంచి 48 లక్షల రూపాయలను కాజేసింది. దీంతో పాటు మరో ఎనిమిది కం పెనీల నుంచి కూడా పెద్ద మొత్తంలో నగదును కాజేసింది. ఈ ముఠా నాయకుడు జేమ్స్ పరారీలో వుండగా మిగతా ఆరుగురిని అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 17 సెల్ ఫోన్లు, ఒక లాప్‌టాప్, మూడు హార్డ్ డిస్క్‌లు, రెండు నకిలీ రబ్బర్ స్టాంపు లు, మూడు చెక్ బుక్కులు, మూడు పాస్ బుక్కులు, ఆరు డెబిట్ కార్డులు, రెండు ఆధార్ కార్డులు, ఒక పాన్ కార్డు, మరో లామినేషన్ యంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఈ తరహా ముఠాల పట్ల అందరు అప్రమత్తంగా వుండాలని సైబరాబాద్ పోలీసు కమిషనర్ సజ్జనార్ కోరారు. ముఖ్యంగా కంపెనీల నిర్వాహకులు తమ మెయిల్స్ విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అపరిచితులతో సమా చారం ఇచ్చిపుచ్చుకోరాదని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిసిఎస్ డిసిపి జానకీ షర్మిలా తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్ పోలీసులకు చిక్కిన సిమ్ స్వాపింగ్ ముఠా

దివ్యాంగులకు చేయూత అందకపోతే అభివృద్ధికి అర్థం లేదు: ఉపరాష్ట్రపతి

సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 19, ప్రభాతవార్త: దివ్యాంగులకు చేయూత అందకపోతే అభివృద్ధికి అర్థం లేదని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. శనివారం మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో దివ్యాంగుల సహాయార్థం ఏర్పాటుచేసిన సుధాచంద్రన్ నృత్య ప్రదర్శనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై తిలకించారు. ఈసందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఒక కాలు కోల్పోయినా సరే సుధాచంద్రన్ నృత్యం పట్ల అమితమైన అనురక్తితో ఉన్నారని, ఆమె పట్టుదలే ఆమెను నాట్యమయూరిని చేసిందన్నారు. జీవితంలో సంకల్ప బలం ఉన్నట్లయితే ఎవరైనా తాము అనుకున్నది సాధించవచ్చు అన్నదానికి సుధాచంద్రన్ చక్కని ఉదాహరణ అని పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాయని, ఇంకా ఎంతో చేయాల్సివుందన్నారు. దివ్యాంగుల పట్ల వివక్షను తొలగించి సమానత్వాన్ని తీసుకువచ్చేందుకు ప్రతి వ్యక్తి తన బాధ్యతగా కృషిచేయాలన్నారు. దివ్యాంగులు గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేందుకు వారికి ప్రభుత్వంతోపాటు ప్రేటు సంస్థలు అవకాశాలను కల్పించాలని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి సమాజంలో అందరిలా బతకాలనే ఆశతో ముందుకు సాగేలా తోడ్పాటునందించాలన్నారు.

కెసిఆర్‌ను కలిసిన కాంగ్రెస్ ఆదివాసీ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: సిఎం కేసిఆర్‌ను కాంగ్రెస్ ఆదివాసీ ఎమ్మెల్యేలు శనివారం కలిశారు. కేసిఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, ఆత్రం సక్కు, సీతక్క, పోడెం వీరయ్యలు ఉన్నారు. పోడు భూములు, ఆదివాసీ సమస్యలు పరిష్కరించాలని ఈ ఎమ్మెల్యేలు సిఎంను కోరినట్లు చెబుతున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఆదివాసీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతానని కేసిఆర్ ఈసందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హామీ ఇచ్చారు. ములుగు జిల్లా ఏర్పాటు చేసినందుకు సిఎంకు సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి అసెంబ్లీ లాబీలో మాట్లాడుతూ త్వరలో కేసిఆర్‌ను కలుస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తన నియోజకవర్గ ప్రజల కోసం కేసిఆర్‌ను కలుస్తానని ప్రకటించారు. తన అవసరం ముఖ్యమంత్రికి లేదని..నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అవసరం తనకు ఉందని ఆయన స్పష్టం చేశారు. అపాయింట్‌మెంట్ ఇచ్చేవరకు వేచి చూస్తానని కూడా జగ్గారెడ్డి చెప్పారు. తన నియోజకవర్గానికి సిఎం వస్తే సన్మానం చేస్తానని, లేకుంటే సైలెంట్‌గా ఉంటానని ఆయన వెల్లడించారు.

నేడు గవర్నర్ ప్రసంగంపై చర్చ

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త : ఆదివారం శాసనసభ, శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై చర్చ జరగనుంది. ఉదయం 10-30 గంటలకు అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ ఈచర్చను ప్రారంభించనుండగా..మరో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బలపర్చనున్నారు. అలాగే అటు శాసనమండలిలో విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చర్చను ప్రారంభించ నున్నారు. మరోవిప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ప్రసంగాన్ని బలపర్చనున్నారు.

అసెంబ్లీ మీడియా పాయింట్

రేసులో ఉన్నమాట వాస్తవమే..రాహుల్ నిర్ణయమే ఫైనల్

రాహుల్‌గాంధీ నిర్ణయాన్ని ఆహ్వానిస్తున్నాం .బట్టివిక్రమార్కమీద నాకు పూర్తి నమ్మకం ఉంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలమంతా ఐక ్యంగా పనిచేస్తాం.సిఎల్పి రేసులో నేను ఉన్నమాట వాస్తవమే కానీ మాఅధ్యక్షుడు రాహుల్‌గాంధీ నిర ్ణయమే మాకు ఫైనల్.నేను ఏపదవికి ప్రయత్నించడం లేదు. రాహుల్‌గాంధీ నాకు ఏబాధ్యత అప్పజెప్పినా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా. వందకు వందశాతం సీఎల్పీ నేత ఎంపికపై అందరం సంతృప్తిగానే ఉన్నాం. మా ఇమేజ్ తగ్గించడానికి మేము పార్టీ మారుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అందులో పార్టీ వారు కూడా ఉన్నారు. మేము పార్టీ వీడే ప్రసక్తేలేదు ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలపక్షానే పోరాతాం.

-కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే (మునుగోడు)

ఆదివాసీల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లాం

హరిత హారం పేరుతో అదివాసులు సాగుచేస్తున్న భూమిని లాక్కుంటున్నారు. ఈవిషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లాం.ఫిబ్రవరిలో ఆదివాసుల నియోజక వర్గాల్లో టూర్ ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. మేడారం సమ్మక్క సారక్క జిల్లా ఏర్పాటు చేసినందుకు సిఎంకు కృతజ్ఞతలు తెలిపాము.

- సీతక్క, కాంగ్రెస్ ఎమ్మెల్యే (ములుగు)

దళితుడికి సిఎల్పీ ఇచ్చినందుకు రాహుల్‌కు కృతజ్ఞతలు

దళితనేతైన మల్లుబట్టివిక్రమార్కకు సీఎల్పీ పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్‌నేత రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఆదివాసీలు విద్య,వైద్య పరంగా పడుతున్న ఇబ్బందులను సీఎంకు వివరించాము. ఒక గంట సేపు మేము చెప్పిన సమస ్యలను సీఎం ఓపికగా విన్నారు. మాసమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

-కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కాంతారావు

హిందువులను గౌరవించని పార్టీ ఎంఐఎం

ధర్మపట్ల దేశం పట్ల నమ్మకం లేని ఎంఐఎం ప్రొటెం స్పీకర్‌గా ఉంటే ఎలా ప్రమాణం చెయ్యాలి. అందుకే శనివారం అసెంబ్లీ లో నూతన స్పీకర్ ముందు ఆయన ఛాంబర్‌లో ప్రమాణం స్వీకారం చేసాను.బంగారు తెలంగాణ చేయాలంటే కేసీఆర్ మా అందరి మనోభావాలు పరిగణంలోకి తీసుకోవాలి. నేను తీసుకున్న నిర్ణయానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారు. సిఎం కూడా పరిశీలనలోకి తీసుకోవాలి.టిఆర్ఎస్ మేనిఫెస్టో చదివాను కొత్తసీసాలో పాత సారా లాగా ఉంది. నీళ్ల లేని గ్రామాలకు ఎప్పటివరకు నీళ్ల ఇస్తారో చెప్పాలి. హైదరాబాద్ గురించి గవర్నర్ ప్రసంగంలో లేదు. పోయిన పాలనలో ప్రజలను మోసంచేశారు. ఇప్పడైనా మంచిపాలన అందించాలని కోరుకుం టున్నా.

-రాజాసింగ్, బిజెపి ఎమ్మెల్యే (గోషామహల్)

మాటకారి ప్రభుత్వం..

గవర ్నర్ ప్రసంగంలో కొత్తదనమేమీ లేదు..గతంలో చెప్పినవే మళ్లీ చదివి వినిపించారు. ఇప్పటివరకు ఇచ్చిన హామీల విషయంలోనే క్లారిటీ లేదు. నిరుద్యోగులకు నిరుతా ్సహామైన స్టేట్‌మెంట్ ఇది. ఆయుశ్మాన్‌భవ పథకం ద్వారా పేదప్రజలకు న్యాయం జరుగుతుంది అట్లాంటి పథకాల ప్రస్తావన ప్రసంగంలో లేదు. కేంద్ర ప్రభుత ్వం రాష్ట్రానికి చేసిన ఒక్క పథకం కూడా గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదు.

-రాంచందర్‌రావు, (బిజెపి ఎమ్మెల్సీ)

వచ్చే ఐదేళ్లలో చేసేదే ప్రజలకు చెప్పాం

ప్రభుత్వం చేపట్టిన పనులన్నీ గవర్నర్ ప్రసంగంలో ప్రశంసించారు. అభివృద్ధి సంక్షేమ ఫలాల ఫలితంగా రెండోసారి టిఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. గతంలో ఎన్నికలు అంటే మోచేతికి బెల్లంపెట్టి నాకించే విధంగా ఉండేవి. ఎన్నికల్లో ప్రజలకు చెప్పిన ప్రతి హామీని టిఆర్ఎస్ నెరవేర్చింది. వచ్చే ఐదేళ్లలో ప్రజలకు చేసేదే వారికి స్పష్టం చేశాం. 10శాతం ఎస్టీ,12శాతం ఎస్సీ రిజర్వేషన్‌పై కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలను నమ్ముకున్న పార్టీ టిఆర్ఎస్ పార్టీ.. ప్రజలు మాపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు కష్టపడి ముందుకు వెళ్తున్నాం.

-కర్నె ప్రభాకర్, (టిఆర్ఎస్ ఎమ్మెల్సీ)

గవర్నర్ ప్రసంగం అద్భుత సన్నివేశం

గతంలో గవర్నర్ ప్రసంగం చూస్తే దాడులు, పుస్తకాలు చించుడు చూశాం కానీ ఈరోజు గవర్నర్ ప్రసంగం అద్భుతంగా సాగింది. అన్నిపార్టీలవారు చప్పట్లు కొట్టడం అంటే రాష్ట్ర అభివృద్ధి వైపు నడుస్తుందనడానికి ఉదాహరణ. గవర్నర్ ప్రసంగంను అదరూ అంగీకారం తెలిపారు. అన్నిరంగాల్లో రాష్ట్రం ముందుకు పోతుంది.అన్నివర్గాల వారికి టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంది. తెలంగాణలో వెనకబడిక వర్గాలకు అన్యాయం జరిగిందని చంద్రబాబు అం టున్నారని విన్నాం.కానీ గొర్రెల,చేపలు పంపిణీ జరిగింది కాబట్టే ప్రసంగం ఇంత సజావుగా సాగింది. గ్రామ పంచాయితీలు, జిల్లాలు గత ప్రభుత్వాలు చెయ్యలేక పోయాయి.కానీ మేము 33జిల్లాలు చేశాం. గవర్నర్ ఉన్నది ఉన్న ట్లుగా మాట్లాడారు. దేశంలోనే నెంబర్‌వన్ ముఖ్యమంత్రి కేసీఆర్. ఎన్ని కల మేనిఫెస్టోను మేము భగవద్గీత,ఖురాన్,బైబిల్‌లా భావించి అమలు చేస్తున్నాం.

- శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్ ఎమ్మెల్యే (మహబూబ్‌నగర్)

జిల్లా అధ్యక్ష పదవులు కార్యకర్తలకు ఇవ్వాలి: విహెచ్

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: జిల్లా అధ్యక్ష పదవులు కార్యకర్తలకు ఇవ్వాలని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా అధ్యక్షులను అపాయింట్ చేస్తే పార్టీకి ఒక స్ట్రక్చర్ వస్తుందని అని పార్టీకి చెప్పానని, కానీ కుంతియా, పిసిసి చీఫ్‌లు వినలేదన్నారు. ఒంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీని వదిలిపెట్టి పోవడం చాలా అన్యాయం అన్నారు.

భట్టి విక్రమార్కను నియమించడం హర్షణీయం: మల్లు రవి

కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం నేతగా మల్లు భట్టి విక్రమార్కను అధిష్టానం నియమించడం హర్షణీయం అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం, మూడు సార్లు ఎమ్మెల్యేగా అనుభవం ఉన్న భట్టికి ఇలాంటి అవకాశం ఇవ్వడం అధిష్టానం తీసుకున్న మంచి నిర్ణయం అన్నారు.

భట్టి సమర్ధవంతమైన నాయకుడు: సర్వే

సిఎల్పీ విషయంలో హైకమాండ్ మంచి నిర్ణయం తీసుకుందని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. భట్టి విక్రమార్క సమర్థనాయకుడు అన్నారు.

ఎనిమిది వెబ్‌సైట్లకు పోలీసుల తాఖీదులు

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: వైఎస్సార్సీ నాయకురాలు వై.ఎస్ షర్మిలపై జరుగుతున్న దుష్ప్రచారం నేపథ్యంలో అందిన ఫిర్యాదును పురస్కరించుకుని సిసిఎస్ పోలీసులు ఎనిమిది వెబ్‌సైట్లకు నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై షర్మిల సిసిఎస్ పో లీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. దీనిపై విచారణ చేబట్టిన పోలీసులు ఐపి నంబర్ల ఆధారంగా ఎనిమిది వెబ్‌సైట్లను గుర్తించి వాటి నిర్వాహకులకు తాఖీదులు జారీ చేశారు.

గవర్నర్ ప్రసంగం టిఆర్ఎస్ మేనిఫెస్టోలా ఉంది: చాడ

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త : శాసనసభలో గవర్నర్ ప్రసంగం ఇటీవల ఎన్నికల్లో టిఆర్ఎస్ మ్యానిఫెస్టోలా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. సాధారణంగా గవర్నర్ ప్రసంగాల్లో నా ప్రభుత్వ అనడం అనవాయితీ అని కానీ..ఈసారి ఒకచోట టిఆర్ఎస్ ప్రభుత్వం అనడం అందుకు నిదర్శమని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగంలో ఎక్కడా ప్రభుత్వో ద్యోగాల భర్తీ ఊసే లేకపోవడం దారుణమన్నారు.

జిఎస్టీ అధికారులు తనిఖీలు

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త : షెల్ కంపెనీల ద్వారా లబ్ది పొందు తున్నటువంటి వ్యాపారులను పసిగట్టి హైదరాబాద్ జిఎస్‌టి కమిషనరేట్ అధికారులు పట్టుకున్నారు. రూ.500 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న ఐరన్ అండ్ స్టీల్ వ్యాపార సంస్థ యజమాని ఇంటిపై కమిషనరేట్ వారు శనివారం తనిఖీలు చేసింది. శంకరంపేట, నాచారం యూనిట్లపై సోదాలలో అనేక అక్రమాలు బయటపడ్డాయి. సుమారు రూ.40 కోట్ల మేరకు మూడు డొల్ల సంస్థల ద్వారా నకిలీ ఇన్వాయిసెస్ జారీ చేసినట్లు వెల్లడైంది. ఈ నకిలీ ఇన్వాయిసెస్ జారీ ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.4 కోట్ల మేరకు నష్టం జరిగిందని కమిషనర్ గుర్తించారు.

పార్టీ ఫిరాయింపుల ప్రోత్సాహంపై స్పందన ఏది?: చాడ

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: శాసనసభలో గవర్నర్ ప్రసంగం ఇటీవల ఎన్నికల్లో టిఆర్ఎస్ మ్యానిఫెస్టోలా ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. చట్టసభల్లో విచ్చలవిడిగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్తహించడంపై ఎలాంటి వ్యాఖ్య చేయకపోవడం దురదృష్టకరమని వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY : Draw No:188 DrawDate on:19/01/19

SINGAM SERIES
1st Prize Rs.50,000/- 275612
2nd Prize Rs.7,000/- 67669
3rd Prize Rs.3,500/-
06119 22273 22865 23879 39332
50163 58101 64521 72880 97996
4th Prize Rs.200/-
0990 2806 4062 4899 5517 5969 6279
7250 8402 8533
5th Prize Rs.100/-
4625 4692 4897 4993 7951 8110 8801
8860 9296 9892
6th Prize Rs.50/-
0060 2063 3303 4933 6014 7516 9130
0082 2076 3501 4940 6059 7648 9400
0275 2103 3693 4995 6350 7743 9408
0307 2211 4003 5042 6419 7753 9538
0401 2344 4088 5198 6693 7797 9558
0847 2374 4092 5431 6704 7802 9772
1121 2489 4141 5566 6761 7829 9804
1159 2921 4188 5762 6771 7870 9891
1168 3063 4235 5770 6776 7895 9897
1507 3074 4247 5806 6848 8360 9924
1538 3108 4327 5808 6881 8376
1732 3134 4449 5878 7174 8475
1751 3145 4728 5931 7301 8659
1968 3250 4895 5965 7372 8702
1971 3280 4932 6001 7467 8943

KUIL SERIES
1st Prize Rs.50,000/- 343133
2nd Prize Rs.7,000/- 13928
3rd Prize Rs.3,500/-
15562 20682 20876 33664 51467
63179 72829 76322 87119 99557
4th Prize Rs.200/-
2470 3105 3571 4547 5062 6851 7771
8088 8404 9046
5th Prize Rs.100/-
2702 5156 5309 5528 5638 6564 7099
7693 8428 9979
6th Prize Rs.50/-
0006 1594 3094 3871 6506 7969 9262
0239 1833 3136 3958 6515 7993 9399
0346 1838 3164 4152 6521 7994 9415
0420 1854 3174 4199 6643 8023 9480
0501 2068 3247 4203 6723 8192 9581
0603 2069 3419 4628 6764 8216 9624
0638 2096 3604 4645 6873 8229 9680
0746 2182 3658 4750 7273 8384 9741
0781 2382 3717 4912 7326 8476 9928
0899 2410 3720 5073 7379 8479 9962
1154 2548 3729 5222 7496 8523
1165 2626 3738 5446 7875 8823
1383 2776 3772 5573 7898 8917
1490 2856 3802 6497 7901 9052
1552 3061 3810 6503 7943 9191

ROSA DEER DIAMOND SATURDAY : Draw No:188 DrawDate on:19/01/19

ROSA SERIES
1st Prize Rs.50,000/- 134389
2nd Prize Rs.7,000/- 23015
3rd Prize Rs.3,500/-
02343 04761 18266 23146 24741
45956 48023 52086 93523 95746
4th Prize Rs.200/-
0911 1283 4396 5719 6319 7160 7335
8742 8790 8960
5th Prize Rs.100/-
0189 4064 5077 5470 5867 6664 7601
8350 8909 9250
6th Prize Rs.50/-
0309 1762 3038 4752 6924 8280 9303
0362 1818 3155 4840 6991 8324 9322
0403 1824 3369 5260 7019 8446 9525
0960 1855 3452 5362 7436 8449 9539
1026 2346 3521 5387 7707 8647 9564
1323 2397 3545 5600 7723 8810 9595
1420 2398 3826 5604 7751 8832 9711
1425 2490 3841 5983 7845 8893 9716
1436 2512 3957 6214 7975 8908 9751
1445 2670 4049 6434 8041 8946 9942
1464 2717 4126 6478 8045 8988
1526 2773 4218 6502 8050 9070
1549 2901 4233 6577 8139 9090
1609 2904 4242 6892 8169 9240
1727 2950 4288 6903 8244 9257

DEER SERIES
1st Prize Rs.50,000/- 172675
2nd Prize Rs.7,000/- 42224
3rd Prize Rs.3,500/-
11409 30418 43317 50959 52535
70908 72351 78999 80581 97751
4th Prize Rs.200/-
1047 1131 2028 2463 2608 3157 4606
4670 7024 9273
5th Prize Rs.100/-
0568 0933 1372 2178 5732 6694 7383
9567 9945 9985
6th Prize Rs.50/-
0044 0979 2451 4368 5441 6708 8754
0110 1011 2798 4482 5713 7009 8865
0152 1060 2834 4550 5738 7051 8915
0169 1062 2881 4565 5751 7167 9003
0244 1094 2933 4757 5789 7313 9016
0547 1179 2942 4844 5893 7393 9018
0560 1265 3590 4893 5933 7514 9117
0564 1334 3719 4916 5986 7665 9133
0573 1502 3761 5179 6013 7709 9349
0575 1638 3926 5199 6028 7912 9901
0590 1845 4208 5210 6393 8010
0659 2156 4271 5223 6436 8129
0885 2168 4276 5241 6454 8177
0944 2225 4290 5421 6633 8186
0961 2360 4313 5439 6647 8474

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:188 DrawDate on:19/01/19

THANGAM SERIES
1st Prize Rs.50,000/- 151849
2nd Prize Rs.7,000/- 15209
3rd Prize Rs.3,500/-
00881 16860 19836 51294 59349
68819 69462 74649 81527 83379
4th Prize Rs.200/-
0153 1288 3181 3227 3550 5544 6457
6799 7832 8792
5th Prize Rs.100/-
0839 1677 4810 5453 6726 7450 7523
7923 8299 9763
6th Prize Rs.50/-
0211 1414 2996 4626 5769 7452 8905
0214 1505 3086 4671 5824 7580 9189
0357 1611 3106 4690 5843 7696 9282
0374 1859 3211 4727 5929 7759 9359
0385 2179 3344 4758 6159 7839 9416
0509 2195 3395 4935 6271 7867 9428
0593 2229 3396 4939 6688 7873 9454
0614 2324 3422 5006 6712 7949 9551
0643 2387 3446 5043 6745 8233 9768
0821 2442 3616 5104 6797 8459 9843
0863 2600 3769 5115 6853 8488
0870 2616 3843 5149 6878 8540
0904 2746 3917 5586 7071 8594
1074 2750 4157 5624 7192 8611
1204 2817 4477 5768 7261 8802

NALLANERAM SERIES
1st Prize Rs.50,000/- 866313
2nd Prize Rs.7,000/- 08016
3rd Prize Rs.3,500/-
04495 09676 28593 33891 56024
62289 70432 70505 72399 98704
4th Prize Rs.200/-
2430 2919 4549 5749 5865 6041 6533
7679 8845 9044
5th Prize Rs.100/-
0102 5009 6800 7014 7188 7414 7566
9027 9118 9321
6th Prize Rs.50/-
0353 1595 3097 4618 6262 7246 9041
0361 1643 3115 4988 6263 7422 9102
0524 1772 3206 5068 6305 7513 9145
0705 2002 3228 5148 6358 7518 9155
0742 2031 3234 5186 6547 7602 9446
0811 2084 3774 5460 6614 7823 9661
0869 2132 3803 5591 6689 8296 9663
0925 2176 3862 5616 6754 8310 9757
1031 2234 3893 5676 6882 8347 9818
1138 2244 3911 5786 6895 8546 9917
1145 2347 4053 5910 6975 8551
1230 2929 4097 6030 6998 8694
1268 2951 4118 6053 7026 8872
1316 2963 4252 6141 7103 8921
1558 3014 4419 6206 7154 8969

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:188 DrawDate on:19/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50,000/- 132473
2nd Prize Rs.7,000/- 62025
3rd Prize Rs.3,500/-
13633 14761 23516 28500 29054
40327 60122 61763 68261 98222
4th Prize Rs.200/-
1699 3124 3143 3219 3474 4794 5016
6127 7204 7847
5th Prize Rs.100/-
0715 0871 2793 4754 5247 5635 6218
7121 7413 8208
6th Prize Rs.50/-
0240 1439 2910 4704 6038 8087 9350
0289 1449 2926 4723 6193 8097 9412
0339 1692 2952 4736 6211 8163 9496
0435 1710 3021 4791 6264 8247 9522
0459 1724 3102 4869 6676 8331 9560
0544 1801 3236 4877 6679 8443 9592
0680 1847 3466 5127 6845 8520 9616
0731 1894 3499 5133 6961 8627 9715
0751 1970 3796 5206 7021 8752 9846
0767 2138 4123 5366 7298 8779 9929
0946 2160 4144 5744 7431 8808
1141 2557 4197 5756 7439 8862
1199 2594 4301 5782 7557 8984
1243 2677 4341 5854 7884 9136
1263 2751 4534 5964 7926 9301

VISHNU SERIES
1st Prize Rs.50,000/- 134137
2nd Prize Rs.7,000/- 54007
3rd Prize Rs.3,500/-
01375 08275 09079 16406 22042
32454 43206 56836 71541 79619
4th Prize Rs.200/-
1070 3073 3444 4987 5098 5801 6157
6259 8672 8724
5th Prize Rs.100/-
0460 1476 2241 3671 4375 4892 7754
7948 8922 9009
6th Prize Rs.50/-
0029 1892 3585 4789 6376 7501 8836
0039 2038 3611 4868 6435 7534 8839
0440 2115 3635 5170 6546 7576 8997
0481 2284 3637 5259 6583 7784 9061
0657 2294 3669 5269 6591 7817 9101
0993 2315 3707 5281 6611 7863 9104
1137 2853 3832 5310 6724 7935 9497
1198 2896 3929 5350 6933 8160 9518
1401 2916 4173 5416 6968 8213 9683
1556 2972 4211 5798 6980 8277 9828
1604 3110 4356 5994 7005 8337
1623 3187 4369 5996 7074 8521
1632 3240 4528 6104 7306 8571
1696 3310 4585 6207 7318 8626
1821 3428 4700 6299 7498 8829

SWARNALAXMI GOLD SATURDAY
Draw No:188 DrawDate on:19/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50,000/- 995565
2nd Prize Rs.7,000/- 29991
3rd Prize Rs.3,500/-
16041 28803 40941 46929 49885
59303 75999 92722 96965 99852
4th Prize Rs.200/-
1142 1606 3010 3390 4219
4779 8644 8683 8902 9556
5th Prize Rs.100/-
1315 2571 2615 2766 3295
3883 4822 5072 6914 7170
6th Prize Rs.50/-
0125 0920 1851 2607 3276 4031 4800 5450 6019 6622 7185 7564 8219 8573 9745
0237 1049 1864 2665 3312 4224 4917 5495 6134 6645 7221 7694 8269 8663 9785
0402 1056 1957 2680 3330 4231 4974 5512 6246 6807 7228 7752 8301 8678
0430 1220 1974 2685 3441 4293 5105 5697 6267 6970 7330 7810 8334 8959
0477 1312 1986 2917 3531 4463 5204 5758 6488 6983 7461 7957 8373 9030
0555 1320 2262 3030 3634 4484 5205 5849 6504 7031 7497 7976 8564 9188
0891 1508 2313 3033 3888 4491 5293 5987 6617 7042 7499 8189 8569 9256

ప్రైజ్‌మనీపై మండిపాటు

న్యూఢిల్లీ: శుక్రవారం మెల్‌బోర్న్ వేదికగా జరిగిన మూడో వన్డేలో భారత్ 7 వికెట్ల తేడాతో గెలిచి మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో నెగ్గిన సంగతి తెలిసిందే. అయతే ఈమ్యాచ్ విజయంలో కీలకపాత్ర పోషించిన లెగ్‌స్పిన్నర్ యజువేంద్ర చాహల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరించగా....సిరీస్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబర్చిన ధోనికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు దక్కింది. మ్యాచ్ అనంతరం నిర్వాహకులు ధోని, చాహల్‌లకు క్రికెట్ ఆస్ట్రేలియా ఈ ట్రోఫీలతో పాటు



రూ.35వేలు (500 అమెరికన్ డాలర్లు) చొప్పున చెక్కులను క్యాష ప్రైజ్‌గా అందజేసింది. ఈ చెక్కువ విషయమే గవాస్కర్‌కు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. స్పాన్సర్లు, ప్రసార హక్కుల ద్వారా భారీ మొత్తం ఆర్జిస్తోన్న క్రికెట్ ఆస్ట్రేలియా తక్కువ మొత్తాన్ని అందజేయడంపై గవాస్కర్ మండిపడ్డారు. ఆటగాళ్ల ద్వారా లాభాలు పొందుతున్న నిర్వాహకులు దానిలో వాటాను పంచాల్సిన అవసరం ఉందని సన్నీ అభిప్రాయపడ్డాడు. ప్రసార హక్కుల ద్వారా భారీ మొత్తాన్ని ఆర్జిస్తోన్న నిర్వాహకులు ఆటగాళ్లకు సముచితమైన ప్రైజ్ మనీ ఎందుకు ఇవ్వరని గవాస్కర్ నిలదీశారు. స్పాన్సర్లు రావడానికి ప్రధాన కారణం ఆటగాళ్లేనని గవాస్కర్ ఈసందర్భంగా గుర్తుచేశారు. ఆటగాళ్లకు 500డాలర్లు ఇవ్వడం ఏమిటీ...? పైగా జట్టుకు కేవలం ట్రోఫీ మాత్రమే అందించారు. ప్రసార హక్కుల ద్వారా భారీగా ఆర్జించిన నిర్వాహకులు ఆటగాళ్లకు మంచి నగదు బహుమతి ఎందుకు ఇవ్వట్లేదు..? ఆట ద్వారా ఆదాయం రావడంలో ఆటగాళ్లే కీలకం కదా. అలాంటప్పుడు వాళ్లకు తగిన విధంగా నగదు అందించాలని గవాస్కర్ అన్నాడు. వింబుల్డన్ విజేతలకు ఇస్తోన్న ప్రైజ్‌మనీ చూడండి. నిజంగా అద్భుతం. సంపద సృష్టిలో ఆటగాళ్లే ముఖ్యం. వారికి సముచితంగా రివార్డు అందజేయాలి. వింబుల్డన్‌లో తొలి రౌండ్‌లో ఓడిన కూడా ఆటగాడికి రూ.36లక్షలు అందుతాయి. సింగిల్స్ విజేతగా నిలిచిన ప్లేయర్లకు దాదాపు రూ.21కోట్లు ఖాతాలో చేరతాయి. టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనను దిగ్విజయంగా ముగించిన సంగతి తెలిసిందే.



వాహ్..క్యా క్యాచ్ హై!

సిడ్నీ: అసలైన క్రికెట్ మజా కేవలం పురుషుల క్రికెట్‌లోనే ఉంటుందనుకుంటే పొరపాటు పడినట్లే. సంచలన ఇన్నింగ్స్‌లు నమోదు చేస్తూ...పురుషుల క్రికెట్‌లోనూ సాధ్యంకాని కొత్త రికార్డులను మహిళా క్రికెటర్లు సృష్టిస్తున్నారు. తాజాగా గెలుపును డిసైడ్ చేసే బంతిని బౌండరీ వద్ద కళ్లు చెదిరే రీతిలో డైవ్ చేస్తూ ఒడిసిపట్టుకున్న విధానం చూస్తే ముక్కున వేలేసుకోవాల్సిందే. ఈ అపురూప దృశ్యం మహిళల బిగ్‌బాష్‌లీగ్‌లో బ్రిస్బేన్ హీట్, సిడ్నీ థండర్స్ జట్ల మధ్య జరిగిన తొలి సెమీఫైనల్ మ్యాచ్‌లో చోటు చేసుకుంది. శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో సిడ్నీ జట్టు నాలుగు పరుగుల తేడాతో బ్రిస్బేన్‌పై గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. క్యాచ్‌కు సంబంధించిన వీడియో ఐసిసి తన అధికారిక ట్విట్టర్‌లో షేర్ చేసింది. ప్రస్తుతం ఈవీడియో నెట్టింట్లో తెగ హల్‌చల్ చేస్తోంది. ఇక హైదీని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేపట్టిన బ్రిస్బేన్ హీట్ నిర్ణీత 20ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 140 పరుగులు చేసింది. అనంతరం 141 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సిడ్నీ జట్టు ఆరంభం ఘనంగానే ప్రారంభించింది. అయితే బ్రిస్బేన్ పటిష్ట బౌలింగ్ ముందు సిడ్నీ మిడిలార్డర్ బ్యాట్స్‌వుమెన్ పరుగులు రాబట్టడానికి నానా తంటాలు పడ్డారు. దీంతో చివరి ఓవర్లో 13 పరుగులు చేస్తేనే సిడ్నీ జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. బంతి బంతికి సమీకరణాలు మారిపోతున్నాయి. ఇక సిడ్నీ గెలుపు సమీకరణాలు ఎలా ఉన్నాయంటే చివరి బంతికి ఫోర్ కొడితే డ్రా, ఐదు పరుగులు చేస్తే విజయం. ఈ సమయంలో జోనాసెన్ బౌలింగ్‌లో నికోలా కారే గాల్లోకి బంతిని బలంగా బాదింది. అందరూ పక్కా సిక్సర్ అనుకున్న తరుణంలో మెరుపువేగంతో వచ్చిన హైదీ బిర్కెట్ కళ్లు చెదిరే రీతిలో డైవ్ చేస్తూ క్యాచ్ అందుకుంది. దీంతో గెలుపు సంచలనం బ్రిస్బేన్‌ను వరించగా...ఓటమి బాధ సిడ్నీ జట్టుకు దక్కింది

visit: vaartha.com

ఐడి కార్డు మరిచిన ఫెదరర్


అడ్డుకున్న సిబ్బంది

సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్‌కు చేదు అనుభవం ఎదురైంది. అక్రిడేషన్ మర్చిపోయిన ఫెదరర్‌ను డ్రెస్సింగ్ రూమ్‌లో వెళ్లకుండా అక్కడి సిబ్బంది అడ్డుకున్నారు. గుర్తింపు కార్డు లేకపోవడంతో 20 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన ఫెదరర్ కూడా తన సపోర్ట్ టీం సభ్యులు వచ్చే వరకు నిశ్శబ్ధంగా అక్కడే



వేచి ఉండాల్సి వచ్చింది. డ్రెస్సింగ్‌రూంలోకి వెళ్లడా నికి...నేనే రోజర్ ఫెదరర్‌అని ఫెడ్డీ నిరూపించు కోవాల్సి వచ్చింది. ఫెదరర్ ఓపికగా నిలబడగా...ఆయన కోచ్ ఇవాన్ జుబిసిస్ వెంటనే అక్కడికి వచ్చారు. ఆయన ఐడి కార్డ్ చూపించిన తర్వాత గానీ ఫెడ్డీని లోపలికి అనుమతించలేదు. ఈ వీడియో కాసేపట్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా ఈవీడియోను షేర్ చేసింది. రోజర్ ఫెదరర్‌కి కూడా అక్రిడేషన్ కావాలంటూ ట్వీట్ చేసింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ నిబంధనల ప్రకారం ఆటగాళ్లు, కోచ్‌లు, అధికారులు, మీడియా ప్రతినిధులు అక్రిడేషన్ కార్డులను తీసుకెళ్లడం తప్పనిసరి. ఆ గుర్తింపు కార్డుపై సంబంధిత వ్యక్తుల ప్రాథమిక సమాచారంతోపాటు బార్‌కోడ్ కూడా ఉంటుంది సెక్యూరిటీ చెక్ పాయింట్లలో దాన్ని స్కాన్ చేస్తారు. ఐడి కార్డుఉ లేకపోవడంతో ఆటగాళ్లను నిలిపేయడం ఇదే తొలిసారికాదు.

మలేషియా ఓపెన్ నుంచి నిష్క్రమణ



కౌలాలంపూర్: మలేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో సైనా నెహ్వాల్ పోరాటం ముగిసింది. సెమీఫైనల్లో 16-21, 13-21 తేడాతో కరోలినా మారిన్ చేతిలో ఓడిన సైనా టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఏడోసీడ్‌గా బరిలో దిగిన సైనా 21-18, 23-21తేడాతో జపాన్‌కు చెందిన రెండో సీడ్ నొజొమి ఒకుహరను ఓడించి సెమీస్ చేరింది. క్వార్టర్స్‌లో అద్భుత ఆటతీరును కనబర్చిన సైనా..సెమీఫైనల్లో ఆస్థాయి ఆటతీరును కనబర్చలేకపోయింది. 16-21తేడాతో తొలి గేమ్‌ను కోల్పోయిన సైనా...రెండో గేమ్‌లోనూ పుంజుకోలేకపోయింది. దూకుడుగా ఆడిన మారిన్ రెండో గేమ్‌ను కూడా 21-13 తేడాతో గెలుపొందింది. 40 నిమిషాల పాటు సాగిన పోరాటంలో మూడు సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన మారిన్...సైనాకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. వీరిద్దరూ పదకొండు సార్లు తలపడగా...సైనా ఐదుసార్లు విజయం సాధించింది. 2017లో మలేషియా ఓపెన్ టైటిల్ గెలిచిన సైనా...2011లో రన్నరప్‌గా నిలిచింది. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో కొరియాకు చెందిన సాన్‌వాన్ చేతిలో ఓడిన కిదాంబి శ్రీకాంత్ టోర్నీ నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.

సిరీస్ కైవసం శుభ పరిణామం



హైదరాబాద్: ఆస్ట్రేలియా గడ్డపై భారత జట్టు తొలిసారిగా ద్వైపాక్షిక సిరీస్‌ను కైవసం చేసుకోవడం శుభపరిణామమని: క్రికెట్ విశ్లేషకుడు మోహన్ అన్నారు. వన్డే, టెస్టు సిరీస్‌లను సొంతం చేసుకుని ఆస్ట్రేలియా పర్యటనను విజయవంతంగా ముగించుకుంది. దశాబ్ధం తర్వాత భారత జట్టు సమిష్టి కృషితో సిరీస్‌ను కైవసం చేసుకోవడం శుభపరిణామమని.త్వరలో న్యూజిలాండ్‌లో జరగ బోయే సిరీస్ విజయం అంత సులువు కాదన్నారు.

సిరీస్ మొత్తం రిచర్డ్‌సన్ ఆధిపత్యం

సిడ్నీ: ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 2-1తేడాతో కైవసం చేసుకుంది. మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో కోహ్లిసేన మరో 4బంతులు మిగిలుండగానే విజయం సాధించి, ఆస్ట్రేలియా గడ్డమీద ఆసీస్‌పై తొలి సిరీస్ విజయాన్ని అందుకుంది. ఈ వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లిని ఆసీస్ బౌలర్ కట్టడి చేశారు. జై రిచర్డ్‌సన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో కోహ్లి చాలా ఇబ్బంది పడ్డాడు. మూడు వన్డేల్లో కలిపి రిచర్డ్‌సన్ బౌలింగ్‌లో 32 బంతులాడిన కోహ్లి...17 పరుగులు మాత్రమే చేశాడు. సిరీస్‌లో ప్రతి వన్డేలోనూ అతడి బౌలింగ్‌లోనే కోహ్లి వికెట్ సమర్పించుకున్నాడు. రెండో వన్డేలో కోహ్లి (112బంతుల్లో 5ఫోర్లు, రెండు సిక్సర్లతో 104) సెంచరీ సాధించినా...రిచర్డ్‌సన్ బౌలింగ్‌ను ఎదుర్కోలేకపోయాడు. ఎంతగా ప్రయత్నించినా చివరికి అతడి బౌలింగ్‌లోనే వికెట్ సమర్పించుకున్నాడు. కాగా, మూడు వన్డేల సిరీస్‌లో ప్రతి మ్యాచ్‌లో అదే బౌలర్‌కు కోహ్లి తన వికెట్‌ను కోల్పోవడం ఇది రెండోసారి. గతంలో పాకిస్తాన్‌తో 2012లో జరిగిన వన్డే సిరీస్‌లోనూ ఇలాగే జరిగింది. మూడు వన్డేల్లోనూ పాక్ బౌలర్ జునైద్ ఖాన్ బౌలింగ్‌లోనే కోహ్లి ఔటైన విషయం తెలిసిందే. ఆ సిరీస్ తర్వాత కోహ్లిపై తనదే పైచేయి అని, ప్రతి మ్యాచ్‌లోనూ అతడి వికెట్ పడగొడతానని జునైద్ ఖాన్ వ్యాఖ్యానించాడు.




బైటకొచ్చిన పాండ్యా!



ముంబయి: మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా ముంబై ఎయిర్‌పోర్టులో కనిపించాడు. సోదరుడు కృనాల్ పాండ్యాతో ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన ఈ ఆల్‌రౌండర్‌కు సంబంధించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. పాండ్యాతో పాటు సస్పెన్షన్‌కు గురైన కెఎల్ రాహుల్ కూడా ఆస్ట్రేలియా నుంచి అర్థాంతరంగా తిరిగొచ్చిన విషయం తెలిసిందే. అయితే ఇంటికి చేరుకున్న గదిలో నుంచి బయిటకు రావడంలేదని, ఎవరూ ఫోన్ చేసినా స్పందించడం లేదని, అతని తండ్రి హిమాన్షు మీడియాకు తెలిపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో హార్థిక్ పాండ్యా ముంబై ఎయిర్‌పోర్టులో దర్శనమివ్వడం చర్చనీయాంశమైంది. కరణ్‌షోలో చేసిన తన వ్యాఖ్యల పట్ల పాండ్యా తీవ్రంగా కుమిలిపోతున్నాడని, బిసిసిఐ సస్పెన్షన్‌తో తీవ్రంగా బాధపడు తున్నాడని అతని తండ్రి మీడియాతో తెలిపారు. తాము కూడా ఈ విషయం గురించి అతనితో మాట్లాడదలు చుకోలేదని, తన సోదరుడు కృనాల్ సైతం ఈ ఎపిసోడ్ వ్యవహారంపై హార్థిక్‌తో మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కేవలం బిసిసిఐ తీసుకోబోయే నిర్ణయం ఎదురు చూస్తున్నా రని తెలిపారు. నిషేధం కారణంగా ఇప్పటికే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు దూరమైన వీరిద్దరూ మళ్లీ ఎప్పుడు క్రికెట్‌లో అడుగు పెడతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. బిసిసిఐ నియ మావళి ప్రకారం ఆటగాళ్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే తుది అధికారం బోర్డు నియమించిన అంబుడ్స్‌మన్‌కే ఉంది. ఇద్దరు క్రికెటర్లపై విచారణ అనంతరం బిసిసిఐ సిఈఓ రాహుల్ జోహ్రీ కూడా తన నివేదికను అంబుడ్స్‌మన్‌కే ఇవ్వాలి. అయితే ఇప్పటికిప్పుడు అంబుడ్స్‌మన్‌ను నియమించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అంబుడ్స్‌మన్‌ను నియమించే అధికారం కేవలం బోర్డుకే ఉందని...అది ఎన్నికలు నిర్వహించి కార్యవర్గం ఏర్పడిన తర్వాత మాత్రమే సాధ్యమని తెలిపింది. దీంతో పాండ్యా, రాహుల్ భవిష్యత్తు ఆగమ్యగోచరంగా తయారైంది.

పాండ్యా, రాహుల్‌పై సస్పెన్షన్ ఎత్తివేయండి

న్యూఢిల్లీ: టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా, క్రికెటర్ రాహుల్‌పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని బిసిసిఐ అధ్యక్షుడు సికె ఖన్నా పాలకుల కమిటీకి లేఖ రాశారు. పాండ్యా, రాహుల్ వివాదంపై పదిరోజుల్లో ప్రత్యేక జనరల్ సమావేశం జరపడానికి ఆయన నిరాకరించారు. సుప్రీంకోర్టు ఈ వివాదాన్ని స్వీకరించి అంబుడ్స్‌మన్‌ను ఏర్పాటు చేసేవరకు ఈ విషయంలో ఎలాంటి సమావేశాలు జరపలేం. పాండ్యా, రాహుల్ పొరపాటు చేశారు. వారిద్దరినీ ఇప్పటికే సస్పెండ్ చేశారు. దీనిపై వారు క్షమాపణలు కూడా కోరారు. విచారణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ వారిద్దరినీ ఇండియన్ జట్టులోకి తీసుకోవాలి.



దీంతో పాటు మరికొన్ని రోజుల్లో న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్‌లకూ వారిని అనుమతించాలి అంటూ పాలకుల కమిటీ ఉన్నతాధి కారులకు ఖన్నా లేఖ రాశారు. కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షోలో పాండ్యా, రాహుల్ చేసిన వ్యాఖ్యలపై వీరిద్దరినీ సస్పెండ్ చేశారు. ఈ కారణంగా ఆసీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌కు ఇద్దరూ దూరమయ్యారు. అయితే ఈ ఇద్దరి భవితవ్యాన్ని తేల్చడానికి అంబుడ్స్‌మన్‌ను నియమించాలంటూ పాలకుల కమిటీ సుప్రీంకోర్టును కోరింది.

రెండో రోజు రైల్వే క్రీడా పోటీలు

సికింద్రాబాద్ (మెట్టుగూడ) : రైల్వే అఫీసర్స్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన 14వ రైల్వే అఫీసర్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ కార్యక్రమం రెండో రోజు కొనసాగింది. సౌత్ సెంట్రల్ రైల్వే అఫీసర్స్అసోషియేషన్ అద్వ ర్యంలో వివిద అంశాల్లో నిర్వహించిన క్రీడా పోటీల్లో పలువురు



అఫీసర్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొని అటల్లో తమ ప్రతిభను కనబర్చారు. ఈ కార్య క్రమంలో అసోషియేషన్ అధ్యక్షులు ఎన్. మధు సూదన్ రావు ఎస్సీ.అర్.ఓ.ఎ ప్రధాన కార్యదర్శి అనంద్ చక్కిల్లా, అసోషియేషన్ ప్రతినిధులు కె.పద్మజా, కె.కె.సింగ్‌తో పాటు 6 డివిజన్లనుంచి పోటీల్లో పాల్గొనె అధికారుల వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.